

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 26, పేజీలు : 10+4 వెల : 8.00



దాచేపల్లిలో దారుణ హత్య 2లో

అమెరికాలో కాల్చుకొని బిలియనీర్ ఆత్మహత్య 5లో




శనివారం సుప్రీం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్‌కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న శ్రీశైలం ఇఒ లవన్న

## శ్రీశైలంలో సిజెఐ చంద్రచూడ్ 2లో



## ఎపి గవర్నర్ కావడం గర్వంగా ఉంది..

### -జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** విశ్వవిఖ్యాతిగాంచిన ఆలయాలకు నెలవైన పవిత్ర భూమి, విశేష సంస్కృతి, వారసత్వ సంపదకు నిలయమైన ఆంధ్రప్రదేశ్‌కు తాను గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించడం గర్వంగా ఉందని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఏపీ గవర్నర్‌గా ఆయన నిన్న బాధ్యతలను స్వీకరించారు. ఈ నేపథ్యంలో రాజ్‌భవన్‌నుంచి ఆయనకు ప్రజలనుద్దేశించి ఇచ్చిన తొలి ≫2



శనివారం రాయ్‌పూర్‌లో కాంగ్రెస్ ప్లీనరీ రెండో రోజున సోనియాగాంధీ, రాహుల్ గాంధీ

# సోనియా రిటైర్!

## భారత్ జోడోయాత్రతో ఇన్నింగ్స్ ముగిసిందని ప్లీనరీలో వ్యాఖ్యలు

### బిజెపిని ఓడించే లక్ష్యంతో 2024 ఎన్నికల బరిలోకి

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 25:** క్రియాశీలక రాజకీయాల నుంచి తాను తప్పుకుంటున్నట్లు యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ పరోక్ష సంకేతాలిచ్చారు. భారత్‌జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ ముగియడం తనకు సంతోషంగా ఉన్నదని ఆమె అన్నారు. భారత్‌జోడో యాత్రను కాంగ్రెస్‌కు మేలిమలుపుగా ఆమె అభివర్ణించారు. రాయ్‌పూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ 85వ ప్లీనరీలో శనివారం ఆమె ప్రసంగించారు. 'భారత్‌జోడో యాత్రతో నా ఇన్నింగ్స్ ముగుస్తుండటం చాలా సంతోషం కలిగిస్తోంది. దేశాన్ని ఓ మలుపు తిప్పిన యాత్ర అది. సామరస్యం, సహనం, సమానత్వాన్ని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని ఆ యాత్ర రుజువు చేసింది' అని సోనియా అన్నారు. డాక్టర్ మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో 2004, 2009లో సాధించిన విజయాలు తనకెంతో సంతృప్తినిచ్చాయన్నారు. కాంగ్రెస్ పార్టీకేగాక యావత్ దేశానికి సవాల్‌లాంటి సమయం ఇప్పుడు ఎదురైందని, దేశంలోని ప్రతి వ్యవస్థనూ బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్ తమ ఆధీనంలోకి తీసుకొని చిన్నాభిన్నం చేస్తున్నాయని ఆమె విమర్శించారు. కొద్దిమంది వ్యాపార వేత్తలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దేశ ఆర్థిక వ్యవస్థ పతనానికి కారణమవు తోందని ఆమె అన్నారు. కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని ≫2

## 3వేల చిన్న ఆలయాల అభివృద్ధికి చర్యలు

### - డిప్యూటీ సిఎం సత్యనారాయణ

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** దేవస్థానాల్లో అన్న ప్రసాదం, దేవుని ప్రసాదం తయారీ సరుకుల నాణ్యత పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయిలో విజిలెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని దేవాదాయశాఖను నిర్వహిస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాన దేవస్థానాల్లో టెండర్లు మూడు స్థాయిల్లో నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. టెండర్ల నిర్వహణలో విమర్శలకు తావులేకుండా మార్పులు చేసామన్నారు. గతంలో అన్ని కలిపి ఒకే టెండరు పిలిచేవారని తెలిపారు. ఇకపై పడితరం సామాగ్రికి రూ.కోటి టర్నోవరు, అన్న ≫2

# 'గోరుముద్ద' ప్రతిష్టాత్మకం

## సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం ఇవ్వాలి

### స్కూలు ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలి: సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం మధ్యాహ్న భోజన పథకం. 'జగనన్న గోరుముద్ద' పథకం అమలులో పలు మార్పులు తీసుకుని వచ్చింది. విద్యార్థులో ఆరోగ్య సమస్యలు లేకుండా ముఖ్యంగా రక్తహీనత లేకుండా గోరుముద్దలో ఆహారాన్ని అందిస్తోంది. ఎప్పటి మాదిరిగానే కోడిగుడ్డుతో పాటుగా రాగిజావ (మాల్ట్)ను వారంలో మధ్యరోజుల్లో అందిస్తోంది. దీని వలన విద్యార్డులో రక్తహీన సమస్యను పరిష్కరించే అవకాశం చిక్కుతుంది. గోరుముద్ద కార్యక్రమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత శ్రద్ధపెడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత సమర్ధవంతంగా నిర్వహించే దిశలో చర్యలను అమలులోకి తీసుకుని వచ్చారు. రాగి జావను విధిగా విద్యార్థులకు అందించే చర్యలు అమలులోకి తీసుకుని ≫2



## గ్రూపు-2, 3 నియామకాల్లో

# కొత్త నిబంధనలు

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ కమిషన్(ఎపిపిఎస్సీ) నిర్వహించే గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగాల నియామక ప్రక్రియలో పలు మార్పులును చేసారు. గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగాల నియామకానికి ఇకపై కంప్యూటర్ ప్రొపిషియన్సీ టెస్టు (సిపిటి) సర్టిఫికేట్ తప్పని సరి చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎపిపిఎస్సీ, ఏపీ సాంకేతిక విద్యామండలి నిర్వహించే సిపిటి పాస్ సర్టిఫికేట్ లేకుండా గ్రూపు-2, గ్రూపు-3 ఉద్యోగాల సర్వీసుల్లో నియామకానికి అవకాశం లేదంటూ అడహక్ నిబంధనలు జారీ చేసారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా గ్రూపు-2, గ్రూపు-2 ఉద్యోగాలకు నియమితులయ్యే వారంతా సిపిటి పాస్ కావాల్సిందేనని స్పష్టం చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసారు. వంద మార్కులకుగాను సిపిటి నిర్వహించనున్నట్లు సాధారణ పరిపాలనా శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 100 మార్కులకు నిర్వహించే ఈ పరీక్షల్లో ఎస్‌సి,ఎస్‌టీ,దివ్యాంగ అభ్యర్థులు 30 మార్కులు,బీసీలు 35 మార్కులు,ఓసీలు 40 మార్కులు సాధించాల్సి ఉంటుంది. కంప్యూటర్ డిజిటల్ పరికరాలు,ఆపరేటింగ్ సిస్టమ్స్,విండోస్, ఇంటర్నెట్ తదితరంశాల్లో పరీక్ష ఎదుర్కోవాల్సి ఉంటుందని ఉత్తర్వులో పేర్కొన్నారు. గ్రూపు-1 ఉద్యోగాలకు ఈ తాత్కాలిక నిబంధనలు వర్తించవంటూ ఉత్తర్వుల్లో స్పష్టీకరించారు.





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: SANTOSH:** CALL: 9209094999. **VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **MITHRA AUTO:** CALL: 8297174444. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on WagonR (Petrol 1.0L & 1.2L - all variants except AGS). **Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. *Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. ^1.0L VXI AGS Petrol Variants. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 28th February 2023.



రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసిన జస్టిస్ అబ్దుల్ నజీర్

# రాష్ట్రపతి ముర్ముతో కొత్త గవర్నర్ నజీర్ భేటీ

**విజయవాడ, ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన రిటైర్డ్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును శనివారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శనివారం గవర్నర్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన క్రమంలో మర్యాదపూర్వకంగా పలువురు ప్రముఖులతో గవర్నర్ సమావేశం అవుతున్నారు. ఈ మేరకు ఈ రోజు మధ్యాహ్నం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో గవర్నర్ నజీర్ సమావేశమయ్యారు. తనకు కీలక గవర్నర్ బాధ్యతలను అప్పగించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలను తెలిపారు. సాయంత్రం 6.15 గంటలకు ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్‌తో నజీర్ సమావేశమయ్యారు. జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నిన్న బాధ్యతలు స్వీకరించారు, ఆయనతో హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణస్వీకారం చేయించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మర్యాదపూర్వకంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్ర పతులను కలుస్తున్నారు

# ఎపి గవర్నర్ కావడంగర్వంగా ఉంది..

>>సందేశం ప్రకటనగా వెలువడింది. ఆంధ్రప్రదేశ్ చరిత్ర, సంస్కృతిని అనేక విధాలుగా పంచుకునే కర్ణాటక రాష్ట్ర నుంచి తాను వచ్చానని పేర్కొన్నారు. భౌగోళికంగా కుడా దాదాపు రెండు రాష్ట్రాలు కలిసుంటాయి. రెండు రాష్ట్రాల్లోని ప్రజలకు ప్రధాన వృత్తి వ్యవసాయమేనన్నారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్ర అవతరణ జరగడంతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనే ప్రజల చిరకాల వాంఛ నేరవేరింది. ఆంగ్లేయుల కబందహస్తాల నుంచి దేశ విముక్తి కోసం స్వాతంత్ర్య సమరంలోను మహాత్మాగాంధీ పిలుపును అందుకుని అహింస, సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన ఉద్యమాల్లో ఆంధ్ర ప్రజలు కీలక భూమిక పోషించారన్నారు. మతం, కులం, ప్రాంతం, రాజకీయాలకతీతంగ ప్రజలందరికి సమాన అవకాశాలు కల్పించాలనే రాజ్యాంగ స్ఫూర్తిని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తోందని తెలిసి సంతోషమేసిందన్నారు. యువ ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానానికి వెళుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం వివిధ సంక్షేమ పథకాల కింద రూ.1,82లక్షల కోట్లను అర్హులైన లబ్దిదారులకు నగదు బదిలీ ద్వారా నేరుగా ఇచ్చిందని తనకు సమాచారం అందిందన్నారు. పాలనా వికేంద్రీకరలో భాగంగా తీసుకుని వచ్చిన గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ సంక్షేమ పథకాలను లబ్దిదారుల గుమ్మం ముందుకు చేరుస్తోందని తెలిసింది. గవర్నర్‌గా తన బాధ్యతలు నిర్వర్తించడంలో రాష్ట్ర ప్రజలందరు సహకారం అందివ్వాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరికి ధన్యవాదాలు అని తన సందేశం ముగింపులో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.

# 'గోరుముద్ద' ప్రతిష్టాత్మకం

>>వచ్చారు. ఈ పథకంపై వచ్చే ప్రతి విమర్శను సీరియస్‌గా తీసుకోవాలని అధికారులకు అందించారు. చిన్నారులకు అత్యంత శక్తివంతమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సిఎం జగన్ ఇప్పటికే అధికారులకు ఆదేశించారు. ఈ క్రమంలో విద్యార్ధులకు ప్రతి రోజు అన్ని రకాల కూరగాయలు, పౌష్టిక విలువలతో కూడిన సాంబారు/ పులుసు కూరలను అందించాలనే ఆలోచనల్లో ప్రభుత్వం ఉంది. కార్యచరణకు రానున్న ఈ పథకానికి తోడుగా విద్యార్ధులకు నాణ్యమైన కోడి గుడ్లు అందించాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు. ఇక రాష్ట్రంలో గోరుముద్దకింద విద్యార్ధులకు వారంలో ఆరురోజులపాటు మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్లను అందజేస్తున్నారు. ఈ గుడ్లను ఆయా పాఠశాలలకు 10రోజులకు ఒక పర్యాయం అందజేస్తున్నారు. దీంతో గుడ్లు ఎక్కువరోజులు నిల్వ ఉండటం వలన, వాటిని భద్రపరిచే చర్యలు లేకపోవడంతో కుళ్లిపోతున్నాయనే అభియోగాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఘటనలపై సీఎం జగన్ తీవ్ర అసహనం ప్రకటించారు. గోరుముద్దలో నాణ్యత లేకపోతే అధికారులపై తీవ్ర చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. దీంతో సీఎం జగన్ ఆదేశాలను అనుసరించి ఏ వారానికి ఆ వారం గుడ్లు కొనుగోలు చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగా వారానికొక సారి గుడ్లు సరఫరా చేయాలని అధికారులు కోడిగుడ్ల సప్లయిదారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రతి వారం వచ్చే గుడ్లకు నాలుగు రంగుల స్టాంప్ వేస్తారు. గుడ్ల సరఫరాలో అక్రమాలకు తావులేకుండా, మొదటి వారం నీలం, రెండో వారం గులాబీ, మూడో వారం ఆకుపచ్చ, నాలుగవవారం వంగపువ్వురంగులతో గుడ్లపై స్టాంపింగ్‌చేయనున్నారు.

దీంతో పాటుగా మధ్యాహ్న భోజన పథకంపై పూర్తి దృష్టి పెట్టాలని అధికారులకు సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీలు, గ్రామ/వార్డు సచివాలయ సంక్షేమ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. కోడి గుడ్ల సరఫరాకు అనుమతి పొందిన కాంట్రాక్ట్ ఏజెన్సీ నుంచి వచ్చిన గుడ్ల సైజు, కలర్ స్టాంపింగ్ ఉన్న గుడ్లు, స్టాంపింగ్ లేని గుడ్లు తదితర వివరాలను ప్రధానోపాధ్యాయులు ఐఎంఎస్ యాప్‌లో నమోదు చేయాలన్న నిబంధన విధించారు. ఇదే సందర్భంలో సంక్షేమ హాస్టళ్ళకు కొత్తరూపు, సమగ్రకార్యచరణకు సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. సంక్షేమ హాస్టళ్లపై తాను స్వయంగా పరిశీలన చేయించానన్నారు. వీటి నిర్వహణ ప్రస్తుత స్థితిగతులపై తన దగ్గర మంచి ఫీడ్‌బ్యాక్ ఉందన్నారు. అక్కడి పరిస్థితుల్లో మార్పుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీటిలో పరిశుభ్రమైన వాతావరణంతో పాటుగా మంచి నాణ్యతత్తో కూడిన ఆహరం అందాల్సి వుందన్నారు. హాస్టళ్ల అభివృద్ధి పనులను అధికారులు తమ సొంత పనులు అనుకుని చేయాలన్నారు. ఏ మాత్రం హాస్టళ్ళ పర్యవేక్షణ విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ళలో 4,84,862 మంది విద్యార్ధులున్నారని అధికారులు ఇచ్చిన నివేదికలే చెబుతున్నాయని సీఎం జగన్ ప్రస్తావించారు. వీటిలో. దాదాపు 4వేల హాస్టళ్ళకు స్వంత భవనాలు ఉన్నాయన్నారు. భవనాలు లేని హాస్టళ్ళకు శాశ్వత భవనాలతో పాటుగా నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఇప్పుడున్న హాస్టళ్ళ రూపురేఖలు మార్చాలని సీఎం జగన్ ఆదేశించారు. సంక్షేమ వసతిగృహాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. బిసిల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. బిసీ వర్గాలకు సం క్షేమ ఫలాలు అందించేందు కోసమే ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు. సంక్షేమ హాస్టళ్ల కీలకంగాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అభివృద్దిని గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు, నాడు-నేడు రెండో విడుత కార్యక్రమాలను అమలుచేసి, సంక్షేమ హాస్టళ్ళను అభివృద్ది చేయాలనుకుంటుంది. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితులను విద్యా. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ ,చేస్తున్నారు. ఆయా హాస్టల్స్ పరిస్దితుల గురించి అడిగి తెలుసుకున్నారు. మన కొడుకు లేదా కూతురు ఆ హాస్టల్‌లో ఉండి చదివితే, అక్కడ ఎలా ఉండాలని కోరుకుంటామో, ఆవిధంగా మన సంక్షేమ హాస్టళ్ళను మార్చాలని అధికారులను ఆదేశించారు. అన్ని హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్ధులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. ఆహారంలో అన్నిరకాల పౌష్టికాహారం ఇవ్వాలి. ఆహారంలో అన్నిరకాల పోషకాలు ఉండాలి. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్ధులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. వసతి గృహాల్లో ఉన్న పిల్లల అవసరతలపై పూర్తి అధ్యయనం, అవగాహన ఉండాలన్నారు. తల్లిదండ్రులు మనల్ని నమ్మి వారిని హాస్టళ్ళకు పంపిస్తున్నారన్నారు. వారి బాధ్యత మనదేనన్నారు. అక్కడ మంచి వాతావరణం, మంచినీటి వసతి, టాయిలెట్స్, మంచి నివాస వసతి ఉండాలన్నారు. దీనిపై మనం ఏదిచెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళిక రూపొందించి వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. విద్యార్ధులు పరిపూర్ణ ఆరోగ్యంతో ఉండే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. పూర్తి బాధ్యతతో హాస్టళ్ల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:25/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 259479
2nd Prize Rs.7000/- 93620
3rd Prize Rs.3500/-
07876 09142 15799 18627 25860
38684 48268 52475 77108 86320
4th Prize Rs.200/-
0087 0170 1322 3441 4952 6537 7105
8664 8728 8993
5th Prize Rs.100/-
0987 1313 1636 3688 4961 6194 6539
7352 8857 9100
6th Prize Rs.50/-
0090 1625 2789 5196 6769 7856 9394
0156 1642 3054 5210 6829 7959 9430
0197 1718 3146 5325 6875 7971 9518
0334 1752 3161 5335 6895 8002 9579
0398 1801 3565 5537 7088 8065 9598
0506 1870 3578 5559 7146 8271 9659
0835 1931 3993 5563 7282 8420 9735
0836 1935 4463 5752 7333 8469 9746
0907 1968 4563 5842 7398 8488 9971
0920 1978 4865 5889 7514 8523 9980
1074 2244 4882 5985 7534 8740
1096 2269 4965 6167 7631 8832
1324 2312 4992 6258 7748 9041
1453 2362 5035 6553 7821 9253
1498 2630 5107 6568 7828 9319

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 375342
2nd Prize Rs.7000/- 37543
3rd Prize Rs.3500/-
20692 29809 32057 40672 65617
66657 73897 74225 83770 94974
4th Prize Rs.200/-
1657 2062 4436 4876 5343 6218 6466
7002 8391 9792
5th Prize Rs.100/-
1930 2335 4811 6896 7075 7877 8088
8308 8816 9784
6th Prize Rs.50/-
0134 1890 2991 4048 5799 7114 8878
0191 1919 3043 4230 5859 7250 9010
0203 1983 3137 4351 5887 7273 9111
0238 2071 3155 4484 6371 7671 9150
1265 2175 3183 4583 6390 7922 9492
1330 2221 3199 4633 6471 8013 9598
1488 2386 3285 4642 6577 8229 9604
1562 2481 3312 4701 6581 8300 9764
1611 2608 3540 4787 6651 8375 9808
1683 2625 3543 4882 6691 8568 9811
1716 2704 3704 4883 6791 8624
1787 2741 3821 4901 6833 8626
1792 2810 3918 5080 6880 8681
1814 2847 3932 5118 6978 8740
1859 2911 4030 5483 7050 8859

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:25/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 625457
2nd Prize Rs.7000/- 36782
3rd Prize Rs.3500/-
36358 42881 48150 52429 54670
64368 68573 81782 82987 96062
4th Prize Rs.200/-
0699 1943 2912 3320 5057 5911 5994
6747 8617 8958
5th Prize Rs.100/-
0476 0983 1025 1208 1368 1922 2414
2701 3815 4623
6th Prize Rs.50/-
0347 2042 3555 4807 6618 8072 9369
0406 2139 3601 5160 7038 8076 9447
0525 2162 3651 5228 7077 8240 9480
0966 2315 3667 5335 7099 8253 9529
1131 2445 3774 5581 7105 8283 9589
1168 2527 4173 5585 7134 8286 9663
1231 2574 4337 5676 7158 8541 9681
1244 2603 4360 5819 7168 8684 9746
1292 3058 4434 5902 7352 8689 9861
1439 3102 4486 6206 7453 8868 9978
1495 3111 4536 6220 7630 8877
1547 3166 4635 6409 7636 8926
1832 3245 4649 6431 7673 8930
1940 3270 4683 6513 7926 9008
2033 3503 4727 6560 7928 9022

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 689724
2nd Prize Rs.7000/- 11710
3rd Prize Rs.3500/-
05939 08402 14613 36845 50311
74027 81456 83624 93277 99120
4th Prize Rs.200/-
0517 1553 3208 3340 4652 4823 6726
7132 8009 8666
5th Prize Rs.100/-
0409 0699 1051 1848 3052 3082 3968
5253 7902 9687
6th Prize Rs.50/-
0034 1101 3139 5173 6619 7527 9125
0051 1393 3382 5280 6659 7691 9168
0136 1480 3387 5693 6682 7756 9258
0183 1741 3597 5720 6766 7829 9312
0222 1836 3779 5988 6902 7834 9351
0260 1897 3866 6081 7052 7846 9597
0267 2074 4028 6192 7066 8047 9700
0299 2107 4332 6270 7078 8323 9737
0476 2488 4374 6288 7142 8382 9822
0602 2498 4535 6415 7143 8463 9882
0618 2550 4594 6432 7220 8681
0678 2669 4809 6435 7309 8717
0716 2807 4898 6461 7382 8927
0858 3057 5006 6543 7384 9002
0861 3089 5113 6560 7506 9111

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:25/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 426598
2nd Prize Rs.7000/- 72441
3rd Prize Rs.3500/-
07824 20784 32341 41794 45404
73728 90045 90158 92189 99613
4th Prize Rs.200/-
0942 1541 2102 2885 3473 4484 6372
8707 9773 9979
5th Prize Rs.100/-
0560 0574 0830 1946 3452 4019 4316
5177 5695 7927
6th Prize Rs.50/-
0044 2825 3988 6031 6718 7729 8971
0471 2836 4056 6034 6911 7769 9033
0604 3114 4077 6155 6919 7804 9077
0803 3127 4250 6209 6988 7975 9102
1017 3154 4492 6269 7053 8076 9128
1104 3201 4752 6295 7187 8096 9207
1297 3345 4770 6307 7196 8100 9388
1518 3358 4915 6369 7243 8150 9390
1694 3382 5087 6376 7327 8230 9787
2010 3615 5402 6411 7417 8320 9801
2267 3724 5449 6493 7562 8425
2298 3788 5523 6525 7563 8561
2329 3791 5701 6551 7636 8744
2351 3811 5707 6689 7694 8857
2773 3964 5975 6693 7705 8907

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 867163
2nd Prize Rs.7000/- 45434
3rd Prize Rs.3500/-
05049 37294 48060 73354 80438
85966 89466 96653 97174 98305
4th Prize Rs.200/-
0884 2314 2906 2965 5317 5472 6993
8024 8803 8832
5th Prize Rs.100/-
1265 1552 3610 4167 4823 5733 8421
8604 8663 9985
6th Prize Rs.50/-
0103 1387 2757 4007 5414 6889 8329
0122 1540 2799 4015 5418 6916 8513
0246 1565 2805 4090 5444 6920 8872
0312 1619 2814 4157 5696 7097 8938
0372 1710 2843 4184 5779 7141 8978
0473 1750 2845 4263 5805 7406 9224
0494 1788 2868 4409 6085 7499 9555
0812 1799 3018 4568 6094 7504 9574
0829 1868 3251 4648 6100 7549 9864
0930 1961 3316 4747 6203 7751 9959
0944 2083 3322 4972 6205 7824
0982 2430 3523 5042 6219 8031
1130 2445 3618 5186 6373 8210
1131 2612 3627 5204 6423 8228
1165 2711 3724 5383 6627 8294

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:25/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 311149
2nd Prize Rs.7000/- 09187
3rd Prize Rs.3500/-
08412 09106 14726 18066 43502
47575 60838 73166 73915 86637
4th Prize Rs.200/-
1665 1738 2157 2312 2377 2973 6355
7505 8337 9459
5th Prize Rs.100/-
2955 3311 5112 5598 5946 6301 8349
9135 9738 9943
6th Prize Rs.50/-
0207 1089 2901 4087 5605 7134 9122
0323 1173 2924 4103 5638 7188 9141
0417 1282 2974 4158 5758 7349 9314
0435 1327 3238 4251 5983 7371 9399
0632 1353 3357 4261 6043 7396 9451
0657 1433 3409 4362 6088 7568 9466
0726 1472 3487 4368 6097 7748 9679
0771 1607 3591 4443 6335 7889 9684
0781 1810 3610 4446 6364 8390 9842
0792 2165 3612 4563 6460 8593 9851
0797 2216 3628 4643 6627 8620
0847 2444 3773 5014 6894 8628
0883 2527 3803 5172 6946 8824
0899 2649 3820 5465 6994 9004
1087 2788 3983 5491 7096 9015

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 499980
2nd Prize Rs.7000/- 60058
3rd Prize Rs.3500/-
02837 14811 33542 38185 58279
60817 64884 71025 79503 80709
4th Prize Rs.200/-
3668 4396 5130 5988 6379 6452 6493
7142 7695 8082
5th Prize Rs.100/-
0714 2290 2963 3478 4660 5481 6974
7664 9664 9931
6th Prize Rs.50/-
0020 1319 2765 3794 4817 6656 8460
0176 1357 2823 3838 4983 6714 8480
0253 1375 2909 4053 5049 6743 8603
0528 1482 3258 4112 5200 6762 8985
0562 1513 3270 4268 5250 6766 9112
0603 1538 3274 4337 5335 6774 9295
0609 1701 3318 4425 5512 6870 9447
0800 1786 3386 4497 5523 6904 9488
0829 1861 3475 4546 5609 7172 9866
0853 1888 3500 4552 5616 7368 9922
0968 2056 3577 4577 5754 7559
0985 2078 3711 4579 5927 7565
1108 2214 3744 4596 6019 7711
1113 2224 3745 4661 6474 7747
1169 2504 3763 4758 6626 7765

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:25/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 752371
2nd Prize Rs.7000/- 26135
3rd Prize Rs.3500/-
02207 05344 12524 15371 35437
55630 66727 75201 98132 99060
4th Prize Rs.200/-
0361 0372 1846 2146 2983 6042 6822
8857 9616 9753
5th Prize Rs.100/-
0434 0644 0757 0805 5087 5119 6448
7646 8161 9932
6th Prize Rs.50/-
0015 1230 2985 4886 6281 7952 9180
0032 1348 3043 4892 6285 8018 9200
0116 1682 3158 4914 6376 8338 9349
0154 1769 3188 5066 6589 8377 9374
0205 1853 3381 5234 6613 8403 9407
0247 1905 3432 5268 6677 8506 9664
0309 2044 3561 5285 6758 8602 9849
0412 2106 3754 5400 6834 8654 9865
0653 2219 3828 5496 6908 8679 9911
0765 2294 4047 5658 7186 8780 9966
0769 2473 4310 5783 7314 8787
0844 2554 4351 5896 7386 8831
0931 2580 4416 6034 7650 8977
1138 2803 4566 6097 7711 8979
1159 2928 4830 6173 7906 9046

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 145589
2nd Prize Rs.7000/- 68636
3rd Prize Rs.3500/-
09097 11190 20777 54114 63158
70460 77753 79479 92475 98114
4th Prize Rs.200/-
0087 1906 3330 3810 6336 6627 8052
8065 9050 9718
5th Prize Rs.100/-
1529 2714 2892 3103 4265 5278 5948
8010 8222 9241
6th Prize Rs.50/-
0004 1794 4055 5672 7154 7927 8941
0111 2318 4272 5813 7240 7972 9131
0236 2604 4329 5915 7339 8079 9146
0264 2633 4418 6018 7396 8125 9160
0406 2684 4518 6321 7421 8303 9257
0741 2698 4791 6322 7423 8353 9260
0899 2765 5067 6327 7492 8385 9373
0907 3148 5085 6380 7515 8469 9386
1208 3270 5148 6506 7532 8569 9749
1310 3376 5149 6876 7620 8606 9915
1478 3431 5216 6929 7653 8718
1534 3475 5360 6937 7701 8724
1657 3647 5489 6990 7756 8735
1687 3826 5612 7018 7776 8788
1793 4013 5621 7041 7854 8853

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:25/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 971711
2nd Prize Rs.7000/- 93239
3rd Prize Rs.3500/-
14515 25728 36349 47800 58417
69150 71206 71951 82290 82718
4th Prize Rs.200/-
2074 2823 3731 4449 5142 5680 7333
7793 7941 8579
5th Prize Rs.100/-
0572 0982 1400 3918 4564 7795 8824
9227 9463 9806
6th Prize Rs.50/-
0079 0956 2623 4228 5645 7676 9280
0093 1128 2722 4271 5757 7777 9301
0100 1138 2747 4318 5900 7839 9467
0157 1194 3198 4327 6027 7889 9511
0268 1335 3296 4434 6164 7909 9577
0286 1377 3413 4789 6202 7917 9676
0525 1433 3586 4852 6259 7958 9712
0551 1672 3591 4973 6340 8256 9816
0588 1760 3756 4983 6539 8297 9971
0627 2006 3865 5305 6680 8432 9977
0713 2180 4043 5314 6840 8521
0738 2210 4141 5342 6974 8534
0770 2237 4207 5390 7259 8884
0772 2280 4218 5517 7382 8929
0932 2565 4222 5587 7398 8940

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 513314
2nd Prize Rs.7000/- 46983
3rd Prize Rs.3500/-
13996 24448 35270 46361 57768
68344 68854 79374 81419 92634
4th Prize Rs.200/-
2261 3999 4853 5158 6577 6606 6934
9288 9395 9979
5th Prize Rs.100/-
1274 1868 3012 3408 3938 4917 7999
8242 9159 9461
6th Prize Rs.50/-
0218 2073 4458 5412 6943 8395 9405
0229 2181 4480 5610 6954 8437 9511
0346 2493 4587 5731 7101 8449 9656
0521 2500 4589 5869 7128 8477 9743
0561 2595 4667 5955 7140 8638 9749
0811 2754 4848 6041 7152 8786 9796
0861 2771 4868 6042 7487 8800 9879
1085 2973 4892 6230 7506 8836 9889
1113 3257 4895 6334 7649 8862 9906
1167 3293 4971 6349 7821 8937 9994
1304 3570 5183 6402 7873 8999
1434 3767 5292 6589 7985 9144
1697 4200 5308 6712 8093 9180
1733 4363 5358 6806 8212 9249
1846 4418 5405 6838 8345 9303



శనివారం రాయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

# సోనియా రిటైర్!

>> అన్ని మతాలు, కులాలు, జెండర్ ప్రజల సమస్యల గురించి ఆలోచిస్తుందని, అందరి కలల సాకారం కోసం పని చేస్తుందని సోనియా అన్నారు. మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని బిజెపి దేశంలో విద్వేషాగ్నిని రగిలిస్తోందని ఆమెఆరోపించారు. రాజ్యాంగ విలువలను కేంద్ర ప్రభుత్వ చర్యలు కాలరాస్తున్నాయని ఆమె విమర్శించారు. ఖర్గే నాయకత్వంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించే లక్ష్యంతో పని చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సోనియాగాంధీ పిలుపునిచ్చారు.

**క్రియాశీలక రాజకీయాలకు గుడ్‌బై కాదు: ఎఐసిసి చత్తీస్‌గఢ్ ఇంచార్జ్ కుమారిసెల్జా**

కాంగ్రెస్ ప్లీనరీలో మాట్లాడుతూ సోనియాగాంధీ చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ శ్రేణుల్ని గందరగోళానికి గురి చేయడంతో వివరణ ఇచ్చేందుకు ఆ పార్టీ నేతలు యత్నించారు. భారత్‌జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ ముగియడం ఎంతో సంతోషంగా ఉన్నదన్న సోనియా వ్యాఖ్యల అర్థం క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలగడానికి సంబంధించి కాదని ఎఐసిసి చత్తీస్‌గఢ్ ఇంచార్జ్ కుమారిసెల్జా తెలిపారు. పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారని సెల్జా పేర్కొన్నారు. ప్లీనరీలో సోనియా తన ప్రసంగంలో రాహుల్ చేపట్టిన భారత్‌జోడో యాత్ర గురించి ప్రస్తావించినపుడు ఈ వ్యాఖ్యలు చేశారు.

శనివారం జరిగిన ప్లీనరీలో సోనియాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ సాధించిన విజయాలపై ఓ వీడియోను ప్రదర్శించారు. 1998లో సోనియా పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిననాటి నుంచి పార్టీలో జరిగిన కీలక మార్పుల గురించి కూడా అందులో ప్రస్తావించారు. ఆ వీడియో చూసిన తర్వాత సోనియా మాట్లాడ్తూ..'ఈ వీడియోను చూస్తే నేను ఎంత ముసలిదాన్ని అయిపోయానో అర్థమవుతోంది. అందుకే మల్లికార్జునఖర్గే నేతృత్వంలో యువత ముందుకు రావాలి' అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ అధ్యక్షస్థానాన్ని చేపట్టిన ఖర్గేను ఆమె అభి నందించారు. సోనియాగాంధీ 1998 నుంచి 2017 వరకు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పని చేశారు. ఆ తర్వాత ఆ బాధ్యతలను తన తనయుడు రాహుల్‌గాంధీకి అప్పగించారు. అయితే, 2019 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఆశించిన స్థానాలు రాకపోవడంతో అధ్యక్షపదవికి రాహుల్ రాజీనామా చేశారు. దాంతో, మరోసారి తాత్కాలిక అధ్యక్షురాలిగా సోనియా బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది. గతేడాది కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి నిర్వహించిన ఎన్నికల్లో తన కుటుంబసభ్యులను పోటీ చేయకుండా సోనియా సూచించారు. దాంతో, సోనియాకు అనుకూలమైన వ్యక్తిగా పేరున్న ఖర్గే అధ్యక్ష స్థానానికి భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు.

# శ్రీశైలంలో సిజెఐ చంద్రచూడ్

**శ్రీశైలం ప్రాజెక్టు, ఫిబ్రవరి25 , ప్రభాతవార్త:** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంకు శనివారంనాడు రాత్రి 7 గంటలకు భారతదేశ సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధనుంజయ వై.చంద్రచూడ్, ఆయన సతీమణి కల్పనాదాస్ వార్లు శ్రీశైలం మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు. ఈక్రమంలో ప్రదాన న్యాయమూర్తి దంపతులకు దేవస్థానం భ్రమరాంబ అతిథి గృహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి, ఏపి రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, తెలంగాణా రాష్ట్ర రిజస్ట్రార్ జనరల్ కె.సుజన, ఏపి దేవదాయశాఖ కమీషనర్ యం.హరిజవహర్‌లాల్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి, కర్నూలు ఎన్.శ్రీనివాసరావు, నంధ్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, మండలి ఆధ్యక్షులు చక్రపాణిరెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాదాకారి ఎస్.లవన్నలు ఘనంగా పుష్పగచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అదే విధంగా ప్రదాన న్యాయమూర్తి వెంట సుప్రింకోర్టు జడ్జి పిఎస్.నరసింహా ఆయన సతీమణి సత్యప్రభకు కూడా ఘనంగా స్వాగతం పలికారు.

# ఆలయాల అభివృద్ధికి చర్యలు

>> ప్రసాదం తయారీ సరకులు రూ.5కోట్లు టర్నోవరు ఉన్న కాంట్రాక్టర్లకు టెండరులో పాల్గొనే అర్హత కల్పించామన్నారు. డిజి స్థాయి అధికారి పర్యవేక్షణలో విజిలెన్స్ వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో 175 ఆలయాలను ఆన్‌లైన్ చేసామన్నారు. వీటి పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన ఐటీ బృందంతో ఏ రోజు డేటా ఆ రోజు పరిశీలించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. మూడు వేల చిన్న దేవాలయాలను ఒక్కోటి రూ.10లక్షల అభివృద్ధి చేస్తున్నామన్నారు. శ్రీశైలంలో ఆర్టీసీ డిపో నిర్మాణానికి 4 ఎకరాల కేటాయించామన్నారు. గదులు కట్టించడానికి దాతల సహకారం తీసుకుంటామన్నారు. స్థలం కేటాయిస్తే అన్నదాన సత్రాలు, భక్తులకు విశ్రాంతి గదులు నిర్మిస్తామని 18 మంది ముందుకు వచ్చినట్లు చెప్పారు. దుర్గగుడిలో కేశఖండనశాల, దుర్గాఘాట్ అభివృద్ధికి శాశ్వత ప్రతినపాదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధార్మిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ప్రతి దేవాలయంలో భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో జీర్ణోద్దరణ స్దితికి వచ్చిన ఆలయాలకు అభివృద్ధి చేస్తామన్నారు.

# దాచేపల్లిలో దారుణహత్య

## గొడ్డలితో ముక్కలుగా నరికి దహనం

**దాచేపల్లి (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తనకు అడ్డువస్తున్నాడనే ఆక్రోశంతో మానవతా విలువలను మంటగలిపి అతి కిరాతకంగా గరికపాటి కోటేశ్వరరావు (45)ను ముక్కలు ముక్కలుగా నరికి ఆనవాళ్లు లేకుండా మిర్చి తోటలో పెట్రోల్ పోసి దహనం చేసిన సంఘటన దాచేపల్లి ఏపి మోడల్ స్కూల్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక నగర పంచాయితీ కార్యాలయంలో వాటర్ సప్లయ్ ప్లంబర్‌గా గరికపాటి కోటేశ్వరావు పనిచేస్తున్నాడు, అదే కార్యాలయంలో బొంబోతుల సైదులు వాటర్ సప్లై మెన్ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడని, కోటేశ్వరరావు తనకు అడ్డు వస్తున్నాడని అడ్డు తొలగించుకోనేందుకు పథకం ప్రకారం రెండు సంవత్సరాల నుండి పలకని సైదులు కోటేశ్వరరావుకి ఫోన్ చేయడం సమయానికి ఇంటికి వస్తానని రాకపోవడంతో కోటేశ్వరరావుకి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో బొంబోతుల సైదులుకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో అనుమానంతో కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు వెతుకలాట ప్రారంభించారు. ఏపి మోడల్ స్కూల్ వద్ద భారీ మంటలు రావడంతో అటుగా వెళుతుండగా వారికి సైదులు సైదులు కుమారుడు ఎదురవ్వగా కోటేశ్వరరావు గురించి అడిగారు. అయితే తమకేం తెలియదు అని సమాధానం ఇవ్వడంతో మంటలు వస్తున్న పొలంలోకి వెళ్లగా అప్పటికే 80శాతం ముక్కలు ముక్కలుగా కాలిన శరీర భాగాలు కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సైదులును, అతని కుమారుని మరొకరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుని బంధువులు, బిసి సంఘాలు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ హంతకుడికి కఠిన శిక్ష పడాలంటూ అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. రాస్తారోకో చేస్తున్న బిసి సంఘ నాయకులతో మాట్లాడి మృతునికుటుంబానికి న్యాయం చేస్తామని హంతకునికి కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇవ్వడంతో బిసి సంఘీయులు, మృతుని బంధువులు రాస్తారోకోను విరమించారు.

## వారం - వర్జ్యం

**26-2-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తె శతభిషం
సప్తమి తె.04-46; భరణి ఉ.08-11
వర్జ్యం రా.08-33 ల 10-11
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృషభం:** సంతానం గురించి ఆలోచిస్తారు. సమస్యలు పరిష్కారం.

**మిథునం:** శుభ కార్యాలకు అనుకూలం. సంతోషంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ప్రతికూలతలు ఉంటాయి. సామాన్య ధన లాభం.

**సింహం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కన్య:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి. సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు ఉంటాయి.

**వృశ్చికం:** మానసిక ఆందోళనకు లోనవుతారు. బంధువులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**మకరం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కుటుంబ సౌఖ్యం.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మీనం:** వ్యాపారులకు లాభదాయకం. పుణ్యకార్యాలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మందుబాబుల్ని తాకట్టుపెట్టి అప్పుతెచ్చిన జగన్



## ఐదేళ్లలో ఐదువేల కోట్లు ఇసుకద్వారా ఆర్జిస్తున్నారు

## తిరుపతి యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్

**తిరుపతి,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగుసంవ్సరాలలో భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి కోల్పోయారని, జగన్ రెడ్డి పాలనలో బంగారు దొరుకుతుందేమో గానీ ఇసుక దొరకదని టిడిపి యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ విమర్శించారు. రాష్ట్రంలో ఇసుక అక్రమరవాణా ద్వారా జగన్‌రెడ్డి 3కోట్లు సంపాదిస్తున్నారని, ఏడాదికి వెయ్యికోట్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు.
ఇసుకద్వారానే వైఎస్సార్సీ నేతలు కోట్లు గడిస్తున్నారని మండిపడ్డారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో వెయ్యిరూపాయలు ఉన్న ట్రాక్టర్ ఇసుక జగన్ పాలనలో 5వేలు చేరిందన్నారు. సిమెంట్ ధరలు 60శాతం పెరిగాయని, సిమెంట్ బస్తాకు జగన్‌కివాటా వెళుతుందని ఆరోపించారు. యువగళంపాదయాత్ర శిబిరంలో శనివారం ఉదయం భవననిర్మాణ కార్మికులతో టిడిపి యువనేత నారాలోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఎక్కువ ఇబ్బంది పడింది భవన నిర్మాణ కార్మికులేనని అన్నారు. అద్భుతమైన ఇసుక విధానం తీసుకువస్తానని 60మంది భవన నిర్మాణ కార్మికులను జగన్ చంపేశాడని ఘాటువిమర్శలు చేశారు. భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుద్వారా సేకరించిన సెస్ నిధులు కూడా జగన్ ప్రభుత్వం సుమారుగా వెయ్యికోట్లు రూపాయలు పక్కదారి పట్టించారని ఆరోపించారు. కార్మికుల ఆడపిల్లలకు పెళ్లయితే ఒక్కొక్కరికి 20వేల రూపాయలు లెక్కన బోర్డు అందించే పెళ్లికానుక రద్దుచేశారని మండిపడ్డారు. కార్మికులకు 5లక్షల రూపాయలు బీమా రద్దుచేశారని, ప్రమాదంలో గాయపడి, వికలాంగులుగా మిగిలిన వారికిచ్చే 5లక్షలు ఆర్థిక సాయం రద్దుచేశాడన్నారు. కార్మికులకు తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేసిన పథకాలన్నీ జగన్‌రద్దుచేశాడన్నారు. కార్మికమంత్రి జయరామ్ ఎప్పుడైనా కార్మికుల సమస్యలు పట్టించుకున్నారా అని ప్రశ్నించారు.
నన్ను బూతులు తిట్టడం తప్ప మంత్రులు పీకింది ఏంటని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో రాగానే మెరుగైన ఇసుక పాలసీని తీసుకువస్తామని, తక్కువధరకే ఇసుక అందిస్తామన్నారు. కోవిడ్ సమయంలో 10వేల రూపాయలు ఇస్తామని, జగన్‌రెడ్డి భవన నిర్మాణ కార్మికులను మోసం చేశారన్నారు. చివరకు మందుబాబుల్ని తాకట్టుపెట్టి జగన్ అప్పులు తెచ్చుకున్న ఘనుడని ఎద్దేవాచేశారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే కార్మికుల సంక్షేమానికి పెద్దఎత్తున నిధులు ఏర్పాటు చేస్తామని, అన్నాక్యాంటీన్లు తెరచి నాణ్యమైన భోజనం అందిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతికి ఇద్దరు ఎమ్మెల్యేలని, ఒకరు కరుణాకర్‌రెడ్డి, మరొకరు అభినయ్‌రెడ్డి అని లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.
ఇళ్ల నిర్మాణాలకు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు అనుమతులు ఇవ్వాలంటే లక్ష రూపాయల నుంచి 5లక్ష రూపాయలు వసూలుచేస్తున్నారని, ఈ డబ్బంతా సాయంత్రానికి అభినయ్‌రెడ్డికి చేరుతుందన్నారు. ఇళ్లలో బోరు వేయాలన్నా లక్షరూపాయలు పంపాల్సిందేనని, ఇలా అనుమతుల పేరున అభినయ్‌రెడ్డి 500 కోట్లు రూపాయలు దోచుకున్నారని లోకేష్ ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డి గంజాయిపై వ్యతిరేకంగా పోరాతున్నానని పైకి బిల్డప్‌ఇస్తున్నారని, ఆకస్మిక తనిఖీలంటూ రోడ్డుపైకి వచ్చి హడావిడి చేస్తున్నారన్నారు. నగరంలో డ్రగ్స్,గంజాయి ఇంతగా పెరిగే యువత పెడదోవ పట్టడానికి కారణమైంది ఈ ఎమ్మెల్యే కుమారుడా? కాదా అని దీనిపై విచారణ చేస్తే కరుణాకర్‌రెడ్డి కుమారుడే దోషి అని తేలుతుందన్నారు.
ఇంకా పలు ఆరోపణలు గుప్పించారు. అంతకుముందు భవననిర్మాణ కార్మికులు తమ సమస్యలు, భవనాల పనులు లేకపోవడంతో జీవనం కోల్పోయామని, తినడానికి తిండి లేకుండా ఉందని, కనీసం గుర్తింపుకార్డులుఇవ్వడంలేదని, బీమా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



# శ్రీనివాససేతు అందుబాటులోకి తేవాలి

## పాదచారులకు వీలుగా పేవ్‌మెంట్ నిర్మించాలి :టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకు వచ్చే యాత్రికులు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి నగరంలో నిర్మాణంలో ఉన్న శ్రీనివాససేతు మూడవదశ పనులను మార్చి 15లోపు పూర్తిచేసి, అందుబాటులోకి తీసుకురావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ పనులు ఇప్పటికే 89శాతం దాదాపు పూర్తయ్యిందని, మిగిలిన పనులను త్వరగా చేపట్టాలన్నారు. రేణిగుంట రోడ్డు, తిరుచానూరు మార్గంలో జరుగుతున్న శ్రీనివాససేతు పనులను శనివారం ఇఒ ధర్మారెడ్డి టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్‌ఎసి ఎఒ బాలాజీ, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమఅంజలి, ఎస్ఇ మోహన్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీనివాససేతు మూడవదశలో నిర్మాణంలో ఉన్న దాదాపు 6 స్టీల్ గర్డర్‌లను రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుని ఏప్రిల్ 15లోపు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 15లోపు శ్రీనివాససేతు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చూడాలన్నారు. పాదచారులు నడిచేందుకు వీలుగా ఫేవ్‌మెంట్లు, కాలువలను పూర్తిచేయాలన్నారు. శ్రీవారి భక్తులు సాఫీగా కొండకుచేరుకునేందుకు వీలుగా తిరుపతినగరంలో నిర్మాణంలో 'శ్రీనివాససేతు' రెండుదశలు యాత్రికులకు సౌకర్యవంతంగా ఉన్నాయన్నారు. మూడవదశ పూర్తయితే ట్రాఫిక్ కష్టాలు ఉండవన్నారు.

# వివేకా హత్యకేసులో వాస్తవాలతో వైఎస్సార్సీలో గుబులు

## టిడిపి కార్యాలయాలపైదాడులు ఎంతవరకు సమంజసం: మాజీమంత్రి యనమల

**తిరుపతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీమంత్రి, కాంగ్రెస్ నాయకుడు వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో వాస్తవాలు వెలుగులోకి వస్తుండటంతో వైఎస్సార్సీ నాయకులు గుబులు పట్టుకుందని, ఏ సమయంలో ఏమి జరుగుతుందో, ఎవరిని ప్రశ్నిస్తారోనని భయంతో ప్రతిపక్షాలపై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని టిడిపి మాజీ మంత్రి,పోలిట్‌బ్యూరోసభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. సిబిఐ విచారణ సాగుతుండటంతో వైఎస్సార్సీ భయంతో ఆరోపణలు చేస్తోందన్నారు. ఈ దుర్మార్గపు పరిపాలనకు చరమగీతం పలకబోతున్నామని అన్నారు. లోకేష్ పాదయాత్రకు వైఎస్సార్సీ నాయకులు, వారి అండచూసుకుని పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం ధర్మమేనా అని ప్రశ్నించారు. భారతదేశంలో జన్మించిన ప్రతి వ్యక్తి ఎవరైనా సరే పాదయాత్ర చేయవచ్చని, మానవహక్కులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ ముఖ్యనాయకులపై సిబిఐ విచారణ చేస్తుండటంతో, ఫ్రస్టేషన్‌తో దాన్ని పక్కదారిపట్టించడానికి టిడిపి కార్యాలయాలపై దాడులు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. వివేకా హత్యలో అవినాష్ దొరికిపోయిన దొంగ అని ఆరోపించారు.
సంక్షేమ పథకాలు అమలుచూసి టిడిపి ఓర్వలేనితనంతో అడ్డంకులు సృష్టిస్తున్నారని వైఎస్సార్సీ మంత్రులు, నాయకులు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుందన్నారు. వైఎస్సార్సీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలుచేసినా 2024లో టిడిపి గెలుస్తుందని, ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని యనమల జోస్యం చెప్పారు.

# టిటిడిని వ్యాపార కేంద్రంగా మార్చేశారు!

## దర్శన టిక్కెట్లకు, గదులకు రేటు నిర్ణయించారు : మాజీ బోర్డు సభ్యుడు బోండా ఉమ



**తిరుపతి, ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రాన్ని వైఎస్సార్సీ నాయకులు,టిటిడి అధికారులు వ్యాపారకేంద్రంగా మార్చేశారని టిడిపి ఎమ్మెల్యే, టిటిడి మాజీ బోర్డు సభ్యుడు బోండా ఉమ ఆరోపించారు. దర్శన టిక్కెట్లకు, గదులకు రేటు నిర్ణయించారని మండిపడ్డారు. తిరుమల పవిత్రతను వైఎస్సార్సీ నాయకులు దెబ్బతీశారని, ఇష్టానుసారంగా దర్శన టిక్కెట్లు ధరలు పెంచేశారన్నారు. శ్రీవాణి దర్శన టిక్కెట్లుపై భార్యాభర్తలు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్లాలంటే 20వేల రూపాయలు ఖర్చు చేసుకోవాల్సి వస్తోందన్నారు. తిరుమల దేవుడంటే జగన్‌కు నమ్మకం లేదని, ముఖ్యమంత్రి అయిన తరువాత కుటుంబసమేతంగా ఏ రోజు అయినా దర్శనానికి వచ్చావా?స్వామివారికి పట్టువస్త్రాలు కుటుంబ సమేతంగా బహుకరించావా అంటూ ప్రశ్నించారు. స్వామివారి ప్రతిష్టకు భంగం కలిగించేలా వైఎస్సార్సీ నాయకుల తీరు తయారైందన్నారు. తిరుమలలో శ్రీవెంకటేశ్వరస్వామి పింక్ డైమండ్ ఏమైందో విజయసాయి రెడ్డి చెప్పాలని, గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు వైసిపి నాయకులు మాట్లాడిన మాటలకు ఇప్పుడు కట్టుబడి ఉన్నారా అని బోండా ఉమ డిమాండ్‌చేశారు. గతంలో బోర్డు సభ్యుడిగా తాను ఉన్నపుడు భక్తులకు ఇబ్బంది పెట్టేలా వ్యవహరించలేదని, దోచుకోవడమే పనిగా వైఎస్సార్సీ పెట్టుకుందన్నారు. వైఎస్సార్సీ నాయకులు సెటిల్‌మెంట్లు, భూ కబ్జాలు చేస్తుండటంతో తిరుపతి ప్రజలు భయపడుతున్నారన్నారు. శనివారం యువగళం వేదికపై మీడియాతో మాట్లాడారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని మాటిచ్చిన జగన్ నాలుగేళ్లు అవుతున్నా ఎందుకు చేయలేదని, నిరుద్యోగులు ఉద్యోగాలు లేక అవస్థలుపడుతున్నారని ధ్వజమెత్తారు.

# షార్‌లో సరికొత్త రాకెట్ అనుసంధాన భవనం సిద్ధం



## పిఐఎఫ్‌లోనే పిఎస్ఎల్‌వి-సి55 అనుసంధానం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్ మరో రాకెట్ అనుసంధాన భవనాన్ని సిద్ధం చేసింది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటి (పిఐఎఫ్)లోనే ఇక కొన్ని రాకెట్లను అనుసంధానిస్తారు. పదేపదే రాకెట్ ప్రయోగాలకు ఈ అనుసంధాన భవనం ఉపయోగపడుతుంది. శ్రీహరికోటలో కొన్నేళ్లుగా దీని నిర్మాణం జరుగుతోంది. ప్రస్తుతానికి రాకెట్‌ను ఇందులోనే అనుసంధానించేందుకు శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. అధికారికంగా ఈ పిఐఎఫ్‌ను ఇప్పటికే ప్రారంభించేశారు. మార్చి నెల చివరిలో షార్ నుంచి ప్రయోగించనున్న పిఎస్ఎల్‌వి-సి55 రాకెట్‌లోని అన్ని దశలను ఈ భవనంలోనే అనుసంధానం చేస్తారు. పూర్తిగా ఇంటిగ్రేషన్ అయిన తర్వాత లాంచ్ ప్యాడ్‌కు రాకెట్‌ను తరలించి ప్రయోగానికి సిద్ధం చేస్తారు. అనుసంధాన భవనంలోనే ద్రవ ఇంధన దశలను నింపుతారు.

**కోర్ అలాన్ తరహాలో పిఎస్ఎల్‌వి-సి55 రాకెట్**

శ్రీహరికోట నుంచి త్వరలో జరగనున్న పిఎస్ఎల్‌వి సి55 రాకెట్‌ను క్రింది భాగంలో స్ట్రాపాన్లు లేకుండా నిర్మిస్తున్నారు. ఈ తరహా పిఎస్ఎల్‌విని కోర్ అలాన్ అంటారు. తక్కువ బరువు గల ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి ఘన ఇంధన స్ట్రాపాన్లు లేకుండా రాకెట్‌ను నిర్మిస్తారు. ప్రస్తుతం పిఎస్ఎల్‌వి-సి55 రాకెట్‌లో రెండు కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. ఇందులో టెలోస్-2 ఉపగ్రహం బరువు 745 కిలోలుగా ఉంది. మరో మినీ ఉపగ్రహంతో పాటు మరో 8 సూక్ష్మ పేలోడ్లను ప్రయోగిస్తున్నారు. ఈ పేలోడ్లు అంతరిక్షంలో నాల్గవ దశ ముగిసిన తర్వాత సోలార్ ప్యానళ్లు పనిచేసే విధానాన్ని భూకేంద్రాల నుంచి గుర్తిస్తారు. ఇది ఒక సరికొత్త ప్రయోగాత్మకమైన విధానంగా శాస్త్రవేత్తలు చెప్తున్నారు. ఈ రాకెట్‌ను మార్చి నెలాఖరు ఏప్రిల్ మొదటి వారంలోగా శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ప్రయోగిస్తున్నారు. పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ ఫెసిలిటిలో అనుసంధానం పనులు జరుగుతున్న కారణంగా ఈ ప్రయోగానికి ప్రాధాన్యత ఏర్పడింది.

# అప్పర్‌భద్రను ఆపాల్సిన బాధ్యత ఇద్దరు ముఖ్యమంత్రులదే

## అప్పరభద్ర నిర్మాణంతో రాయలసీమకు అన్యాయం

## తుంగభద్ర జలాలను కాపాడుకుందాం

## ఆర్‌సిఎస్ కమిటీ ఛైర్మెన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి



శనివారం పాత్రికేయులతో మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**మంత్రాలయం(కోసిగి),ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** కర్ణాటక ప్రభుత్వం నూతనంగా నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టను ఆపాల్సిన బాధ్యత రెండు తెలుగు రాష్ట్రాలైన ఏపి,తెలంగాణ సిఎంలు జగన్‌మోహన్‌రెడ్డి,కెసిఆర్‌లపై ఉందని రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మెన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం కోసిగి మండల పరిధిలో ఉన్న ఆర్‌డిఎస్ ఆనకట్టను పరిశీలించి, తుంగభద్ర జలాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అప్పర్‌భద్ర ప్రాకెక్టను ఆపాలని కోరుతూ ఆర్‌డిఎస్‌నుండి ఆదోని వరకు చేపట్టిన పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే తుంగభద్ర నదిలో నీరులేక ఆదోని పశ్చిమ ప్రాంతం ఎడారిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తుంగభద్రకు హక్కుగా ఉండే నికర జలాలైన ఆర్‌డిఎస్ కుడికాలువ,వేదావతి,గుండ్రేవుల నిర్మాణం చేపట్టకుండా పాలకులు ఇక్కడి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.తక్షణమే పాలకులు చొరవ తీసుకొని అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపి రాయలసీమ వాసులకు సాగు,తాగునీరు అందించాలని కోరారు.అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తించి సుమారు రూ.5300 కోట్లు నిధులు కేటాయించడం దారుణమన్నారు.తుంగభద్ర నికర జలాలు రాయలసీమ వాసులకు గుండెకాయ లాంటిదన్నారు.ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం రాయలసీమ వాసుల గొంతు కోయడమే అన్నారు.ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపితే ఎల్‌ఎల్‌సి, హెచ్‌ఎల్‌సి,కెసి కెనాల్‌లకు చుక్క నీరు కూడా రావని తెలిపారు.నాలుగురోజుల పాటు ఈ పాదయాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు.రాయలసీమ వాసులను నాయకులు కీలు బొమ్మలుగా చూస్తున్నారన్నారు.
ఇంత జరుగుతున్నా రాయల సీమ ఎంఎల్‌ఏలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.ఈ అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణంతో రాయలసీమ వాసులతో పాటు తెలంగాణ,కర్ణాటకలోని బళ్ళారి జిల్లా వాసులు కూడా తీవ్రంగా నష్టపోతారన్నారు.ఈ పాదయాత్ర 25న ప్రారంభమై ఈ నెల 28వ తారీఖున ముగుస్తుందన్నారు.కాబట్టి ఇప్పటికైనా రాయలసీమ నాయకులు మేల్కొని ఈ అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపాలని కోరారు.

# రాష్ట్రంలో అధికారంలోకొచ్చేది బిజెపి..జనసేన ప్రభుత్వమే

## వారసత్వ రాజకీయాలకు మేం వ్యతిరేకం.. ప్రధాని మోడీ చేసిన అభివృద్ధిచూపి ఓట్లు అడుగుతాం: రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు



శనివారం కుప్పంలో మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు

**కుప్పం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వచ్చేది భారతీయ జనతాపార్టీ, జనసేన ప్రభుత్వమేనని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు పేర్కొన్నారు. శనివారం రాత్రి కుప్పంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తాము జనసేనతోనే పొత్తు పెట్టుకుంటామని తాము వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో జనసేనతో కలసి పోటీ చేస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపి ఓట్లు అడుగుతామన్నారు. పార్టీని ఇబ్బంది పెట్టాలని చూసే వారి గురించి తాను స్పందించనని, గాలి మాటలు పట్టించుకోనని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రజలు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇస్తే రాజధాని కట్టలేదని ఆయనది విపరీతమైన దోపిడీ అని విమర్శించారు. రాష్ట్రంలో సిఎం జగన్‌కు మించిన లబ్దిదారులు ప్రధాని మోడీకి ఉన్నారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలను ఆకట్టుకోవడం, విదేశీ వ్యవహారాలు నడపడంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి, ప్రధాని మోడీ పనితీరు అమోఘంగా ఉన్నాయన్నారు. జి 20 దేశాలకు నాయకత్వం వహించి 120 దేశాల సమస్యలు తీర్చేలా ప్రధాని మోడీ బాధ్యతలు తీసుకున్నారన్నారు. దేశంలో డిఫెన్స్ రంగంలో పరిశ్రమలు రావడం, హైడ్రోజన్ బస్సులు, లిథియం బ్యాటరీ పరిశ్రమలు రానుండడం గర్వకారణమన్నారు. జపాన్ దేశానికి మంచి భారత్‌లో ఫోర్ వీలర్లు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. దేశంలో పర్యావరణ రహిత వాహనాలు నడుస్తున్నాయన్నారు. కరోనాతో చైనా, ఆర్థికమాంద్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా భారతదేశం అన్ని విధాలా ముందుకు సాగుతోందన్నారు. అన్ని రాష్ట్రాల అభివృద్ధే దేశాభివృద్ధి అని పేర్కొన్నారు. 8లక్షల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దేశంలో 59రకాల సంక్షేమ కార్యక్రమాలు ప్రధాని మోడీ అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 90లక్షల కుటుంబాలకు ఉచితంగా బియ్యం అందిస్తున్నామన్నారు. ఉచితబియ్యంకు సిఎం జగన్‌కుఎలాంటి సంబంధం లేదన్నారు. ఉచిత బియ్యాన్ని డిపోల్లోనే పంపిణీ చేయాలని అలాగే ప్రధాని మోడీ ఫోటో వేయాలన్నారు. ప్రధాని మోడీ విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి తదితర రంగాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సర్వశిక్ష అభయాన్ ద్వారా 32శాతం నిధులు కేంద్రం అందిస్తోందన్నారు. ఉపాధిహామీ పథకంలో ప్రతి కూలీకి ఏడాదికి రూ 2.25లక్షలు అందించడం జరుగుతోందన్నారు. దేశంలో ఫోర్‌వేలు, రైల్వేలు, ఎయిర్‌వేస్ అన్నీ అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కడప, కర్నూలుతో పాటు తిరుపతిలో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టును సైతం అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లో పోటీ చేయడం జరుగుతోందని ఎన్నికల్లో విజయం సాధించేలా గట్టిప్రయత్నాలు సాగుతున్నాయన్నారు.



# రామసుబ్బారెడ్డి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమం

**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల శాసన మండలి వైఎస్సార్సీ అభ్యర్థి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. టిడిపి బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి రమణయ్య నామినేషన్ చెల్లకపోవడంతో రామసుబ్బారెడ్డి ఎన్నిక లాంచనప్రాయమే అయింది. స్వతంత్ర అభ్యర్థి రమణయ్య ప్రతిపాదించిన ఆరుగురిలో ముగ్గురు తాము అభ్యర్థిని ప్రతిపాదిస్తూ సంతకాలు చేయలేదంటూ రిటర్నింగ్ అధికారికి శుక్రవారం ఉదయం ఫిర్యాదు చేశారు. దీంతో స్వతంత్ర అభ్యర్థిపై కేసు నమోదుచేసినట్లు ప్రకటించారు. స్వతంత్ర అభ్యర్థి రామసుబ్బారెడ్డి దాఖలు చేసిన మూడు సెట్ల నామపత్రాలు చెల్లుబాటు అయ్యాయని ప్రకటించడంతో రామ సుబ్బారెడ్డి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమమైంది.

# శ్రీకాళహస్తిరూపురేఖలు మార్చేస్తాం



సన్మాన సభలోమాట్లాడుతున్న బియ్యపుమధుసూధనరెడ్డి

## సన్నిధివీధిలో 100 అడుగుల రోడ్డు

## దేవస్థానం సన్మాన సభలో ఎంఎల్ఎ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టిన మాస్టర్ ప్లాన్ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో విశేషసేవలందించిన అధికారులకు శనివారం ధూర్జటి కళా ప్రాంగణంలో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన సన్మాన సభను ఏర్పాటు చేసారు. సభను ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ సభలో ఎంఎల్ఎ బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి మూడేళ్లలో జరిగిందన్నారు. రాబోవు రోజుల్లో శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సంఖ్య లక్షల్లో ఉంటుందని వివరించారు. ముఖ్యంగా ఆలయ పరిసరాలకు సంబంధించి అభివృద్ధికి రాజీపడేది లేదన్నారు. ఆలయ అభివృద్ధియే లక్ష్యంగా పని చేస్తామన్నారు. శ్రీరామమందిరం నుంచి టూరిస్టు బస్టాండు వరకు 100 అడుగుల రోడ్డును నిర్మిస్తామని ఆక్రమణలను తొలగిస్తామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రకటించారు. శ్రీకాళహస్తి రూపు రేఖలనుమార్చేటానికి శివా టు శివారోడ్డును త్వరలోనే టెండర్లు పిలవనున్నట్లు వివరించారు.

**నభూతో అన్నట్లు శివరాత్రి:**


శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ ఏడాది నిర్వహించిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నభూతో అన్నట్లు నిర్వహించటానికి సహకరించిన ప్రతి ఒక్కరు అభినందనీయులే అన్నారు. ముఖ్యంగా మున్సిపల్, పోలీసు,ఇరిగేషన్, విద్యుత్ శాఖలతో దేవస్థానం ఉద్యోగులు సమన్వయంతో పని చేయటంతోనే శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం అయ్యాయన్నారు. పట్టణాన్ని శోభాయమానంగా తీర్చి దిద్దుటకు బట్టర్ ఫ్లై లైట్లు ఏర్పాటు చేస్తామని ఇందులో ఓం నమఃశివాయః అనే విధంగా పంచాక్షరిని రూపొందిస్తుననట్లు ఎంఎల్ఏ మధుసూదనరెడ్డి వివరించారు.
తాను మూడవ శివరాత్రి నిర్వహించామని ఏ ఏడాది కా ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఇక గిరిప్రదక్షిణకు భక్తులు ఈ సారి తండోపతండాలుగా హాజరయ్యారని వివరించారు. తిరుణ్ణావమలై గిరిప్రదక్షిణ ఇంతగా గుర్తింపుకు రావటానికి నాడు సినీ నటుడు రజనీకాంత్ చొరవతో గుర్తింపు వచ్చిందని ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరుని గిరిప్రదక్షిణకు సుమారు 3లక్షల మంది హాజరయ్యారని వివరించారు.ఏడాది కాలంలో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవచూపి పురాతన ఆలయాల్లో పనులు చేసి కుంభాభిషేకం జరిపించారని అభినందించారు. తల్లిదండ్రులను పూజించిన వారిని భోళా శంకరుడు కరుణిస్తాడని అష్టైశ్వర్యాలు అందిస్తాడని తల్లిదండ్రుల సేవలను విస్మరించరాదని శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి వివరించారు.

**సహకరించిన అధికారులకు సత్కారం:**

శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా 12 రోజుల పాటు కంటిమీద కునుకు లేకుండ శ్రమించి సహకరించి విజయవంతం చేసిన ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్,శానిటరి, ఇరిగేషన్, అర్‌అండ్‌బి, మెడికల్,రెవెన్యూ,మున్సిపల్, అగ్నిమాపక శాఖ, ఆర్‌డిఒ, సిపిటిఒ, ఎంపిడిఒ, ట్రాపిక్ పోలీసు, టెంపుల్ కాంట్రాక్టర్స్, ఉచిత సేవకులు, బ్రమరాంబ మహిళా ఉచిత సేవా సమితి మహిళలను సభలో సత్కరించారు. సభావేదికపై అతిధులతో పాటు ఇఒ సాగర్‌బాబు, పాలకమండలి సభ్యులు మున్నారాయల్,పసల సుమతి, కొండూరు సునీత,, రమాప్రభ,లక్ష్మీ, మహీధర్‌రెడ్డి,మల్లికారుజన్‌రెడ్డి,జూలుగంటి సుబ్బారావు, చింతామణి పాండు, శ్రీదేవి,శోభా,నీలా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జగన్ పీనల్‌కోడ్ అమలవుతోంది

## యనమల రామకృష్ణుడు



**మంగళగిరి, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్ పీనల్‌కోడ్ అమలవుతోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు,మాజీమంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విచ్చలవిడిగా రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని ఆరోపించారు. రాజధానిపై వైఎస్సార్సీ నేతలు రోజుకో మాట మాట్లాడుతున్నారన్నారు.గతంలో పాదయాత్రలను అడ్డుకున్న చరిత్ర ఎక్కడాలేదని, పాదయాత్రలను అడ్డుకోవడం జగన్ పాలనలోనే చూస్తున్నామని ఎద్దేవచేశారు.నారా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే మైకులు లాక్కుంటారు.స్టూల్ తీసేస్తారని మండి పడ్డారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సూత్రాలు వైఎస్సార్సీకి పట్టవా? ప్రజల్ని చైతన్యవంతులను చేసే ప్రయత్నాన్ని అడ్డుకుంటారా? అని ప్రశ్నించారు. విమర్శలకు సమాధానం చెప్పాలిగానీ..ఎదురుదాడిచేస్తారా? అంటూ నిలదీశారు. ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేదిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇప్పటికే వైఎస్సార్సీ ప్రభుత్వంపై అనేకవిమర్శలు వచ్చాయి. ప్రతిపక్షాలను అణచివేసి లాభం పొందాలనుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో లిక్కర్‌పై వచ్చే సంపదంతా ఎటుపోతోంది? ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.కోట్ల విలువైన మైనింగ్,ఇసుక దోచేస్తున్నారని,రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని యనమల రామకృష్ణుడు విమర్శించారు.

# వీధి కుక్కల నియంత్రణ అంతంతే!

కుక్కల సంఖ్య పెరగకుండా వీధి కుక్కలను పట్టు కొచ్చి, వాటికి స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి వైద్యం అందించిన తరువాత దాన్ని వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఒక్కో కుక్కకు రూ.1500 స్టెరిలైజేషన్ కోసం ఖర్చు చేస్తున్నా మంటూ అధికారులు లెక్కలు చూపు తున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్లు చేసినప్పటికీ కుక్కల సంఖ్య ఈ విధంగా ఎందుకు పెరుగుతుందో తెలియా ల్సి ఉంటుంది. మరోవైపు కుక్కలు కాటు వేసినా, రేబీస్ రాకుండా వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంది. కానీ ఈ వ్యాక్సిన్ విషయంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా పలు గ్రామాలు, మున్సిపాలిటీలలో రేబీస్ వ్యాక్సిన్ కొరత సైతం వేధి స్తుంది. దీంతో కుక్కలు కరిచినప్పుడు ప్రాణాలు కోల్పో తున్నాయి. ఇక



గ్రామాలలో వెటర్నరీ అధికారులు ఎవరూ లేకపోవడంతో మరింత అధ్వాన్నంగా మారింది. కుక్కలు కరిచిన తరువాత వారు సమీప మండలాలు, పట్టణాలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రాణసంకటంగా మారుతున్నది. డాగ్ క్యాచింగ్, స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ వంటి విధుల కోసం జిహెచ్ఎంసిలోని వెటర్నరీ విభాగంలోని పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే కాకుండా, నాలుగు ఏజెన్సీలు కూడా పనిచేస్తున్నాయి. ఈఏజెన్సీల్లో డాగ్ స్నాచర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఒక్కోక్కరికి రూ. 15,500 జీతంగా చెల్లించాల్సి ఉండగా, ఏజెన్సీ నిర్వాహకులు, వెటర్నరీ అధికారులు కుమ్మక్కై కేవలం రూ.9000 నుంచి రూ.10,000 మధ్య చెల్లిస్తున్నట్లు సమాచారం.

తిరుమలరావు

రాష్ట్ర వ్యాప్తంగా వీధి కుక్కల నియంత్రణ విషయంలో మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు చేతులెత్తేసాయి. వీటి నియంత్రణ, వీటి సంరక్షణకు ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ అవి క్షేత్రస్థాయిలో నిధులు సరిపోవడం లేదు. మరోవైపు కేటాయించిన నిధులలో భారీగా అవినీతి చోటు చేసుకోవడంతో కుక్కల నియంత్రణ, సంరక్షణ అటకెక్కింది. కుక్కల కారణంగా పేద, మధ్య కుటుంబాలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుక్కకాటు వల్ల మృత్యువాత పడుతున్నారు. మరోవైపు కుక్కలను నియంత్రించేందుకు వెటర్నరీ విభాగంలో పూర్తిస్థాయిలో కూరుకుపోయింది. వీటి నియంత్రణకు సంబంధించిన చర్యలు తీసుకుంటే రాష్ట్రంలో వీధికుక్కల సంఖ్య ఇంత పెరిగే అవ కాశం ఉండదు. కానీ అలా చేయడం లేదు. వీధి కుక్కలను ఒకచోట నుంచి పట్టుకుపోయి మరొక చోట వదులుతున్నారు. అక్కడి నుంచి ఫిర్యాదు చేస్తే మరొక చోట వదిలేయడం చేస్తున్నారు. అంతేతప్ప వాటి నియంత్రణ విషయంలో ఖచ్చితమైన చర్యలు తీసుకున్న దాఖలు లేవు. దీంతో వీటి కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతి సంవత్సరం బడ్జెట్ లెక్కల్లో కుక్కల నియంత్రణ, ఇతరాల ఖర్చు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది రూపాయలు ఖర్చు చూపిస్తున్నారు. ఫలితాలు మాత్రం శూన్యం అని చెప్పొచ్చు. ఇక హైదరాబాద్ నగర వాసులకు ఎటువైపు నుంచి ఏ రూపంలో మృత్యువు తరుముకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి క్షేమంగా వచ్చేది డౌటే అంటున్నారు. రహదారులపై ప్రయాణం చేసేటప్పుడు రహదారులు బాగా లేక ప్రమాదాలు, ఓపెన్‌నాలాలు, డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా లేకపోవడంతో నాలాల్లో పడిపోవడం, కొట్టుకుపోవడం జరు గుతున్నాయి. హోర్డింగ్‌లు కుప్పకూలిపోవడం ఇలాంటి సంఘ టనలు షరామామూలే అని చెప్పవచ్చు. ఏ శాఖను పరిశీలిం చినా అధికారుల నిర్లక్ష్యం తాండవం చేస్తుంది. వీధికుక్కల విషయంలో గత కొంత కాలంగా అధికారులు చేతులెత్తేశారు. దీంతో ఈ వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా అంబర్‌పేటలో నాలుగు సంవత్సరాల ప్రదీప్ మృతి అందరి హృదయాలను కలిచివేసింది. బయటకు వెళ్లిన చిన్నారిని కుక్కలు దాడి చేసి చంపేసిన హృదయ విదారకర సంఘటన చూస్తే అధికారుల తీరుపై ఎవరికైనా ఆగ్రహం తెప్పించకమానదు. హైదరాబాద్ నగరాన్ని అలా తీర్చిదిద్దుతామ, ఇలా తీర్చిదిద్దుతామంటూ ప్రకటన చేస్తున్న నాయకులు ఈ సంఘటనపై నోరుమెదపడం లేదు. నగరంలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఓ నాలుగు రోజులు హడావుడి చేయడం, సమీక్షలు నిర్వహించడం, ఆ



తరువాత మరిచిపోవడం బల్దియాకు మామూలే. హల్‌చల్ చేయడం తప్ప చేసేదే ఏమీ ఉండదు. ఇక నగరంలో కుక్క కాట్లు ప్రతి సంవత్సరం 60 నుంచి 70వేలకు పైగా ఉంటు న్నాయి. కుక్కకాట్ల విషయంలో సరైన చర్యలు లేకపోవడం, కుక్కల నియంత్రణ విషయంలో అధికారులు శ్రద్ధ తీసుకోక పోవడంతో జనాలు ఒక్కోక్కసారి రోడ్ల మీదకు రావాలంటే ఆందోళన చెందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అధికారుల అవినీతి, సంవత్సరాల తరబడి పాతుకుపోవడం, అన్ని కలిసి ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయి. కుక్కల నియంత్రణ కోసం జిహెచ్ఎంసి పరిధిలో పెద్ద యంత్రాంగమే ఉంది. కానీ ఈ యంత్రాంగం పనిచేసిన దాఖలాలు కనిపించవు. కుక్కల నియంత్రణకు సంబంధించి ప్రతిసంవత్సరం పాతికకోట్ల రూపాయల మేర ఖర్చు అవుతుందని లెక్కలు చెప్తున్నాయి. ఉద్యోగుల జీత భత్యాలు మొదలు, కుక్కల నిర్వహణ, వాటికి సంబంధించిన ఆహారం, వాహనాలు, ఇతరాలు అన్ని కలిసి భారీ వ్యయం అవుతున్నాయి. కానీ ఫలితం మాత్రం కనిపిం చడం లేదు. నగరంలో సర్కిల్‌కు ఒకటి చొప్పున ఉన్న డాగ్ స్క్వాడ్‌లోని రెండు బృందాలు ప్రత్యేకంగా కుక్కలు నియం త్రణ కోసం చర్యలు చేపట్టాల్సి ఉంది. పకడ్బందీగా చర్యలు చేపట్టేందుకు ఏజెన్సీలను నియామకం చేసింది. కానీ ఏజెన్సీ ప్రతినెల బల్దియా ఖజానా నుంచి డ్రా చేస్తుం ది. కానీ కుక్కల నియంత్రణ విష యంలో ఫెయిల్ అయింది. నగ రంలో రోజు జరు గుతున్నకుక్కకాట్ల లెక్కలు చూస్తే అధికారుల తీరు స్పష్టంగా తెలిసి పోతుంది. అయితే ఈ ఏజెన్సీలు పలువురు అధికారులకు సంబంధించినవే కావడంతో చర్యలు తీసుకోవడం లో వెనకంజ వేస్తున్నారన్న ఆరోరపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు కుక్కల సంఖ్య పెరగకుండా వీధి కుక్కలను పట్టు కొచ్చి, వాటికి స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి వైద్యం అందించిన తరువాత దాన్ని వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఒక్కో కుక్కకు రూ.1500 స్టెరిలైజేషన్ కోసం ఖర్చు చేస్తున్నా మంటూ అధికారులు లెక్కలు చూపుతున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్లు చేసినప్పటికీ కుక్కల సంఖ్య ఈ విధంగా ఎందుకు పెరుగుతుందో తెలియాల్సి ఉంటుంది. మరోవైపు కుక్కలు కాటువేసినా, రేబీస్ రాకుండా వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంది. కానీ ఈ వ్యాక్సిన్ విషయంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా పలు గ్రామాలు, మున్సిపాలిటీలలో రేబీస్ వ్యాక్సిన్ కొరత సైతం వేధి స్తుంది. దీంతో కుక్కలు కరిచినప్పుడు ప్రాణాలు కోల్పో తున్నాయి. ఇక గ్రామాలలో వెటర్నరీ అధికారులు ఎవరూ లేకపోవడంతో మరింత అధ్వాన్నంగా మారింది. కుక్కలు కరిచిన తరువాత వారు సమీప మండలాలు, పట్టణాలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రాణసంకటంగా మారుతున్నది. డాగ్ క్యాచింగ్, స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ వంటి విధుల కోసం జిహెచ్ఎంసిలోని వెటర్నరీ విభాగంలోని పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే కాకుండా, నాలుగు ఏజెన్సీలు కూడా పనిచేస్తున్నాయి. ఈ ఏజెన్సీల్లో డాగ్ స్నాచర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఒక్కోక్కరికి రూ.15,500 జీతంగా చెల్లించాల్సి ఉండగా, ఏజెన్సీ నిర్వాహకులు, వెటర్నరీ అధికారులు కుమ్మక్కై కేవలం రూ.9000 నుంచి రూ.10,000 మధ్య చెల్లిస్తున్నట్లు సమాచారం. నగరంలో కుక్కలు స్వైర విహారం చేసే కుక్కలను యానిమల్ కేర్ సెంటర్‌లకు పంపించాల్సి ఉంటుంది. దీని కోసం ఐదు యానిమల్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేశారు. యానిమల్ కేర్ సెంటర్ లకు తరలించి మొదట వాటిని పరీక్షిం చాలి. స్టెరిలైజేషన్ ఆపరేషన్ జరిగిందా? లేదా అన్న విషయాన్ని నిర్ధారించుకుని, ఒకవేళ జరగకపోతే వెంటనే స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించిన తరువాత వాటిని కేర్‌లో సెంటర్‌లో కొద్ది రోజులు ఉంచిన తరువాత వాటిని పంపించాల్సి ఉం టుంది. అయితే వాటికి యానిమల్ కేర్ సెంటర్‌లో ఉన్నప్పు డు మంచి ఆహారాన్ని అందించాల్సి ఉంటుంది. కానీ అధికా రులకు కుక్కలు పెట్టే ఆహారంలో సైతం కక్కుర్తిపడుతున్నారు. దీంతో అవి బయటకు వచ్చి చెత్తాచెదారం తింటున్నాయి. ఇలా కుక్కల ఆహారం విషయంలో కక్కుర్తి పడుతున్నారు. మరోవైపు కింది స్థాయి ఉద్యోగుల విషయంలో అదే పరిస్థితి నెలకొంది. ఇలా అడుగడుగునా కుక్కల నిధులను బొక్కేస్తుండ డంతో కుక్కల నియంత్రణ కష్టతరంగా మారి, ప్రజల ప్రాణా లపైకి తెస్తుంది. ఈ విషయంలో ఉన్నతస్థాయి అధికారులు కార్యాలయాల్లో సమీక్ష నిర్వహించకుండా క్షేత్రస్థాయిలో పర్య టన చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా వీధి కుక్కల నియంత్రణ విషయంలో చర్యలు తీసుకోకపోతే ప్రజలకు ప్రాణసంకటంగా మారే ప్రమాదం ఉంది. ●

# మారిన గురి!

మహారాష్ట్ర

ఎ.వి.వి ప్రసాద్

శివసేనలో వర్గపోరు పరా కాష్ఠకు చేరుకొంది. మహా రాష్ట్రలో అసలైన శివసేన ఏది?అనే తర్జనభర్జనలో అటు నాయ కులు, ఇటు కార్యకర్తలు తలలు పట్టుకొంటున్న దశలో షిండేకు అను కూలంగా ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా పెద్ద సంచలనాన్నే సృష్టించింది. బాలా సాహెబ్ థాకరే నాయకత్వంలో అయి దున్నర దశాబ్దాల క్రితం ఆవిర్భవించిన శివసేన అస్తిత్వాన్ని కోల్పోయే దశకు చేరుకోవడం, చీలిక రావడం శివసైనికుల ఆత్మస్థైర్యాన్ని చాలావరకు దెబ్బ తీశాయి. అటువంటి తరుణంలో పార్టీ మరొకరి పరం కావడం ఉద్ధవ్‌థాకరేకు మింగుడుపడని వ్యవహా రంలా మారింది.గత సంవత్సరం జూన్‌లో సంభవిం చిన పరిణామం శివసేనలో మౌలిక మార్పును తెస్తే గత శుక్రవారం (17,ఫిబ్రవరి) ఎన్నికలసంఘం ఇచ్చిన తీర్పు ఆ పార్టీ చరిత్రనే కొత్త మలుపు తిప్పింది. పార్టీకి చెందిన 55 మంది ఎమ్మెల్యేలలో 40 మంది ఒక్కసారిగా ప్లేటు ఫిరాయించడం గత సంవత్సరంలో పార్టీకి పెద్ద దెబ్బఅనుకుంటే, పార్టీ పేరు, ఎన్నికల గుర్తు అయిన 'విల్లు-బాణం' ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని చీలికవర్గానికే చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం తీర్పుఇవ్వడం మరింత పెద్ద దెబ్బేనని చెప్పాలి.తిరుగుబాటు నేత షిండేకు మూడు వంతుల మంది పార్టీఎమ్మెల్యేల మద్దతు లభించడం తో ఉద్ధవ్‌థాకరే నాయకత్వంలోని మహావికాస్‌ఆఘాడీ ప్రభుత్వం కూలిపోయింది. ఆతర్వాత బిజెపి ఎమ్మెల్యే ల మద్దతుతో షిండే ముఖ్యమంత్రి అయ్యారు.అప్పటి నుంచి శివసేన పార్టీ, ఎన్నికల గుర్తు కోసం రెండు వర్గాలు ఉధృతమైన పోరాటాన్నే సాగించాయి.చివరికి షిండేకు అనుకూలంగా ఇసి తీర్పునిచ్చింది. అయితే సమస్యకు అది పరిష్కారం చూపలేకపోయిందనే చెప్పాలి.ఆ తర్వాత నుంచి పోరుమరింత ఉధృతమైం ది. ఒక్కమాటలో చెప్పాలంటే మహారాష్ట్రలో రాజ కీయంగా పూర్తి అశాంతి వాతావరణం నెలకొంది. ఎన్నికల సంఘం నిర్ణయాన్ని ఉద్ధవ్‌థాకరే సుప్రీం కోర్టులో సవాల్ చేశారు కానీ ప్రజారంగంలో ఎంత వరకు మద్దతు సాధించగలిగారన్నది ఇప్పటికీ సందే హమే. పార్టీని జనబాహుళ్యంలోకి తీసుకువెళ్లడంలో ఉద్ధవ్ సఫలీకృతులు కాలేదనే విమర్శలు ఉన్నాయి. నిజమైన శివసేన తనదేనని ప్రకటించాలని కోరుతూ ఆరు నెలలక్రితం షిండే ఇసికి ఒక పిటిషన్ సమర్పిం చారు. మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నదనేది ఆయ నకు అనుకూలించే విషయం. బాలాసాహెబ్ కుమా రునిగా ఉద్ధవ్‌థాకరే వారసత్వాన్నిప్రకటించుకోగలిగారు కానీ పార్టీపై తనదైన ముద్ర వేయలేకపోతున్నా రు. ఈ రోజున శివసేన ఇంతటి సంక్షోభాన్ని ఎదుర్కొ వడానికి ప్రధాన కార ణం అదే. బాలాసాహెబ్ థాకరే 2012 నవంబర్ లో మరణించిన తరు వాత శివసేనలో వార సత్వ పోరు మొదలైనా, ఉద్ధవ్ అధికారంలోకి రావడంతో కొంతవరకు సద్దుమణిగింది. బిజెపితో పొత్తుకుదుర్చుకుని

విల్లు-బాణం

ముందు కు నడిచినథాకరే తరువాత ఆ పార్టీతో విభేదించడం, తరువాతి పరిణామాలలో శివసేనలో చీలికరావడం,చివరికి పార్టీపేరు, ఎన్నికలగుర్తు ఉద్ధవ్ చేతుల్లోంచి జారిపోవడం జరిగాయి.కాంగ్రెస్‌తోశివసేన చేతులు కలపడం సహజంగానే బిజెపి ఆగ్రహానికి కారణమైంది. అప్పటిదాకా షిండే ఎవరనేది కూడా పెద్దగా ఎవరికీ తెలియదనే చెప్పాలి. ఆయన మంత్రి అయింది కూడా ఉద్ధవ్ చలువవల్లనే. అటువంటి పరిస్థితిలో ఆయన నాయకత్వంలో ఏర్పడిన చీలిక వర్గానికే శివసేనపేరు,ఎన్నికల గుర్తు లభింపచేయడం ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది. లెజిస్లేచర్ పార్టీలో షిండేకు మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నదనేది కనిపిస్తూనే ఉంది.అయితే అదే మద్దతు ఆయనకు పార్టీలో కూడా ఉన్నదని చెప్పడానికివీలులేదు.చీలిక వర్గం సాధారణం గా కొత్తపేరు పెట్టుకుంటుంది. లేదా అసలు పేరుకు అదనంగా మరో అక్షరం చేర్చుతుంది. కానీ షిండే చీలికవర్గానికే శివసేన పార్టీపేరు, ఎన్నికల గుర్తుపై పూర్తి హక్కు లభింపచేయడం ఒకకొత్త సంప్రదాయ మనే చెప్పాలి.శివసేనలో చీలికఎలావచ్చిందో,ఎందుకు వచ్చిందో బహిరంగ రహస్యమే. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తనకు కొండంతఅండ అని షిండే తరచుగా అనడాన్నిబట్టి ఆయనకు ఎవరి అభయముద్ర ఉన్నదో స్పష్టంగా తెలుస్తుంది. అంతమాత్రంచేత సహజ న్యాయానికి విరుద్ధంగానిర్ణయాలు వెలువడడం ఆశ్చ ర్యాన్నే కలిగిస్తుంది.ఉద్ధవ్‌వర్గం 21వ తేదీన సుప్రీం కోర్టులో మరో పిటిషన్ వేసింది. షిండే గ్రూపులో ఉన్న ఎమ్మెల్యేలపై పెండింగ్‌లోఉన్న అనర్హత ప్రొసీ డింగ్స్‌కు సంబంధించి వెంటనే నిర్ణయం తీసుకోవా లని ఉద్ధవ్‌వర్గం సుప్రీంకోర్టునుకోరింది.షిండే, ఆయన వర్గం ఎమ్మెల్యేలపై ఉన్న అనర్హత ప్రొసీడింగ్స్‌పై నిర్ణయం తీసుకునేలా అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించాలని కూడా ఉద్ధవ్‌వర్గం కోరింది. షిండే వర్గం ఎమ్మెల్యేల అనర్హత అంశం పెండింగ్‌లో ఉండగానే, షిండే చేత సిఎంగా ప్రమాణం చేయించడానికి గత సంవత్సరం అప్పటిగవర్నర్ బిఎస్ కోశ్యారీముందుకు వచ్చారు.ఇది ఎంతవరకు సమంజసమో న్యాయనిపుణులే తేల్చాలి. గవర్నర్ చర్యే వివాదాస్పదమైనప్పుడు ఈలోగా ఇసి కూడా అటువంటి నిర్ణయమే తీసుకోవడంతో అది కూడా ఇప్పుడు వివాదాస్పదంగామారింది. సమస్య వచ్చిన ప్రతిసారి ఉద్ధవ్‌వర్గంవేసే ఎత్తుగడలు బలమై నవి కాకపోవడంవల్లనే పార్టీఆయన చేతిలోంచి జారి పోవడానికి ప్రధాన కారణమనిపిస్తుంది. సుప్రీం కోర్టు చివరికి ఏంతేల్చినా, ఈలోగా జరగవలసినపరిణామాలు జరిగిపోతున్నాయి. పార్లమెంటులోని శివసేన ఆఫీసు కూడా షిండే వర్గం చేతుల్లోకి వెళ్లిపోయింది. షిండేకు బిజెపి మద్దతు సడలితే అప్పుడుఎలాంటి పరిణామా లు సంభవిస్తాయోమరి! శివసేనపై తనకు వారసత్వం గావచ్చిన హక్కును నిలబెట్టుకోవడానికి ఉద్ధవ్‌ఎలాంటి వ్యూహాలు రూపొందిస్తారో చూడాలి. ఏదిఏమైనా శివసేన భవిష్యత్తు అగమ్యగోచరమే! అనిపిస్తుంది. ●

# ప్రపంచ బ్యాంకు వేదికపై తొలిభారతీయుడు!

అమెరికా

గన్ని మోహన్

ప్రపంచంలోని అత్యున్నతస్థాయి వ్యవస్థల్లో భారతీయులు లేదా భారత మూలాలున్న ప్రముఖులు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అగ్రరాజ్యం అమెరికా పాలనలో ఇపుడు భారతీయులు కీలకపాత్ర పోషిస్తున్నారు. గూగుల్ సుందర్‌పిచాయ్, మైక్రోసాఫ్ట్ సత్యనాదెళ్ల ఇలా చెప్పు కుంటూపోతే ప్రపంచదేశాల్లో ప్రముఖ స్థానాల్లో ఉన్న భారతీయుల సంఖ్య వందల్లోనే ఉంది. అమెరికాలో ప్రత్యేకించి డెమొక్రాట్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవాస భారతీయులకు పదవులు పెరిగాయి. సాక్షాత్తూ ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, రానున్న అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దిగుతున్న నిక్కీ హేలీ వంటి వారు భారతీయ మూలాలున్నవారే. ఇపుడు అత్యున్నత స్థాయి అంతర్జాతీయ ఆర్థిక సంస్థ ప్రపంచ బ్యాంకుకు ప్రస్తుతం పనిచేస్తున్న అధ్యక్షుడు డేవిడ్‌మల్పాస్ స్థానంలో ప్రవాసభారతీయుడినే అగ్రరాజ్యం ఎంపిక చేసింది. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడుగా మాస్టర్ కార్డ్ సిఇఒగా పనిచేసిన అజయ్‌పాల్‌సింగ్ బంగాను నామినేట్ చేస్తున్నట్లు బైడెన్ స్వయంగా ప్రకటించారు. హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేసిన బంగా అంచలంచెలుగా ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి మాస్టర్ కార్డ్ సిఇఒగా ఎదిగారు. పూణె స్వస్థలం అయినప్పటికీ బంగా తండ్రి హర్భజన్‌సింగ్ ఆర్మీలో లెఫ్టినెంట్ జనరల్ హోదాలో పనిచేసారు. పలుచోట్లకు బదిలీల కారణంగా బంగా కూడా విద్యాభ్యాసం ఆ విధంగానే కొనసాగించారు. ప్రపంచబ్యాంకులో అత్యధిక నిధుల వాటా ఉన్న అమెరికాకు ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ చేసే అధికారం ఉంది. అయితే ఈ పదవి నియామ కానికి ముందు డైరెక్టర్లబోర్డు ఆమోదించాల్సి ఉంది. మార్చి నెలాఖరు నాటికి బంగా నామినేషన్ అధికారికంగా వెలువడుతుందని అంచనా. ప్రపంచ బ్యాంకు పాలకవర్గ అధ్యక్షునిగా ఆర్థికరంగంలో అత్యంత అనుభవం ఉన్న బంగా తన శక్తి సామర్థ్యాలను నిరూపించుకునేందుకు ఇదొక వేదిక అవుతుందనే చెప్పాలి. జనరల్ అట్లాంటిక్ కంపెనీ వైస్‌ఛైర్మన్‌గా కొనసాగుతున్న బంగా మాస్టర్‌కార్డ్ సిఇఒగా ప్రపంచం దృష్టిలో పడ్డారు. ఐదేళ్ల క్రితమే భారతప్రభుత్వం ఆయన్ను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. మూడు దశాబ్దాలపాటు బహుళజాతి సంస్థలను నడిపించిన బంగాకు ఆర్థికరంగపరంగా విశేష అనుభవం ఉంది. నెస్లే, సిటీ గ్రూప్ వంటి అంతర్జాతీయ సంస్థలను నడిపించిన సామర్థ్యం ఉంది. ఈ నమ్మకంతోనే అమెరికా అధ్యక్షుడు స్వయంగా బైడెన్‌పేరును పరిగణనలోనికి తీసు కున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ మార్పుల అంశంతోసహా ప్రపంచం ముందున్న ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని అంతర్జాతీయ ఆర్థికసంస్థను బంగా ముందుకు నడిపించగలరన్న విశ్వాసం అమెరికా పాల



అజయ్‌పాల్‌సింగ్ బంగా

కుల్లో ఉంది. మాస్టర్‌కార్డు, జనరల్ అట్లాంటిక్ వంటి సంస్థల్లో పనిచేసిన బంగా వాతావరణ మార్పులను అధిగమించడం, హరిత పరివర్తనను శక్తివంతం చేయడంలో ప్రైవేటు మూలధనాన్ని సమీకరించేందుకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారని, ఇవే ప్రపంచ బ్యాంకులో రానున్న కాలంలో అతడి సామర్థ్యం నిరూపించగలవని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అలాగే ప్రపంచ బ్యాంకులో నామినీలుగా మహిళలను కూడా ప్రోత్సహించేందుకు ప్రస్తుత పాలకవర్గం కసరత్తులు చేస్తోంది. అమెరికా ఆర్థిక మంత్రి జన్నెట్ యల్లెన్ గతంలో ఆదేశ సెంట్రల్ బ్యాంకు ఫెడ్ రిజర్వు ఛైర్మన్‌గా కూడా వ్యవహరించారు. ఆమె సైతం బంగా నియామకాన్ని సమర్థించారు. అమెరికా పౌరుడైన బంగా తన వృత్తి నైపుణ్యంతో ఎదిగి నందున ప్రస్తుత సవాళ్లకు అనుగుణంగా పనిచేయగలరన్న నమ్మకం వ్యక్తం చేసారు. అయితే బ్యాంకు అధ్యక్షుడిగా ఎవరు ముందుకు వచ్చినా అల్పాదాయ దేశాల ఆర్థిక లక్ష్యాలను నెరవేర్చగలిగే వారయి ఉండాలని అల్ప, మధ్యాదాయ దేశాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పటికే ప్రపంచంలోని చాలా దేశాలు రుణభారంతో సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. ఈ జాబితాలో ముందు పాకిస్థాన్, శ్రీలంక వంటి దేశాలు ఎక్కువ ఉన్నాయి. ఈ దిశగా కొత్త అధ్యక్షుడు పని చేయాలని ఆదేశాలు నమ్మకంతో ఉన్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు పదవి నుంచి ముందే దిపోవడానికి కారణాలు కూడా ఆలోచింపచేసేవిగా ఉన్నాయి. వాతావరణ మార్పులను పరిష్కరించడం కోసం బ్యాంక్ వనరులకు సరైన దిశానిర్దేశం చేయలేకపో యారని ఆ రంగంలో ప్రస్తుత అధ్యక్షుడు డేవిడ్ మల్పాస్ నెమ్మదించారని వైట్‌హౌస్ భావించింది. శిలాజ ఇంధనాలు వాతా వరణ మార్పులపై ప్రభావం చూపిస్తున్నాయో లేదో కూడా తనకు తెలిదని డేవిడ్ మల్పాస్ చేసిన వ్యాఖ్యలు ఆయనకు ప్రతికూలంగా మారాయి. ఆయనను శ్వేతసౌధం బహిరంగంగానే మందలించింది. ఆపై డేవిడ్ మల్పాస్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు కూడా చెప్పారు. అదీ కాకుండా మల్పాస్ ను గత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నామినేట్ చేసారు. సహజంగానే రాజకీయ వ్యూహాల చట్రంలో ఇలాంటి ప్రముఖులకు ప్రతి కూలత ఎక్కువ ఎదురవుతుంది. లోటుపాట్లను ఎత్తిచూపి స్థానభ్రంశం చేసేందుకు ఇవే దోహదం చేస్తాయి. ఆదిశగానే ఇపుడు డేవిడ్ మల్పాస్ ఏడాదిన్నర పదవీకాలం ఉండగానే తాను దిగిపోతు న్నట్లు ప్రకటించారంటే శ్వేతసౌధం ఒత్తిడి లేకపో లేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో భారతీయులు ప్రకాశిస్తున్న విధంగానే ఇపుడు ప్రపంచ బ్యాంకును కూడా నడిపించే సామర్థ్యం ఒక ప్రవాస భారతీయుడికి లభించింద నడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# మానవ అంతరంగంలో అపశ్రుతులు- ఒక విశ్లేషణ

సుంకవల్లి సత్తిరాజు

ఎన్నో కోరికల చుట్టూ మానవ జీవితం అనునిత్యం పరిభ్రమిస్తున్నది. ఈ కోరికల సాధనలో కొంత మంది సఫలీకృతులై ఆనందంగా జీవించే అరుదైన అవకాశాలు కలగవచ్చు. అయితే ఎలాంటి ఆశలు లేకుండా ఇత రుల కోసమే తమ జీవితమన్నట్లు అలాంటి జీవితంలోనే ఆనం దాన్ని అన్వేషించుకుని బతికే వారెంతో మంది ఉన్నారు. ఎంతో మంది తమ జీవితాలను సమస్తం త్యాగం చేసి, తుదకు ఆర్థికం గాను, ఆరోగ్యపరంగాను కష్టాలు ఎదురైతే ఎవరి వద్దా ఆసరా దొరకక, భద్రత లేక, అప్పటివరకు ఎవరికోసమైతే తమ జీవితా లను పణంగా పెట్టి, సర్వసుఖాలను త్యజించారో, వారంతా తప్పించుకు తిరిగే ధోరణి కనబరిస్తే సలహాలతో సరిపెడితే అవసరం లేనది వదిలేస్తే, ఆ పరిస్థితుల్లో బాధిత హృదయాల్లో చెలరేగే మానసిక సంఘర్షణ ఒక్కసారి ఊహించుకోవాలి. ఆ పరిస్థితి ఎంత భయానకమైన క్రుంగుబాటుకు కారణమవుతుందో వర్ణింప నలవికాదు. జీవించడానికి ఎలాంటి ఆధారం లేక, ఒంటరితనం ఆవహించి, చివరికి తినడానికి తిండిపెట్టే వారే కరవైతే చేసిన త్యాగాలు, బరువైతే దిక్కుతోచని దైన్యస్థితిలో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులకు ఉచితసలహాలు, ఖాళీ కంచాలు కడుపు నింపగలవా?తమ త్యాగాలు అర్థం లేనివై, తమ తలరాత లు తిరగబడి, తామునెత్తికెక్కించుకున్న వారే గతం మరిచి నరకా నికి నిచ్చెనవేస్తుంటే, అలాంటి పరిస్థితులను తట్టుకోలేక, వారిలో చెలరేగిన మానసిక సంక్షోభం, సంఘర్షణ అల్లకల్లోల సాగరంలో చెలరేగిన బలమైన తుఫానులా మనసును ఆవహిస్తే కన్నీటి అలలు కకావికలం చేస్తుంటే, తట్టుకోలేక, ఏమాత్రం జీవించే మార్గం లేక, అనివార్యమైన పరిస్థితుల్లో తనువు చాలించే ఒక తీవ్రమైన మానసిక దౌర్బల్యం ఆత్మహత్య రూపంలో బహిర్గతం కావడం నడుస్తున్న చరిత్రలో జరుగుతున్న ఒక అవాంఛనీయ పరిణామం. నిరాశానిస్పృహలు నింగినంటిన తరుణంలో ఉచ్ఛ్వా స నిశ్వాసాలు కూడా బరువైన సమయంలో బలవంతంగా అంతిమ శ్వాస వదిలే అత్యంత మానసిక దుర్బలమైన స్థితి దాపురించి, ఊపిరి వదిలేయడానికి సాహసించడం వంటి అనేక సంఘటనలు నేటి సమాజంలో చూస్తున్నాం. ఎన్నో కారణాలు ఎంతోమంది జీవితాలను బలితీసుకుంటున్నాయి. సునాయాసంగా ఊపిరి తీసుకునే సంఘటనలు ఏర్పడుతున్నాయి.ఆర్థిక బాధలతో కొందరు, ఆకలి బాధలతో కొందరు అవమానభారంతో మరికొం దరు, ఆత్మాభిమానంతో ఇంకొందరు, వయోభారంతో, అనారోగ్య కారణాలతో మరికొందరు ఆత్మహత్యలవైపు మళ్లింపబడుతు న్నారు. ఎవరెన్ని ఉపన్యాసాలిచ్చినా కృత్రిమ కన్నీళ్లు కార్చినా, ఆత్మహత్యల పరంపర అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. భరింపశక్యం కాని మనో క్లేశాలు సంభ వించడం వలనో, జీవించడానికున్న అన్నిమార్గాలు మూతబడి, ఎలాంటి సహాయం అందని అత్యంత దయ నీయమైన పరిస్థితులు ఏర్పడడం వలనో, క్షణికావేశం వలనో అర్థాంతరంగా తుదిశ్వాస విడిచే తీవ్రమైన మాన సిక రుగ్మతను క్లుప్తంగా ఆత్మహత్య అని నిర్వచించ వచ్చు.ప్రతీ మనిషి జీవితంలో ఎన్నో సంఘటనలు జరు గుతుంటాయి. జీవితమంటే సుఖదుఃఖాల సమ్మేళనం. కష్టాలు కన్నీళ్లు, మన వెంటే నీడలా అనుసరిస్తాయి. ఆనందం, విషాదం అన్నీ మన శరీరంలో ప్రాణమున్నం తవరకే. మనమున్నంతవరకే ఈ ఆవేదనలు, ఆక్రందనలు. ప్రాణం పోయిన తర్వాత ఏంజరుగుతుందో ఎవరికీ అంతుబట్టని వింత రహస్యం. మనశరీర అవయవాలన్నీ సక్రమంగా పనిచేసి నంతవరకే మన వీరత్వం. ఒక్కసారి మన ఆరోగ్యం దెబ్బతిని, మంచానికి పరిమితమైన నాడు అప్పటి వరకు మనం అనుభవిం చిన భోగభాగ్యాలు కల మాదిరిగా కనుమరుగు కాక తప్పవు. బతికున్నంత కాలం ఈర్ష్యాద్వేషాలతో, ధనమదంతో, అహంకా రంతో ఆధిక్యతా భావజాలంతో విర్రవీగిన గొంతులన్నీ మూగబోక తప్పవు. చేసిన మోసాలకు,ఘోరాలకు, తప్పిదాలకు ప్రాయశ్చిత్తం చెల్లించక తప్పదు. ఆకాశ హర్మ్యాల్లో విహరించినా, పట్టుపరు పులపై పవళించినా, పూరి గుడిసెలో కటిక నేలపై పరుండినా, పంచభక్ష్య పరమాన్నాలు భుజించినా, నోట్లకట్టల మధ్య,బంగారు ఆభరణాల మధ్య ఆడంబరంగా, దర్పంగా జీవించినా చివరకు మిగిలేది శూన్యం. ఎలా పుట్టామో అలాగే కన్నుమూయక తప్పదు. బతికున్నంత వరకు మన సంపదను చూసి, కాకుల్లా మూగిన వారంతా శవం పక్కన క్షణమైనా నిలవజాలరు. అందుకే మన జీవితాన్ని గురించి అంతరంగ మథనం సాగాలి.



ఎందుకు జన్మించామో ఆ జన్మకు సార్థకత ఎలా సమకూరుతుం దో, ఒక్కసారి ఆలోచించుకోవాలి. విజ్ఞానం పెరిగింది. సౌకర్యాలు పెరిగాయి. విలాసవంతమైన జీవితం మానవ జీవితాలను మలుపు తిప్పింది. వైద్యసదుపాయాలు పెరిగాయి. సగటుమానవ ఆయుఃప్రమాణం పెరిగిందని భ్రమిస్తున్నాం. విలాసవంతమైన జీవితం గడుపుతున్నాం అనే భ్రమలో మనమున్నాం. కాని విలా సాలతో పాటుగా వికటించిన ఆరోగ్యం గురించి మరచిపోతు న్నాం. భోగాలు రోగాలను తెచ్చిపెడుతున్నాయి. రోగాలకు సగటు జీవుల జీవితాలు తలకిందులైపోతున్నాయి. విలాసవంత మైన జీవితం గడుపుతూ కరెన్సీ పాన్పులమీద శయనిస్తూ, అదే జీవితమని భ్రమించడం తాత్కాలికం. పలు రోగాలతో ప్రతినిత్యం చస్తూ బతుకుతూ, బతుకు జీవుడా అనుకుంటూ జీవశ్చవాల్లా బతుకీడ్చడం కంటే నరకం మరొకటుండదు. ప్రతినిత్యం బతుకు కోసం పోరాటమే.ఏదో సాధించాలని ఆరాటమే.తినడానికి తిండి లేక ఆకలితో అలమటించే జనం కొందరు. అన్నీ ఉన్నా తినలేని అసహాయ పరిస్థితుల్లో మరికొందరు. ఎన్నిపోరాటాలు చేసినా తలకిందులుగా తపస్సు చేసినా 50 ఏళ్లకంటే ఎక్కువగా ఆరో గ్యంగా జీవించలేని దుస్థితి ఏర్పడింది. అంతకంటే పైబడి జీవిం చినా, అనా రోగ్య పీడితులుగా కాలం వెళ్లబుచ్చాలి.ఆరోగ్యం కోసం ఎంత తపించినా కాలుష్య కారకాల మధ్య జీవించడం, కల్తీ పదార్థాలు భుజించడం వంటి పలు కారణాల వలన మానవ ఆయుః ప్రమాణం హారతి కర్పూరంలా హరించుకుపోతు న్నది. ఈ మాత్రం జీవితానికి ఇతరులను వేధిం చుకుతినడం ఎందుకు? పీడించుకుతిని, జీవించ డమెందుకు?గాలిలో దీపాల్లా ఎప్పుడు ఆరిపో తామో తెలియని భద్రత లేని బతుకుల కోసం ఇంతటి స్వార్థం ఎందుకు? డబ్బు సంపాదన పేరుతో ఇతరుల పొట్ట కొట్టడం దేనికి? అహంకారంతో విర్రవిగి, అసూయతో చెలరేగి ఇతరుల జీవితాలను శాసించి వారి స్వేచ్ఛను హరించి, మనోవేదనకు గురిచేసి, ఆత్మహత్యలవైపు పురిగొల్పడం దేనికి సంకేతం? మనిషిలో మానవత్వం నశించిపోవడం వల్ల, మంచి చెడుల మధ్య విచక్షణ గుర్తించకపోవడం వల్ల ఎన్నో జీవితాలు బలైపోతున్నాయి. సమాజంలో చోటు చేసుకుంటున్న పలు కార ణాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక,ఆరోగ్య సమస్యలు, ఇతరులు పెట్టే క్షోభ ఆత్మహత్యలకు దోహదం చేస్తున్నాయి. కొంత మంది ప్రేమల పేరుతో తీవ్రంగా వంచించబడి మనోవ్యాకులతకు గురవు తున్నారు. అమాయకులను ప్రేమపాశంలో బంధించి చల్లగా జారుకుంటూ, తప్పించుకునే వారిని చూస్తున్నాం. ఎన్నో ప్రేమ బంధాలు కృత్రిమ ప్రేమ బంధాలని తెలుసుకుని, మనసు విక లమై, తీరని ఆవేదనతో తల్లడిల్లిన హృదయాలకు నచ్చచెప్పుకునే స్థాయి దాటిపోయి, భరించలేని హృదయ భారంతో ఆత్మహత్య లకుపాల్పడుతున్న వారెందరో? ఆయువు తీరకుండానే అర్థాంత రంగా ఊపిరి తీసుకునే పరిస్థితులు ఎందుకు దాపురిస్తున్నాయి? మనిషికి మనిషి ఎందుకు బరువైపోతున్నాడు? మానవత్వం ఎందుకు కరవైపోతున్నది? ఆర్థిక సంబంధాలకు తప్ప మానవ సంబంధాలకు విలువ లేకుండాపోతున్నది. బతికున్నంత కాలం మనిషిని వేధించుకు తిని, అందులోనే పైశాచికానందంపొందుతూ విగత జీవిగా మారిన తర్వాత బతకడం చేతగాకపోయాడంటూ పోయిన వ్యక్తులపై కూడా రాళ్లేసే రాక్షసత్వం ప్రబలిపోయింది. ఆర్థికపరమైన వేధింపులు, మానసిక పరమైన ఒత్తిళ్లు, జీవించలేని దుర్భర పరిస్థితుల నేపథ్యంలో ఆత్మహత్యలకు ఒడిగట్టే అసహా యుల ఆవేదనలు వినాలి. ఆత్మహత్యలపై అన్ని కోణాల్లో కూలం కషమైన అధ్యయనం జరగాలి.అర్థవంతమైన జీవితాలను అర్థాంత రంగా ముగించాలని ఏ వ్యక్తి కోరుకోడు. బతుకు బరువై, భద్రత కరవై, జీవించడానికి కడవరకూ పోరాటం చేసే గత్యంతరం లేని పరిస్థితుల్లో తనువు చాలించాలని నిర్ణయించుకునే నిస్సహాయ వ్యక్తుల గురించి కూలంకుషంగా తెలుసుకోవాలి. వారి అంతరం గంలో చెలరేగిన అపశృతులను, అల్లకల్లోల పరిస్థితులను అర్థం చేసుకుని,అండగా నిలబడితే ఆత్మహత్యలను నివారించడం సాధ్య పడుతుంది. ఎలాంటి భద్రత, భరోసా కల్పించకుండా మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించడం వలన ప్రయోజనం శూన్యం. కాలే కడుపుకు అన్నంకావాలి కానీ ఉచిత సలహాల వలన కడుపు నిండదు. అలాగే బరువెక్కిన హృదయాలకు స్వాంతన కావాలి. ఆత్మహత్యలకు గల కారణాలపై కూలంకషంగా అధ్యయనం జర గాలి. ప్రాణం చాలావిలువైనది. అలాంటి ప్రాణాలను అతి సునా యాసంగా త్యజించడం దేనికి సంకేతం? ఇకనైనా మారాలి. ఇత రుల ప్రాణాలను ఆత్మహత్యల రూపంలో బలిగొంటున్న వారి నైజంమారాలి. మానవీయ కోణంలో ఆలోచించి ఆత్మహత్యల నిరోధానికి కుటుంబాలు, సమాజం, ప్రభుత్వాలు ధీటైన పరి ష్కార మార్గాలు అన్వేషించవలసిన అవసరం ఏర్పడింది. ●

# వణికిస్తున్న మరో వైరస్

## అడెనో వైరస్‌తో బెంగాల్‌లో ఆందోళన



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** కరోనా వైరస్ మహమ్మారినుంచి బయటపడుతున్నామని సంతోషించలోపే ప్రపంచాన్ని మరో వైరస్ చుట్టుముడుతోంది. అదికూడా భారత్‌లోనే వెలుగులోకి వస్తున్నదని చెపుతుంటే మరింత ఆందోళన కలుగుతోంది. కొద్దిరోజులుగా పశ్చిమబెంగాల్‌ను అడెనో వైరస్ టెన్షన్ పుట్టిస్తోంది. కొంతకాలంగా ఈవైరస్ బారిన పడిన చిన్నారులు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. అడెనోతో పెద్దలు కూడా అనారోగ్యం బారినపడు తున్నారు. ఇంచుమించు జనవరి నుంచి ఈకేసులు పెరుగుతున్నాయి. వీరిలో ఎక్కువగా జలుబు, జ్వరం, గొంతు నొప్పి, ఊపిరితిత్తుల సమస్యలతోపాటు న్యుమోనియా వంటి లక్షణాలున్నాయి. ఈ రోగులు దగ్గడం, తుమ్మడంతోపాటు ఒకరిని తాకడం వల్లకూడా మరొకిరిక సోకే ప్రమాదం ఉంది. అడెనోవైరస్‌ను అంత తేలికగా తీసుకోకూడదని చెపుతున్నారు. గుండెసంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు రోగనిరోధకశక్తి తక్కువ ఉన్నవాళ్లు శ్వాస సంబంధిత వ్యాధులున్నవారిపై ఈ వైరస్‌ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని చెపుతున్నారు. ఈ వైరస్‌సోకిన వారికి ఎలాంటిప్రత్యేక చికిత్సలులేవు. లక్షణాలను బట్టి వైద్యం చేస్తున్నారు. కొంతమంది పిల్లల్ని ఆసుపత్రుల్లోనే ఉంచి చికిత్సచేస్తున్నారు. మరికొందరికి ఆక్సిజన్‌కూడా ఏర్పాటుచేయాల్సివస్తోంది. స్వాబ్‌టెస్ట్‌ద్వారా ఈ వైరస్‌ను గుర్తిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే మేలని అంటున్నారు. ఈ వైరస్ వ్యాప్తినిముందు అత్యవసరంగా అరికట్టాలని చెపుతున్నారు.కరోనా మార్గదర్శకాల తరహాలోనే తరచూ చేతులను సబ్బునీళ్లతో కనీసం 20 సెకన్లపాటు శుభ్రంచేసుకోవాలి. మాస్కులు ధరించాలని, ముక్కునోరు కళ్లను పదేపదే తాకవద్దని షేక్‌హ్యాండ్ మానుకోవాలని చెపుతున్నారు. ఒక్క పశ్చిమబెంగాల్‌లోనే ఈకేసులు క్రమేపీ పెరుగుతున్నాయి.అడెనోవైరస్ లక్షణాలుంటే వైద్యుల్ని సంప్రదించాలని సూచిస్తున్నారు. చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. పెద్దవారికి కూడాసోకే అవకాశం ఉంది. కాబట్టి అప్రమత్తత అవసరం అంటున్నారు. అడెనోవైరస్ భయం పశ్చిమబెంగాల్ చట్టుపక్కల రాష్ట్రాలను వెంటాడుతోంది. ఒకరినుంచి మరొకిరిక సోకే ప్రమాదం ఉండటంతో అందరిలో టెన్షన్‌మొదలయింది.బెంగాల్‌లో ఇప్పటికే ఒకటిరెండు మరణాలు సంభవించాయి.అయితే ప్రభుత్వంనుంచి మాత్రం అధికారికంగా నిర్ధారణ కాలేదు.

# సిద్ధి జిల్లాలో ఘోర ప్రమాదం

## 15 మంది మృతి, 61 మందికి గాయాలు





**భోపాల్, ఫిబ్రవరి 25:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సిద్ధిజిల్లాలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో 15 మంది చనిపోయారు. వీరిలో ఎక్కువమంది కోల్ గిరిజనులు కావడం గమనార్హం. కోల్‌మహాకుంభ్‌మేళాను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సాత్నా జిల్లాలో ప్రారంభించారు. చుర్హాత్ రేవా హైవేపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అదుపు తప్పిన ఒక ట్రక్కు మూడు బస్సులను ఢీకొనడంతో ఈప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా. ఈ మూడు బస్సుల్లోను సిద్ధి, సింగ్రౌలి జిల్లాలకు చెందిన గిరిజనులే మహాకుంభ్‌లో పాల్గొనేందుకు వెళుతున్నారు. ఈ మూడు బస్సులను ఒక టర్నింగ్ పాయింట్‌కు అతిసమీపంలో పార్కుచేసి ఉంచారు. మోహానియా టన్నెల్‌కు సమీపంలో ఉన్న టర్నింగ్ పాయింట్‌వద్ద నిలిపి ఉన్న ఈ బస్సులను ట్రక్కు అదుపు తప్పి ఢీకొన్నది. ఎనిమిది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరో ఏడుగురు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుసైడు షాపులనుంచి తినుబండారాలు కొనుగోలు చేసుకునేవారు ఎక్కువగా మృతిచెందినట్లు తేలింది. మొత్తంగా చూస్తే 15 మంది చనిపోయారు. 61 మంది తీవ్రంగా గాయపడినట్లు తేలింది. వీరిని రేవా, సిద్ధి జిల్లా ఆసుపత్రుల్లో చేర్చారు. సాత్నా జిల్లాలోనే ఉన్న శివరాజ్‌సింగ్ చౌహాన్ కేంద్రహోంమంత్రి అమిత్‌షాలు వెంటనే స్పాట్‌కు తరలివెళ్లారు. బిజెపి అధ్యక్షుడు విడిశర్మ, ఇతరులు కూడా ఆప్రాంతానికి తరలివెళ్లారు. మృతులు కుటుంబాలకు ఒక్కొక్కరికి పదిలక్షల పరిహారం ప్రకటించారు. తీవ్ర గాయాలపాలయినవారికి రెండు లక్షల రూపాయలు, స్వల్పగాయాలయిన వారికి లక్షరూపాయలు పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని, వారి విద్యార్హతల ఆధారంగా ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ పథకాల పరిధిలో ఉచిత పక్కాగృహాన్ని మంజూరు చేస్తామన్నారు. ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని, రోడ్ల పరిస్థితులను అధ్వాన్నంగా మార్చిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.

మృతుల కుటుంబాలకు 50 లక్షలు పరిహారం ఇవ్వాలని, తీవ్రంగా గాయపడిన వారికి 25 లక్షలు, స్వల్పగాయా లయిన వారికి పదిలక్షలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు.

### అమెరికాలో తుపాకీతో కాల్చుకుని

# బిలియనీర్ ఆత్మహత్య!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడుల సంస్థ లీ ఈక్విటీ అధినేత, బిలియనీర్ థామస్ లీ (78) ఆత్మహత్య చేసుకున్నారు. తన ఆఫీసులోనే తుపాకీతో కాల్చుకుని ఆయన చనిపోయినట్లు న్యూయార్క్ పోస్ట్ కథనం వెల్లడించింది. ఆయన ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియ రాలేదు. అమెరికా కాలమానం ప్రకారం, గురువారం ఉదయం మన్‌హట్టన్‌లోని తన కార్యాలయానికి వచ్చిన థామస్ లీ చాలా సేపటి వరకు గది నుంచి బయ టకు రాలేదు. దీంతో ఆయన వ్యక్తిగత సిబ్బంది లోపలికి వెళ్లి చూడగా లీ బాత్‌రూమ్‌లో రక్తపు మడుగులో కనిపించారు. దీంతో వెంటనే ఆమె 911కు కాల్ చేసింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకునేలోపే ఆయన మరణించారు. ఆయన తలకు బుల్లెట్ గాయమైంది. లీ తనను తాను కాల్చుకుని మరణించి ఉంటారని పోలీసులు వెల్లడించినట్లు అమెరికా మీడియా కథనాలు తెలిపాయి. ఆయన మరణంపై కుటుంబసభ్యులు ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే అందులో మృతికి గల కారణాలను వారు పేర్కొనలేదు. 78ఏళ్ల లీ అమెరికాలో ప్రముఖఇన్వెస్టర్, ఫైనాన్షియర్.ప్రైవేట్‌ఈక్విటీ మార్కెట్, పెట్టుబడి వ్యాపారాలకు ఆయనను మార్గదర్శకుడిగా భావిస్తారు. 1974లో థామస్ హెచ్ లీ పార్ట్‌నర్స్ పేరుతో ఓసంస్థ స్థాపించారు. ఆ తర్వాత 2006లో లీ ఈక్విటీని ప్రారంభించారు. దాదాపు 5 దశాబ్దాలుగా వందలాది సంస్థల్లో ఆయన 15 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టారు. వ్యాపారవేత్తగానే కాకుండా, దాతగా ఆయనకు మంచి పేరుంది. లింకన్ సెంటర్, మ్యూజియం ఆఫ్‌మోడర్న్ ఆర్ట్, బ్రాండీస్ యూనివర్సిటీ,హార్వర్డ్ యూనివర్సిటీ, మ్యూజియం ఆఫ్ జెవిష్ హెరిటేజ్‌వంటి సంస్థల్లో ఆయన ట్రస్టీహోదాలో బోర్డు సభ్యుడిగా వ్యవహరించారు.

## ట్రంప్‌ను అంతమొందిస్తాం: ఇరాన్ తీవ్ర హెచ్చరిక



**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికా, పశ్చిమ దేశాల ఆంక్షలతో సతమతమవుతున్న ఇరాన్ ఆయుధ సంపత్తిని పెంచుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ క్రమం లోనే తాజాగా ఓ క్రూజ్ క్షిపణిని అభివృద్ధి చేసింది. ఈ సందర్భంగా ఆ దేశ రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఒకరు మాట్లాడుతూ తమ టాప్ కమాండర్‌ను చంపినందుకు అగ్రరాజ్యంపై ప్రతీకారం తీర్చుకుంటామని అన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను అంతమొందిస్తామంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు. 1,650 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించే క్రూజ్ క్షిపణిని ఇరాన్ అభివృద్ధి చేసిందని రెవల్యూషనరీ గార్డ్స్ ఏరోస్పేస్ ఫోర్స్ అధినేత అమిరాలి హాజీజాదే వెల్లడించారు. ఈ సందర్భంగా ఇరాన్ అధికారిక టీవీ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన అమెరికాపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2020లో బాగ్దాద్‌లో అమెరికా జరిపిన డ్రోన్ దాడిలో ఇరాన్ మిలిటరీ కమాండర్ ఖాసీమ్ సులేమానీ మరణించారు. దానికి ప్రతీకారంగా ఇరాక్‌లోని అమెరికా దళాలపై మాఇలాలు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించాం. అయితే అమా యక సైనికులను చంపాలన్నది మా ఉద్దేశంకాదు. మా లక్ష్యం ట్రంప్. ఆయనను అంతమొందించేందుకు ఎదురుచూస్తున్నాం. సులేమానీ హత్యకు ఆదేశాలు జారీచేసిన మైక్ పాంపియో, ఆ దేశమిలిటరీ కమాండర్లు కూడా ప్రాణాలతో ఉండ కూడదు అని హాజీజాదే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సులేమానీ మరణం తర్వాత అమెరికా, ఇరాన్‌మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్న విషయం విదితమే. అగ్రరాజ్యంపై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ పదేపదే హెచ్చరిస్తూనే ఉంది. ఈ క్రమంలోనే రష్యాతో మిత్రబంధాన్ని పెంచుకుంటున్న ఇరాన్, మాస్కోకు డ్రోన్లనుకూడా సరఫరా చేసింది.ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా ఆ డ్రోన్లనుఉపయోగించడంపై అమెరికా సహా పశ్చిమదేశాలు ఆందోళనవ్యక్తం చేశాయి.

## భారత గగనతలంపైనా గతేడాది ఓ బెలూన్..

### అది నిఘా బెలూనా.? కాదా..?

### తేల్చలేకపోయామన్న రక్షణవర్గాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** భారత గగనతలంపైనా అనుమానాస్పద బెలూన్ ఒకటి యేడాది క్రితం కనిపించిన ఉదంతాన్ని రక్షణవర్గాలు గుర్తు చేశాయి. అయితే, అది నిఘా బెలూన్‌గా ఆ సమయంలో భావించలేదని ఆ వర్గాలు పేర్కొన్నాయి. అప్పట్లో దానిని వాతావరణ పరిశీలన కోసం పొరుగు దేశం ఏదైనా వదిలితే దారి తప్పి వచ్చినట్లుగా భావించామని ఆ వర్గాలు తెలిపాయి. అంతేగాక ఆ బెలూన్ చైనా నుంచి వచ్చిందా లేదా మయన్మార్ నుంచి వచ్చిందా స్పష్టంగా చెప్పలేమన్నారు. తాజా పరిణామాల్లో అమెరికా గగనతలంపై చైనా నిఘా బెలూన్ల వ్యవహారం వెలుగు చూడటం, వాటిలో కొన్నింటిని అమెరికా రక్షణశాఖ కూల్చి వేయడంతో భారత రక్షణశాఖ అలర్టయింది. గతేడాది భారత్‌లోని అండమాన్,నికోబార్ దీవులపై ఆకాశంలో ఓ పెద్ద బెలూన్‌లాంటి వస్తువును స్థానికులతోపాటు రక్షణశాఖ అధికారులు గుర్తించారు. అది భారత్‌లోని పలు రాడార్ వ్యవస్థలను తప్పించుకొని వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే, ఆ సమయంలో అది ఎక్కడి నుంచి వచ్చింది..? దానిని ఏ ఉద్దేశంతో ప్రయోగించారు..? కూల్చేయాల్నా..? వద్దా..? అనేది నిర్ణయించేలోపే అది సముద్ర గగనతలంలోకి వెళ్లిపోయిందని అధికారులు పేర్కొన్నారు. ముమ్ముందు అలాంటి బెలూన్లు కనిపిస్తే..వాటిని వెంటనే పసిగట్టి..అవి నిఘా బెలూన్లా..? కాదా..? అనేది వేగంగా గుర్తించి చర్యలు తీసుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోనున్నట్లు రక్షణవర్గాలు తెలిపాయి. వాటిని కూల్చేందుకు అమెరికా మాదిరిగా ఖరీదైన సైడ్‌విండర్ క్షిపణులు కాకుండా..యుద్ధ విమానాలు లేదా భారీ మెషిన్ గన్‌లు అమర్చిన రవాణా విమానాలను వినియోగించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రక్షణవర్గాలు తెలిపాయి.

# కోర్టుల్లో పెండింగ్ కేసులపై కిరెణ్ రిజిజు ఆందోళన

## అది జడ్జీల తప్పుకాదు, వ్యవస్థలోనే లోపమని వ్యాఖ్య



**ఉదయ్‌పూర్, ఫిబ్రవరి 25:** దేశంలోని కోర్టుల్లో భారీగా పేరుకుపోయిన పెండింగ్ కేసులపై కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెణ్‌రిజీజు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో న్యాయమూర్తుల తప్పేమీ లేదని, వ్యవస్థలోనే లోపాలున్నాయని ఆయన అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఉదయ్‌పూర్‌లోని మోహన్‌లాల్ సుఖాడియా యూనివర్సిటీలో శనివారం ' సస్టెయినెబుల్ డెవలప్‌మెంట్ ఇన్ ఇండియా: ఎవల్యూషన్ అండ్ లీగల్ పర్‌స్పెక్టివ్‌' అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో రిజీజు ప్రసంగించారు.

' దేశంలో పెండింగ్ కేసులు 4.90 కోట్లు దాటాయి. ఈ స్థాయిలో పెండింగ్ కేసులుండటం దేశానికీ, సమాజానికీ ఏమాత్రం మంచిది కాదు. న్యాయమూర్తుల పరిస్థితి కూడా ఏమంత బాగాలేదు. రోజుకు ఒక్కో న్యాయమూర్తి 50..60 కేసులు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. పాత కేసులు పరిష్కరిస్తున్నప్పటికీ..కొత్త కేసులు రెట్టింపు సంఖ్యలో వస్తున్నాయి' అని ఆయన పేర్కొన్నారు.' కోర్టుల్లో పెండింగ్ కేసులు ఈస్థాయిలో ఎందుకు పెరుగుతున్నాయని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి న్యాయమూర్తులు ఎంత కష్టపడ్తారో వారికి తెలియదు. ఇందుకు జడ్జిలను నిందించకూడదు. వ్యవస్థలోనే లోపాలున్నాయి. పెండింగ్ కేసులు తగ్గాలంటే దేశవ్యాప్తంగా న్యాయస్థానాల్లో సాంకేతికతను విరివిగా వాడాల్సి ఉంది. హైకోర్టులు, దిగువ కోర్టులు, ట్రిబ్యునళ్లలో సాంకేతికతను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటికే కొన్ని హైకోర్టులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసుల విచారణ చేపడుతున్నాయి. ఇది శుభ పరిణామమ్మ అని రిజీజు అన్నారు. పెండింగ్ కేసుల కొండను తగ్గించడానికి సాంకేతికతను వాడటం అతిపెద్ద ఆయుధమని ఆయన అన్నారు. న్యాయ వ్యవస్థను కాగితరహితంగా మార్చడమూ..ఇందులో భాగమని ఆయన పేర్కొన్నారు. పర్యావరణపరంగానూ ఇది మేలు చేస్తుందన్నారు. గ్రీన్ ఎనర్జీ విషయంలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉన్నదన్నారు.

# బర్డ్‌ఫ్లూతో 11 యేళ్ల బాలిక మృతి

### అప్రమత్తంగా ఉండాలని

### డబ్ల్యూహెచ్‌ఓ హెచ్చరిక




**పారిస్, ఫిబ్రవరి 25:** హెచ్‌5ఎన్‌1 బర్డ్‌ఫ్లూ వైరస్ మరోసారి కలకలం సృష్టిస్తోంది. కంబోడియాకు చెందిన 11 యేళ్ల బాలిక ఈ వైరస్‌తో ప్రాణాలు కోల్పోవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తమైంది. అన్ని దేశాలు బర్డ్‌ఫ్లూ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. జ్వరం, దగ్గు, గొంతునొప్పి లక్షణాలతో ఈ బాలిక ఫిబ్రవరి 16న తీవ్ర అనారోగ్యానికి గురైంది. పరీక్షలు నిర్వహించగా బర్డ్‌ఫ్లూ ఉన్నట్లు తేలింది. అయితే ఆ అమ్మాయి మృతి చెందింది. అనంతరం బాలిక తండ్రి సహా ఆమెతో సన్నిహితంగా మెగిలిన 12 మంది నమూనాలను అధికారులు సేకరించారు. తండ్రికి కూడా పాజిటివ్‌గా ఉన్నట్లు తేలింది. అయితే అతని లో ఎలాంటి లక్షణాలు లేవు. మిగతావారి నమూనాల ఫలితాలు ఇంకా రావాల్సి ఉంది. వీరి పరిస్థితిపై కంబోడియా అధికారులతో ప్రపంచ ఆరోగ్య సంస్థ తరచూ సంప్రదింపులు జరుపుతోంది. కోళ్లు, ఇతర పక్షుల్లో మాత్రమే కనిపించే బర్డ్‌ఫ్లూ వైరస్ మనుషులకు అత్యంత అరుదుగా సోకుతుంది. ఈ వైరస్ సోకిన పక్షులతో మనుషులకు డైరెక్ట్ కాంటాక్ట్ ఉంటేనే అది సోకే అవకాశముంది. అయితే బాలికకు, ఆమె తండ్రికి బర్డ్‌ఫ్లూ ఎలా సోకిందనే విష యంపై అధి కారులు ఆరా తీస్తున్నారు. వీరిద్దరు కోళ్లు, పక్షులతో సన్నిహితంగా మెలిగారా అనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే బాలిక నుంచే ఆమె తండ్రికి వైరస్ సోకిందా? అనే విషయంపై ఇప్పుడే ఎలాంటి అంచనాకు రాలేమని అధికారులు పేర్కొన్నారు. పక్షుల్లో బర్డ్‌ఫ్లూ వైరస్ కేసులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయని, కొందరు మానవులకు కూడా ఈ వైరస్ వ్యాపిస్తోందని డబ్ల్యూహెచ్‌ఓ చెప్పింది.

# అఖిలేష్‌పై అసెంబ్లీలో సిఎం యోగి ఫైర్



**లక్నో, ఫిబ్రవరి 25:** అసెంబ్లీలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాది చీఫ్ అఃలేష్‌యాదవ్ మధ్య మాటల యుద్ధం నడిచింది. ఓ హత్యకేసులో సాక్షిగా ఉన్న వ్యక్తిని బహిరంగంగా చంపడంపై సభలో వీరిద్దరిమధ్య మాటల తూటాలుపేలాయి. ఈ సందర్భంగా సీఎం యోగి మాఫియాను వదిలిపెట్టే ప్రసక్తేలేదంటూ సంచలన వ్యాఖ్యలు చేసారు. రాజుపాల్ హత్యకేసులోప్రధాన సాక్షి అయిన ఉమేష్‌పాల్ దారుణ హత్యకు గురయ్యాడు. తన నివాసంలో ఉండగానే కొందరు గుర్తు తెలీని వ్యక్తులు పెట్రోలు బాంబులతో దాడిచేసి కాల్పులుజరపడంతో ఆయన మృతిచెందారు. అయితే యుపి అసెంబ్లీ సమా వేశాల్లో భాగంగా ఈ దారుణఘటనపై యోగి సర్కార్‌పై మాజీ సిఎం అఃలేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తంచేసాడు. ఈ ఘటనలోయుపి ప్రభుత్వం పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారని సభలో ఫైర్ అయ్యారు. ఉమేష్ హత్యలో గ్యాంగ్ వార్ వంటిపరిస్థితి కనిపించదన్నారు. ఈ క్రమంలోనే అఃలేష్‌కు సిఎం యోగి కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ బాధితుల కుటుంబం ఆరోపించిన అతిక్ అహ్మద్ సమాజ్‌వాది పార్టీకి చెందిన వ్యక్తి. చమాజీ ఎంపి అన్నారు. మీరు నేరస్తులకు మద్ద తిస్తున్నారు. వారికి పూలమాలలువేసి స్వాగతిస్తున్నారు. తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలగురించి నాటకాలు ఆడుతున్నారంటూ ఘాటుగా స్పందించారు. మాఫియాలో అతిక్ అహ్మద్‌కూడా భాగమేనని ఇలాంటి చర్యలు అసలు సహించబోమన్నారు. మాఫియాను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మాఫియాకు గాడ్‌పాదర్ అఃలేష్‌యాదవ్ అంటూ ఆయనవైపు వేలుచూపిస్తూ యోగి వ్యాఖ్యలు చేసారు. దీనితోసభలో గందరగోళం నెలకొంది. అఃలేష్ సైతం నేరస్తులు మీవాళ్లే అంటూ ఎదురుదాడికి దిగారు. రామరాజ్యంలోపోలీసులు పూర్తిగా విఫలఅం అయ్యారని ఆరోపించారు. పట్టపగలే కాల్పులు జరుగుతున్నాయని, బాంబులు విసురుతున్నారని సాక్షిని చంపారని పోలీసులు ఏంచేస్తున్నట్లని ప్రశ్నించారు. డబుల్ ఇంజన్లు ఎక్కడున్నాయి. ఇది సినిమా షూటింగా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. 2015లో రాజుపాల్ హత్య జరిగింది. రాజుపాల్ అలహాబాద్ పశ్చిమ నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. విజయం సాధించిన కొద్దినెలల్లోనే ఈ దారుణం జరిగింది. ఇక ఎన్నికల్లో మాజీ ఎంపి అతిక్ అహ్మద్ సోదరుడు ఖలీద్ అజీంను రాజుపాల్ ఓడించాడు. మరోవైపు ఈ కేసులో అతిక్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అష్రఫ్‌లు నిందితులుగా ఉన్నారు.

# థాకరేతో కేజ్రీవాల్ భేటీ

### ముంబయి రాజకీయాల్లో వేడి



**ముంబయి, ఫిబ్రవరి 25:** ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ మహా రాష్ట్రలో శివసేన బాలాసాహెబ్‌ఠాక్రే అధినేత ఉద్ధవ్ థాక్రేను కలిసారు. ముంబయిలోని బాంద్రాలో ఉద్ధవ్ నివాసంలో జరిగిన ఈ సమా వేశంలో పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ఎంపిలు రాఘవ్ ఛద్దా, సంజయ్‌రౌత్‌లు కూడా పాల్గొన్నారు. కేజ్రీవాల్‌కు ఉద్ధవ్ ఆయన తనయుడు ఆదిత్యథాక్రే, భగ వంత్ మాన్‌లను స్వయంగా స్వాగతం పలికారు. తమ ఆహ్వానాన్ని మన్నించి మాతోశ్రీకి వచ్చినందుకు ట్వీట్టర్‌లో ఆదిత్య ధన్యవా దాలు తెలిపారు. ఉద్ధవ్ మాట్లాడుతూ దేశాన్ని బలోపేతంచేసే మార్గాలపై నేతలంతా చర్చించినట్లు తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లోఅనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. మోడీ నేతృత్వంలోని బిజెపి అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు విపక్షాలన్నీ ఐక్యంగా పోరాటంచేయాలనినిర్ణయించుకున్నట్లు తెలిపారు. మూడేళ్లుగదా ఉద్ధవ్‌ను కలవాలనుకుంటున్నా కోవిడ్ ఇతర కారణాలవల్ల కలవలేకపోయానని కేజ్రీవాల్ తెలిపారు. శివసేన పార్టీపేరు, గుర్తును మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే వర్గం లాక్కున్నదని విమర్శించారు. థాకరేకు మద్దతిస్తూ భవిష్య త్తులోజరిగే ఎన్నికల్లో ఉద్ధవ్ గెలుస్తారని ధీమాప్రకటించారు. హటాత్తుగా థాకరేతో కేజ్రీవాల్ భేటీకావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది బృహన్‌ముంబయి మున్సిపల్‌కార్పొరేషన్ ఎన్నికలు జరగను న్నాయి. ఢిల్లీమున్సిపల్‌ఎన్నికల్లో గెలిచి జోష్‌లో ఉన్న ఆప్‌బిఎంసి ఎన్నికలపై సైతం దృష్టిపెట్టే యోచనలో ఉంది. అంతేకాకుండా ఈ ఎన్నికల్లో ఆప్ ఉద్ధవ్‌శివ్‌సేన రెండూకలిసి పోటీచేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి స్పష్టతమాత్రం రాలేదు. ఇదేవిషయమై కేజ్రీవాల్ వివరణను కూడా దాటవేసారు. ఎన్నికలొస్తే మీకే తెలుస్తుందన్నారు.

## కూచ్‌బెహార్‌లో కేంద్ర మంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి



**కోల్‌కత్తా, ఫిబ్రవరి 25:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిసిత్‌ప్రామాణిక్‌కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగింది. బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌కువెళుతుండగా ఈ రాళ్లు రువ్విన సంఘటన చోటుచేసుకోవడంతో పోలీసులు జోక్యంచేసుకుని అల్లరి మూకలను చెదరగొట్టారు. మంత్రి ప్రమాణిక్ మాట్లాడుతూ తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులే ఈచర్యలకు పాల్పడినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి వాహనానికి ఉన్న విండ్‌షీల్డ్ మొత్తం ఈ రాళ్లదాడిలో దెబ్బతిన్నది. గుంపులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్‌గ్యాస్‌నుప్రయోగించారు. కూచ్‌బెహార్‌నుంచే కేంద్రమంత్రి ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర మంత్రి అయిన తనకే రక్షణ కరువయితే ఇక సామాన్యప్రజల సంగతేమిటని ఈ సందర్భంగా ఆయన మమతా బెనర్జీపై ధ్వజమెత్తారుర. బెంగాల్‌లోకొనసాగుతున్న ప్రజాస్వా మ్యం ఎలా ఉందే ఈ సంఘటన రుజువు చేస్తోందని ఆయన విమర్శించారు. స్థానిక బిజెపి కార్యాలయానికి వెళుతున్న సమయంలోనే ఆయన కాన్వాయ్‌పై ఈ దాడిజరిగింది. ఒక గిరిజనుడి మృతిపట్ల స్థానికులు కేంద్రమంత్రిపై ఆగ్రహంతో ఉన్నారని, బిఎస్‌ఎఫ్‌దళాలు ఈ ఘాతుకానికి పాల్పడ్డాయి. హోంశాఖపరిధిలోనే బిఎస్‌ఎఫ్ పనిచేస్తున్న సంగతి తెలిసిందే. టిఎంసి ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ గిరిజనుడి హత్యలోప్రజల ఆందోళనను ప్రామాణిక్ అణిచివేస్తున్నారని, వాస్తవాలను బయటికి రానీయడంలేదని ఆరోపించారు. ఈసంఘటనపై ప్రామాణిక్‌కు వ్యతిరేకంగా నిరసనప్రదర్శనలు చేయనున్నట్లుకూడా ప్రకటించింది. టిఎంసి నేత ఉదయన్‌గుహ్ మాట్లాడుతూ ఈప్రాంతానికి ప్రామాణిక్ వచ్చినపుడల్లా నల్లజెండాలు ప్రదర్శిస్తామని ప్రకటించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 180, మృతులు జీరో

## దేశంలో మొత్తం బాధితులు 4,46,85,799

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 180 కేసులు నమోద య్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,799కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,945 మందికోలుకోగా 2090 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,764కుచేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,516కి చేరగా,79,88,953 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,570కి చేరింది. అందులో 67,57,713మంది కోలుకున్నారు. 71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,616చేరింది.అందులో 40,33,073మంది కోలుకున్నారు.40,311 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,826కి చేరింది. అందులో 35,56,709 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రపంచదేశాలను వీడని మహమ్మారి

## 67.95 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు, 67.97 లక్షలకు చేరిన మృతులు



**జెనీవా, ఫిబ్రవరి 25:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. శనివారం నాటికి ప్రపంచంలో మొత్తం 67.95 కోట్లమందికిపైగా వైరస్‌బారినపడి 67.97 లక్షలమంది చనిపోయారు. మరో 40,558 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.61 కోట్లమందికి కరోనాసోకి 20.16 లక్షలమంది చనిపోయారు. మరో 6468 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.88 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.09 లక్షలమంది చనిపోయారు. మరో 7754 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.42 కోట్లకుపైగా బాధితులుంటేవారిలో 15.36 లక్షలమందిచనిపోయారు. మరో 15,530 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.80 కోట్లకుపైగా నమోదుకాగా 13.50 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.62కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.10 లక్షలమంది చనిపోయారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికికరోనాసోకి 2,58,576 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,58,077 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరా డుతు న్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 26,076 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లవరకూ నమోదుకాగా మరో 1,34,831 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు వెళ్లాయి.

# 20 లక్షల వాహనాలు తుక్కులోకి!

**భువనేశ్వర్, ఫిబ్రవరి 25:** రోడ్లపై రవాణాకు పట్టు కోల్పోయి, 15 యేళ్లపైబడిన 20 లక్షలకుపైగా వాహనాలను రద్దు చేయనున్నారు. ఒడిశా రాష్ట్ర వాణిజ్య, రవాణా శాఖ మంత్రి టుకుని సాహు అసెంబ్లీలో ఈ విషయాన్ని వెల్లడించారు. రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ పాలసీ-2022 ప్రకారం, వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి 20 లక్షలకుపైగా వాహనాలను దశల వారీగా రోడ్ల నుంచి తొలగిస్తామన్నారు. 15 యేళ్లకుపైగా రవాణాలో ఉపయోగిస్తూ పట్టు కోల్పోయిన 20,39,500 వాహనాలను గుర్తించామన్నారు. రద్దు చేయనున్న వాహనాల్లో 12,99,351 ద్విచక్ర వాహనాలు ఉన్నాయని తెలిపారు. దీనికి సంబంధించి స్క్రాపింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. డొక్కు వాహనాలు రద్దు చేయడంతో వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం స్క్రాపింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు.



# దేశంలోనే ఉన్నతమైన పాఠశాలగా తిరుమల ఎస్వీ హైస్కూల్ అభివృద్ధి

## సింఘానియా ఎడ్యుకేషన్‌ట్రస్ట్‌తో ఒప్పందం

**తిరుమల,ఫిబ్రవరి 25(ప్రభాతవార్తప్రతినిధి:** విద్యా ప్రమాణాలు పెరిగి భారతదేశంలోని ఉన్నతమైన పాఠశాలగా, తిరుమలలోని టిటిడి ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఎస్వీ ఉన్నతపాఠశాల అభివృద్ధి చెందుతుందని టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. డిజిటల్ లెర్నింగ్, బోధనా పద్ధతులు, విశ్లేషణా సామర్థ్యం తదితర అంశాల్లో ఉపాధ్యాయులకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యానాణ్యతను మెరుగుపరచవచ్చన్నారు. తిరుమలలోని ఎస్వీఉన్నతపాఠశాలను సిం ఘానియా ఎడ్యుకేషన్ ట్రస్ట్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. శనివారం సాయంత్రం తిరుమలలోని టిటిడి ఇఒ బంగ్లాలో సింఘానియా ఎడ్యుకేషన్ ట్రస్ట్ గౌరవ కార్యదర్శి అరుణ్‌మహేష్ అగర్వాల్‌తోబాటు సింఘానియా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ రేవతిశ్రీనివాసన్, టిటిడి డిఇఒ భాస్కర్‌రెడ్డి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందించేందుకు తమవంతు కృషి చేస్తామని సింఘానియా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. లక్షమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే రేమాండ్ గ్రూప్ సిఎండి గౌతమ్ సింఘానియా జీవిత ఆశయమని, ఇందులో భాగంగా టిటిడితో ఒప్పందం కుదుర్చుకోవడాన్ని గొప్ప అవకాశంగా భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, విద్యావిభాగం ఎఇఒఈశ్వరయ్య, సీనియర్ అసిస్టెంట్ మమత పాల్గొన్నారు.

# మహిళలు,యువతులపై దాడులు పెరిగిపోతున్నాయి

## దిక్కూమొక్కూలేని దిశచట్టానికి పోలీసుస్టేషన్‌లా! తిరుపతి యువగళం పాదయాత్రలో లోకేష్ విమర్శ

**తిరుపతి, ఫిబ్రవరి 25(ప్రభాతవార్తప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనలో మహిళలు, యువతులపై దాడులు, హింస పెరిగిపోతున్నాయని టిడిపి యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దిశ చట్టం అమలుచేస్తున్నామని చెబుతున్న జగన్ దిక్కూమొక్కూలేని చట్టానికి మళ్ళీ పోలీసుస్టేషన్‌లంటూ టిడిపి లోకేష్ ఎద్దేవాచేశారు. యువగళంపాదయాత్రలో భాగంగా శనివారం సాయంత్రంరేణిగుంటరోడ్డులోని శిబిరం వద్ద నుంచి ప్రారంభమైన పాదయాత్ర రామానుజకూడలి, ఆర్టీసి బస్టాండ్ ,అంబేద్కర్‌విగ్రహం మీదుగా గాంధీవిగ్రహం సమీపంలోని దిశ పోలీసుస్టేషన్ వద్దకు చేరుకుంది. ఇక్కడ లోకేష్ యువతీయువకులనుద్దేశించి ప్రసంగించారు. రైల్వేస్టేషన్ ప్రాంతం కావడంతో జనంతో కిక్కిరిసింది. పాదయాత్రలో ప్రజల సమస్యలు చూస్తున్నాను, వింటున్నాను. జగన్‌రెడ్డి జనాలకు చేసిన మోసాలు ప్రతిచోటా సాక్ష్యాలుగా కనిపిస్తున్నాయన్నారు. దిశ లేని చట్టంతో పోలీసుస్టేషన్‌లు ఏర్పాటు చేశారని, మహిళలపై దాడులు జరుగుతున్నా,పాల్పడినా 21రోజుల్లో నిందితుల్ని శిక్షించే దిశ చట్టాన్ని తెచ్చామని సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో వందలాదిమంది యువతులు, మహిళలు మృగాళ్ళ దురాగతాలకు బలయ్యారని పేర్కొన్నారు. జాతీయ క్రైమ్ రికార్డ్సు మేరకు రాష్ట్రంలో ప్రతి 45నిమిషాలకు ఒక మహిళపై దాడి జరుగుతోందన్నారు. జగన్ పాలనలో సుమారు 2500మందికిపైగా మహిళలపై అఘాయిత్యాలు జరిగాయని, మహిళలపై దాడులు, వేధింపులు పోలీసులు నమోదు చేసిన కేసులే 25వేలుంటే, నమోదు చేయని కేసులు ఇంకెన్ని వేలున్నాయో?అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సిఎం ఇంటిపక్కన మహిళపై అత్యాచారం జరిగితే ఇప్పటి వరకు నిందితుడ్ని పట్టు కోలేని దిక్కుమాలిన పాలన ఇది అని లోకేష్ వ్యంగ్యంగా విమర్శలు గుప్పించారు. సిఎం ఇంటికి సమీపంలో అంధ దళిత యువతిని దారుణంగా హత్యచేస్తే,గంజాయి తాగి కాదు,మద్యం తాగి చంపాడు అదేం అంత పెద్దనేరం కాదని మహిళా హోంమంత్రి చెప్పిన తీరు రాష్ట్రంలో మహిళల ప్రాణాలకు రక్షణలేదని తేల్చేసిందన్నారు . లేని చట్టానికి దిశ పోలీసుస్టేషన్‌లు పెట్టారని, 21రోజుల్లో నిందితులకు శిక్ష అన్నారని, ఒక నిందితుడిపైనైనా దిశ చట్టం క్రింద కేసులు కట్టలేదని ఆరోపించారు. నా పాద యాత్ర తిరుపతి నగరంలో సాగుతుండగా దిశ పోలీసుస్టేషన్ కనిపించిందని, సెల్ఫీ తీశానని జగన్‌రెడ్డి మరో ఏడాదిలో ఇంటికెళ్ళిపోతున్నారని, ఈ చట్టం ఏ దిక్కుకు పోయిందో చెబుతారా?అని ప్రశ్నించారు. పాద యాత్రలో జనం నీరాజనం పలికారు. యువతకేరింతల నడుమ, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు లోకేష్ పాదయాత్రలో అడుగువేశారు.




# కోడ్‌ని ఉల్లంఘిస్తున్న వైఎస్సార్సీ

**నెల్లూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల కోడ్‌ని ఉల్లంఘిస్తూ అనేక ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణరాజు ఆరోపించారు. శనివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపకులపతులు కూడా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించే విధంగా వైసీపీ నేతలు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. బీజేపీ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ ఉపకులపతి ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేశాడని ఆయన వెల్లడించారు. దానిపై సమగ్రంగా విచారించకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఆ వీసీకి కొమ్ము కాసిలే నివేదికను తయారు చేస్తోందని, దానిని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇలాగే కొనసాగితే రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేస్తామని సూర్యనారాయణరాజు హెచ్చరించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్న రాష్ట్ర మంత్రులపై ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, విజయవాడ ఎమ్మెల్యే బీజేపీ అధ్యక్షుడు, రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్‌దేవాదార్‌పై అవాకులు, చవాకులు పేలుతున్నారని తక్షణమే వారు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో బీజేపీ నేతల ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుందన్నారు. జగన్ పరిపాలన చేయడంలో వైఫల్యం చెంది, రాష్ట్ర సమస్యలను పక్కదారి పట్టించి వ్యక్తిగత విమర్శల ద్వారా ఆ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు అధికార పార్టీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సూర్యనారాయణరాజు

అధికారిక ట్విట్టర్‌లో శివుడిని అవమానిస్తూ వాళ్ళు పోస్టును బీజేపీ వ్యతిరేకిస్తే పేదవాడి ఆకలి తీర్చడం తప్పాని, వైసీపీ నేతలు వ్యతిరేక మాటల దాడులకు పాల్పడడం ఆహాస్యాస్పదంగా ఉందన్నారు. హిందువుల ఆకలి తీర్చుతున్నామని చెప్పే అర్హత వైసీపీ నేతలకి లేదని, హిందువులు కట్టే పన్నులను కొన్ని మతాల వారి మదర్సాలు, చర్చిలకు అందిస్తున్నారని, మరి మీరా హిందువుల ఆకలి తీరుస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇతర మతాల వారికి పండుగలు వచ్చినప్పుడు హిందువుల చెల్లించే పన్నులను వారికి ఎందుకు అందిస్తున్నారని రాజు ప్రశ్నించాడు. వాటి గురించి మాట్లాడకుండా బీజేపీ మతాల గురించి మాట్లాడడం సరికాదంటున్నారని, అయితే బీజేపీ అన్ని మతాలను సమానంగా చూస్తోందన్నారు. అన్ని మతాల వారికి ఒకే న్యాయం ఉండాలని కోరుకునే పార్టీ బీజేపీ అని అన్నారు. మత రాజకీయాలను ప్రోత్సాహిస్తోన్న పార్టీ రాష్ట్రంలో ఏదైనా ఉందంటే అది ఒక్క వైసీపీయేనన్నారు. హిందువులు, ముస్లిం, క్రైస్తవులకు ఒక న్యాయం అంటూ కలహాలు సృష్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అరాచక, అవినీతిపాలన సిలికాన్, ఇసుక, గ్రావెల్, భూములు, మద్యం మాఫియాకి తెరతీసి, మాఫియాల ప్రభుత్వంగా జగన్ తయారయ్యాడన్నారు.ఎస్సీల కోసం నరేంద్రమోదీ 24 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆ నిధులను జగన్ పక్కదారి మళ్ళించాడని ఆయన విమర్శించాడు. ఉద్యోగస్తులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితన్నారు. సమస్యలను ప్రధాన ప్రతిపక్షం కూడా పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

రాష్ట్రంలోని ఈ రెండు కుటుంబపార్టీలకి నిజమైన ప్రత్యామ్నాయం బీజేపీయేనన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఎన్నో ఏళ్ళుగా కమ్యూనిస్టులు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీలుగా ఎన్నికైనా వారిని సమస్యలను ఇప్పటి పరిష్కరించలేకపోయారన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్, జాతీయ కిసాన్ మోర్చాఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి.సురేష్‌రెడ్డి, కాకు. విజ యలక్ష్మి,బి.శ్రీనివాసులు, కాయల.మధు, కుడుముల. గిరికుమార్‌గౌడ్, అంగీర్. జనార్ధన్, కె.రాములు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య కల్యాణం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో శనివారం ఫాల్గుణ మాసం షష్టి సందర్భంగా ఆలయ వేద పండితులు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కళ్యాణం అతి వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు కళ్యాణం వీక్షించారు.

**ఆలయ పరిపాలన విభాగం పర్యవేక్షణ :** శనివారం ఆలయ ప్రాంగణంలో ధర్మపదం వేదికలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, ాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య, కేసరి నాగమణి, బుద్దా రాంబాబు, బచ్చు మాధవీకృష్ణ, చింకా శ్రీనివాసులు, ఆలయాధికారులు ప్రారంభోత్సవం సందర్భంగా పర్యవేక్షించి, ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని పలు భక్తులు వినియోగించుకోవాలన్నారు. అలాగే లడ్డూ, పులిహోర, చక్కెర పొంగలి తదితర ప్రసాదాల తయారీ విభాగమును, రికార్డులను మరియు ఆలయ స్టాక్ రూమ్‌ను పూర్తిగా పర్యవేక్షించిన అనంతరం క్యూలైన్లలో భక్తుల సౌకర్యాలు పరిశీలించి అర్చక స్వాములతో మాట్లాడి వారి సలహాలు మరియు వారి సమస్యలు అడిగి తెలుసుకొని, అన్నిఅంశాలు ఆలయ ఈవో అధికారులతో చర్చించి ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ధర్మపదం కార్యక్రమంలో వేదికపై శ్రీ నటరాజ నృత్యాల యం నాట్యాచార్య రాయన శ్రీనివాసరావు శిష్యబృందం ఆంధ్ర నృత్య ప్రదర్శన వీక్షించిన భక్తులను అలరించింది.

**నిత్యాన్న పథకానికి విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎలిసల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలసి రూ.1,00,001/లు విరాళాన్నిత ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు' కు అందచేశారు. దాతలకు దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ప్రసాదము, శేష వస్త్రం అందచేశారు.

# మా కన్న బిడ్డను మాకు తెచ్చిస్తారా..కుటుంబాన్ని ఆదుకుంటారా!

## ఆర్ఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్‌పై మండిపడ్డ ప్రదీప్ తల్లిదండ్రులు

**కావలి(నెల్లూరు), ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి సమీపంలోని కడనూతల గ్రామంలో వున్న ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలపై వున్న నమ్మకంతో తమ కన్న బిడ్డ ప్రదీప్‌ను కళాశాలలో చేర్పిస్తే ర్యాగింగ్ భూతంతో పొట్టన పెట్టుకున్నారని రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్న ప్రదీప్ తల్లిదండ్రులు లక్ష్మికుమారి, పెంచలయ్యలు తెలిపారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని జరిగిన దారుణంపై గగ్గోలు పెడుతూ కళాశాల ప్రిన్సిపాల్ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడుతూ మాట్లాడారు. కుటుంబానికి పెద్దదిక్కుగా వుండాల్సిన తన కుమారుడుని ఈ కళాశాలలో ర్యాగింగ్ వేధింపులు ఆత్మహత్య చేసుకునేలా చేశారని వాపోయారు.తన బిడ్డపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో చేర్పిస్తే తమ చేతికి మాంసపు ముద్దని అందజేశారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కావలి ఏరియా వైద్యశాలలో తన కుమారుడి మృతదేహం పోస్టుమార్టమ్ జరుగుతున్న తరుణంలో తాము విలపిస్తుంటే కళాశాల ప్రిన్సిపాల్ వచ్చి తన చేతిలో చేయి పెట్టి బిడ్డ పోయిన బాధ తమకు వుందని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చాడన్నారు. ఈ కళాశాల బాధ్యులైన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడటం జరిగిందని ఆయన కావలికి రాగానే అన్ని విధాల ఆదుకుంటామని బాస చేసి చెప్పారన్నారు. అయితే కళాశాల ప్రిన్సిపాల్ తమ ఫోన్లు ఎత్తడం లేదన్నారు. దీంతో మాయమాటలు చెప్పి మోసగించాడన్న అభిప్రాయం ఏర్పడిందన్నారు. మృతదేహాన్ని తమ సొంత గ్రామమైన అనంతసాగరం మండలం శంకరనగరానికి తీసుకెళితే ఆ మండలం పోలీసులు కావలి పోలీసులు భారీగా తరలివచ్చారన్నారు. ఎక్కడ మృతదేహాన్ని కళాశాలకు తీసుకెళుతామోనన్న భయంతో పోలీస్ బలగాలను పంపి శవాన్ని పూడ్చే దాకా కాపలా కాశారని వారు వాపోయారు. అంతేకాకుండా వైద్యశాలకు కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు కొంతమంది వైసిపి నేతలు వచ్చి ఎమ్మెల్యే మీకు న్యాయం చేస్తారని అధైర్యపడవద్దని చెప్పిన వారు మోహం చాటేశారన్నారు.దీంతో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వచ్చారని తెలుసుకొని ఇంటికి వెళ్లామన్నారు. అక్కడ ఒక రూములో కూర్చోబెట్టారన్నారు. ఎమ్మెల్యే వచ్చి మాట్లాడతారని చెప్పారన్నారు. ఇంతలో ఏమైందో తెలియదు కాని ఓ కానిస్టేబుల్ వచ్చి ఇక్కడ కూర్చోకూడదని ఏదైనా వుంటే సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌తో మాట్లాడాలని బయటకు పంపే శారన్నారు. ఆశలన్నీ అడియాశలయ్యాయన్నారు. దీంతో మీడియాని ఆశ్రయించి తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తున్నామన్నారు.ఇప్పటికైనా తమ కన్న బిడ్డను తెచ్చిస్తారా, కుటుంబాన్ని ఆదుకుంటారా అంటూ ఆమె ఎమ్మెల్యేని డిమాండ్ చేశారు. తమ బిడ్డను బాగా చదివించి ఇంటికి ఆదరువుగా వుంటాడన్న తమ కన్నకలలు అడియాశలయ్యాయన్నారు. తమ గ్రామంలో సెంటు భూమి, ఆస్తి పాస్తులు కూడా లేవన్నారు. కాయకష్టం చేసుకుంటూ బిడ్డను చదివించానన్నారు. తన భర్త ఆరోగ్యం బాగాలేదన్నారు. మాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో కుటుంబ సభ్యులు ఈశ్వర్, జయంతి తదితరులు పాల్గొని మాట్లాడారు.



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తల్లిదండ్రులు

# ప్రియుడితో కలిసి భర్తను చీతక్కొట్టి చంపిన భార్య


హతుడు రామారావు(ఫైల్)

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రియుడితో కలిసి భర్తను చీతకొట్టిన చంపిన ఓ కాముకి ఉదాంతం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో వెలుగులోకి వచ్చింది.కంచికచర్ల పోష్టాఫీసు రోడ్డులో నివాసముంటున్న కుంచం రామారావు జెసిబిలను అద్దెకు తిప్పుకుంటున్నారు.ఆయన భార్య మొగులూరు గ్రామ సచివాలయంలో ఎఎన్ఎంగా పనిచేస్తోంది.భర్తతో అత్యంత అనుకూలవతి మాదిరిగా వ్యవహరించే ఆమె కొంత కాలం నుంచి తన భర్తకు చెందిన జెసిబి డ్రైవర్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుంది.అత్యంత గుట్టుగా ఈ వ్యవహారం సాగిస్తోంది. గత రాత్రి అతను నిద్రపోతుండగా ప్రియుని ఇంటికి రమ్మని పిలిచింది.ఆమె ప్రియుడు ప్రవీణ్ గోడ దూకి ఇంటికి చేరుకున్నాడు,అతను గోడ ఎక్కడానికి సహాయపడతారని ఇద్దరు మైనర్లు బాలురను వెంట తెచ్చుకున్నాడు,ప్రియుడితో ఎఎన్ఎం శృంగారంతో మునిగి వున్న సమయంలో నిద్రలేచిన రామారావు వెనక వైపుకు వచ్చాడు,అతడు తిరిగి ఇంట్లోకి వస్తుండగా భార్యతో నగ్నంగా ప్రవీణ్ కన్పించాడు. దాంతో అతను బిగ్గరగా అరుస్తూ అతన్ని మందలించేలోపు ప్రవీణ్‌తో వచ్చిన ఇద్దరు బాలురు రామారావుపై దాడి చేసారు. ఎఎన్ఎం, ప్రవీణ్ కూడా రామారావు నోరు నొక్కి కిందపడేసి చితక్కొట్టారు,గుండెలపై ఎగిరిఎగిరి తన్నారు.ఒక దశలో ముఖంపై దిండుపెట్టి శ్వాస ఆపడానికి ప్రయత్నించారు.ఈ గలాట ఇళ్ళ పక్క వాళ్ళు వచ్చి ఎఎన్ఎంను ఎంజరుగుతుందనగా,తమ ఇంట్లో భార్యభర్తలం తగువు పడుతున్నట్లు చెప్పింది. వారు వెళ్ళిపోతున్న సమయంలో ఇంట్లో ఉన్న పిల్లలు అమాంతం బయటకు వెళ్ళి తమ నాన్నను కొట్టి చంపుతున్నారని వారి చెప్పారు.సెల్ తీసిన ఘటన వీడియో చూపించారు. దాంతో ఇళ్ళ పక్క వారు ఇంట్లోకి దూసుకుని రాగా,ప్రవీణ్ అతని స్నేహితులు గోడ దూకి పారిపోయారు.వారి దాడిలో తీవ్రంగా గాయపడిన రామారావును నందిగామ ప్రభుత్వాస్పత్రికి తీసుకుని వెళ్ళగా వైద్యసేవలు అందుతుండగా చనిపోయాడు.ఈ ఘటనలో కొత్త నాటకానికి తెరతీయాలని అతని భార్య ఎఎన్ఎం ప్రయత్నించగా పోలీసులు పక్కా ఆధారాలుండటంతో ఆమె అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.ఈ ఘటనపై హతుని భార్యతో సహా ఆమె ప్రియుడు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు శనివారం నందిగామ రూరల్ సీఐ తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ఎపి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**అనంతపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజా సంక్షేమ పథకాలు నాడు-నేడు ఏ విధంగా అమలు జరుగుతున్నాయో.. అదే విధంగా జర్నలిజంలో కూడా నాడునేడు అని విడదీసి చర్చించుకోవలసిన తరుణం ఆసన్నమైంది అని దేవులపల్లి అమర్ అన్నారు. సీనియర్‌జర్నలిస్టు వై.తిమ్మారెడ్డి 23వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం అనంతపురం లలిత కళా పరిషత్‌లో నిర్వహించిన సభలో జర్నలిజం నాడు-నేడు అంశంపై రాష్ట్ర జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రభ దిన పత్రికలో సబ్ ఎడిటర్‌గా పని చేసిన తిమ్మారెడ్డి నాకు మంచి మిత్రుడు అని, పత్రికా రంగానికి చెందిన ఎంతో మంది ప్రముఖ పాత్రికేయులతో వారు కలిసి పని చేశారని వారితో తన అనుబంధాన్ని గుర్తు చేసుకుని, జర్నలిస్టుల సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని, వారి జీవిత చరిత్రను పుస్తక రూపంలో తీసుకువస్తే, జర్నలిజంలో ఆణిముత్యాలు వెలుగులోకి తీసుకువచ్చినట్లు అవుతుందని, అమర్ సూచించారు. పత్రికా స్వేచ్ఛ ప్రజా స్వేచ్ఛ తప్ప యాజమాన్యాలకు చెందినది కాదు అని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధులు అందరూ ఒకప్పుడు పత్రికలు నడిపిన వారేనని, స్వాతంత్ర్యం తరువాత పాత్రికేయం ఒక వృత్తిగా మారిందని అన్నారు. వ్యాపార ధోరణితో పాత్రికేయ రంగంలో ప్రవేశించి వ్యాపార వేత్తలు నేడు ప్రజా శ్రేయస్సు కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగాలను ఉపయోగించుకుంటున్నారని, వారి ఆదేశాల మేరకు ప్రభుత్వాలు నడవాలని శాసించే స్థాయికి చేరుకున్నారని, అభిప్రాయ పడ్డారు. నాడు సత్యాన్వేషణ లక్ష్యంగా ప్రారంభం అయిన పత్రికా రంగం నేడు తన ఉనికిని కోల్పోయింది అని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పని చేస్తున్న విలేకరులు మాత్రం కనీసం వేతనం అమలుకు నోచుకోక పోయినా తమ విధులను నిర్వర్తించడం అభినందనీయం అని, సంఘంలో వారికి గౌరవ ప్రదమైన జీవన ప్రమాణాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వం వేసిన ఒక కమిటీలో జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యమంత్రి ఆమోదం తరువాత ప్రతిపాదనలు అమలు అవుతాయని అమర్ తెలిపారు. అనంతపురం జిల్లాకు చెందిన సీనియర్ పాత్రికేయులను ఈ సందర్భంగా సన్మానించారు. సీనియర్ జర్నలిస్టు విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉరవకొండ మాజీ శాసనసభ్యులు వై.విశ్వేశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ జడ్జి కిష్టప్ప, జడ్పి చైర్మన్ గిరిజమ్మ, ఇతర ముఖ్యులు వికె.రంగారెడ్డి, కెవి.రమణ, సూర్యనారాయణరెడ్డి, మునిరత్నం శ్రీనివాసులు, అశోక్,సీనియర్ జర్నలిస్టు హెచ్.ఆజాద్, తలారి రామాంజినేయులు, రాచమల్లు భోగేశ్వర్‌రెడ్డి, పి.నాగరాజు, రేపటి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రతిపాదనలు ప్రకటించిన ఒక కమిటీ

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆమోదించిన తర్వాత అమల్లోకి వస్తాయి

జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ వెల్లడి



# పాతకక్షల నేపథ్యంలో యువకుడు దారుణ హత్య

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి25,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రూరల్ ప్రాంతంలో 3రోజుల క్రితం జరిగిన హత్యాఘటన మరువకముందే నగరంలో మరో దారుణ హత్య జరిగింది.నెల్లూరు నగరంలోని వీవర్స్ కాలనీకి చెందిన బిరుదవోలు మహేష్(23) హత్యకు గురైయ్యారు. వృత్తి రిత్యా ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.గత రెండు నెలల క్రితం వేదాయపాలెం ప్రాంతానికి చెందిన కొందరితో స్వల్పపాటి ఘర్షణ ఆర్టీసీ ప్రాంతంలో జరిగింది.అప్పటి నుండి పాతకక్షలు పెరిగాయి. మహేష్ తన నివాసం ఉండే ప్రాంతంలో క్యారమ్‌బోర్డు ఆడుతుంగా ముసుగులు వేసుకున్న బైక్‌పై వచ్చి నిర్ధాక్ష్యంగా కత్తులతో దాడిచేశారు. హతుడు మహేష్ అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటన తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి వచ్చి మహేష్‌ను ఆసుపత్రికి తరలించగా ఆపాటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఘటనా స్థలంలో పోలీసులు సాక్షులను విచారించారు.పాతకక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగి ఉంటుందని పోలీసులు బావిస్తున్నారు.పోలీసులు ఎంత కట్టు దిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నప్పటికీ నగరంలో ఎదో ఒక ప్రాంతంలో రోజూ చిన్న పాటి గొడవలు చోటుచేసుకుంటున్నాయి. కొంతమంది పాత నేరస్తులు ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ హత్య సంఘటన స్టోన్‌హౌస్ పేట పోలీసులు విచారణ వేగవంతం చేసి కారకులను అరెస్టు చేసే దిశలో చర్యలు ప్రారంభించారు.మహేష్ మృతదేహాన్ని వారి బంధువులకు అప్పగించారు.సిఐ సుబ్బారావు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.



# ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శన

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శనివారం ధూర్జటి కళా ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో హైదరాబాదుకు చెందిన డి.భగవతి సారధ్యంలో కళాకారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కళాకారులను వ్యాఖ్యాత స్వర్ణమూర్తి స్వాగతం పలికారు.వేదిక మీద డి.భగవతి సారధ్యంలో నాట్యమయూరినృత్య కళానికేతన్ సారధ్యంలో సుమారు రెండు గంటల పాటు నృత్యప్రదర్శన నిర్వహించారు. వివిధ అంశాలను ప్రదర్శించారు. కళాకారుల ప్రదర్శనలు సభికులను మంత్ర ముగ్దుల్ని చేసింది. కళాకారులు సంప్రదయా నృత్య ప్రదర్శన ఇస్తుంటే నటరాజే ఇక్కడకు కదలి వచ్చి నాట్యం చేస్తున్నాడా? అనే అనుభూతి సభికుల్లో కనబడింది.కళాకారులు డి.భాగ్యవతి, డి.జ్యోష్ణ, శివ కుమార్,నమృత, రేష్మా, జ్ఞానలేఖ,వర్ష, సుచరిత, మాధవి, యోగి ప్రతిష్,తనూష్, సుదిత, డి.అంజయ్యలు వేదిక మీద నాట్యం చేస్తుంటే సభికుల నుంచి హర్షధ్వానాలు అందుకున్నారు. నృత్యప్రదర్శన తరువాత కళాకారులను దేవస్థానం పర్యవేక్షకులు దుర్గా ప్రసాద్, స్వర్ణమూర్తిలు సత్కరించారు.అనంతరం కళాకారులకు ప్రశంసాపత్రాలను అందించి అభినందించారు.





కందికుంట ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బైటాయించిన టీడీపీ శ్రేణులు, రాళ్లు రువ్వుకుంటున్న టీడీపీ, వైకాపా శ్రేణులు ,గాయాలపాలైన దృశ్యాలు

# కదిరిలో హై ఓల్టేజ్

ఉద్రిక్త వాతావరణానికి తెర లేపిన సిఐ అనుచిత వ్యాఖ్యలు

కౌన్సిలర్, మహిళ అని విచక్షణ కోల్పోయి అనుచిత వ్యాఖ్యలు చేసిన సిఐ

కట్టలు తెంచుకున్న టిడిపి శ్రేణుల ఆగ్రహం

కందికుంట ఆధ్వర్యంలో సిఐ ఇంటిని ముట్టడించిన టీడీపీ శ్రేణులు

జాతీయ రహదారిపై 2 గంటలపాటు రాస్తారోకో.. స్థంభించిన రాకపోకలు

రాళ్లు రువ్వుకున్న టీడీపీ, వైకాపా శ్రేణులు

**కదిరి టౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో ఓ మహిళా కౌన్సిలర్ సుధారాణిపై పట్టణ సిఐ తమ్మిశెట్టి మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్ర ఉద్రిక్తత వాతావరణానికి తెర లేపాయి. ఓ మహిళాప్రజా ప్రతినిధి అన్న కనీస సంస్కారాన్ని మరిచి సీఐ చేసిన అనుచిత వ్యాఖ్యలు టీడీపీ, వైకాపా నాయకుల బాహాబాహీకి తెరతీశాయి. వెరసి కదిరిలో హై ఓల్టేజీ వాతావరణానికి ఈ సంఘటన పెద్దదుమారం లేపింది. తొలుత ఓ మహిళా ప్రజా ప్రతినిధి అయిన 21వ వార్డుకౌన్సిలర్ సుధారాణిపై సిఐ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరశిస్తూ, ఎన్జీఓ కాలనీలో ఉన్న అతని ఇంటి వద్దకు టీడీపీ మహిళా నాయకురాలు పర్వీన్‌బాను, పీట్ల రమణమ్మ, టీడీపీ నాయకులు డైమండ్‌ఇర్ఫాన్, బాబ్‌జాన్‌లు వెళ్లి సిఐని నిలదీయగా, మరొక్కసారి సిఐ విచక్షణ కోల్పోయి వారిని లాఠీతో కొట్టడం జరిగిందని టీడీపీ శ్రేణులు ఆగ్రహావేశాలతో తెలిపారు. జరిగిన ఈ సంఘటనను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ హుటాహుటిన సిఐ ఇంటి వద్దకు వెళ్లారు. కందికుంట ఆధ్వర్యంలో సిఐ ఇంటిని ముట్టడించడానికి ప్రయత్నించగా నల్లమాడ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నిజంన్‌రెడ్డి, కందికుంట వద్దకు వచ్చి ఆయనతో చర్చించి సమన్వయంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలను తమ్మిశెట్టి మధు ఇంటి నుంచి పిలుచుకు వచ్చి శాంతింప జేయడానికి యత్నించారు. అయితే సిఐ మధు భేషరతుగా కౌన్సిలర్‌కు క్షమాపణ చెప్పాలని జాతీయ రహదారిపైకి వచ్చి టీడీపీ నాయకులు, కార్యకర్తలు రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. మహిళల మాన ప్రాణాలను కాపాడాల్సిన పోలీసు అధికారులు విచక్షణ కోల్పోయి సంస్కార హీనంగా మాట్లాడటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా అభివర్ణించారు. దిశ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన పోలీసు అధికారులు ఇలా తూట్లు పొడవడం ధర్మ సమ్మతమేనా అని ప్రశ్నించారు. సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సందర్భంలో సిఐకి మద్దతు ఇస్తూ వైసీపీ నాయకులు ఆయనను భుజాలపైకి ఎక్కించుకుని ఘర్షణ వాతావరణానికి తెర లేపారు. సిఐ మీసాలు మెలివేసి నువ్వా నేనా అన్న స్థాయిలో వైసీపీ నాయకులు వివాదానికి తెర లేపారు. మరో వైపు వారికి ధీటుగా కందికుంట వెంకట ప్రసాద్‌ను భుజాలపై ఎక్కించుకుని వారు కూడా ఢీ అంటే ఢీ అన్న కోణంలో మద్దతుగా నిలిచారు. ఈ దశలో టీడీపీ, వైసీపీ నాయకులు రాళ్ల రువ్వుకున్నారు. దీంతో సిఐ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు లాఠీ చార్జ్ చేశారు. ఈ లాఠీ చార్జ్, రాళ్లు రువ్వుకోవడంలో టీడీపీ మహిళా నాయకురాలు, మరో ఇద్దరు కార్యకర్తలకు పోలీస్ కానిస్టేబుళ్లకు గాయాల య్యాయి. దీంతో కదిరి సబ్‌డివిజన్ పరిధిలోని పోలీసులు అందరూ కదిరి పట్టడానికి చేరుకున్నారు. 144 సెక్షన్‌ను విధించినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## నకిలీ ఐటి అధికారులకు అరదండాలు

**గుంటూరు లీగల్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** గుంటూరులో సంచలనం రేకెత్తించిన నకిలీ ఐటి అధికారులకు అరదండాలు పడ్డాయి.48గంటల్లోనే కేసును చేధించి పోలీసులు తమ సత్తా చాటుకున్నారు.స్థానిక ప్రగతినగర్‌లో జరిగిన ఈ కేసులో ఐదుగురు నిందితులను పోలీసులు పట్టుకోగా మరొకరి కోసం గాలిస్తున్నారు.మొత్తం రూ.50లక్షల నగదు చోరికి గురైనట్లు ఫిర్యాదు అందగా,నిందితుల నుంచి రూ.48.50లక్షలు స్వాదీనం చేసుకున్నారు.అరకిలో బంగారానికి గాను 132 గ్రాముల బంగారం రికవరీ చేశారు.శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో కేసు వివరాలను జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్,ఏఎస్పీ శ్రీనివాస్,సుప్రజా వెల్లడించారు.సింగంశెట్టి కళ్యాణి అనే మహిళ చాలాకాలం నుండి దొడ్డప్రసాద్ ఇంట్లో పనిచేస్తుంది.ప్రసాద్‌కు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా ఉంటున్నారు.కళ్యాణి ఇంట్లో ఎవరికీ అనుమానం రాదనే ఉద్దేశ్యంతో తన వద్ద ఉన్న డబ్బు,నగలు ఆమె ఇంట్లో దాచుకున్నాడు.ఎంత బంగారం ఉంది,ఎన్ని నగలు ఉన్నాయనే విషయం కల్యాణికి కూడా తెలియదు.





స్వాధీనపరచుకున్న నగదు, బంగారు ఆభరణాలు

నగదు,నగలను ట్రంకు పెట్టెలో,బియ్యం డబ్బాలో ఆమె భద్రపరిచింది.కళ్యాణి ఇంట్లో డబ్బులు ఉన్నాయని సమీపంలో నివశించే జ్యోతుల ఏసుబాబు,జోృతుల జాన్‌బాబుకు తెలిసింది.దీంతో నగలు,నగదు దోచుకునేందుకు పథకం రూపొందించారు.బండ్లమూడి సురేష్,విజయ్‌కుమార్‌లతో కలసి ఐటి అధికారులమని చెప్పి కళ్యాణి ఇంట్లోకి చొరబడ్డారు.ఆమెను బెదిరించి డబ్బు,బంగారం తీసుకెళ్ళారు.కళ్యాణి ఇంటివద్ద ఉన్న సీసీ కెమెరా స్టోరేజి పాయింట్‌ను కూడా తీసుకొని వెళ్ళిపోయారు.బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి నిందితుల కోసం గాలించారు.సాంకేతికత సాయంతో నిందితులను 48గంటల్లోనే అరెస్టు చేసినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వీకరించామని ఎస్పీ హాఫీజ్ పేర్కొన్నారు.పరారీలో ఉన్న మరొక నిందితుడ్ని పట్టుకోవాల్సిందని వివరించారు.



చోరీ వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్

# కేంద్రం సొమ్ముతో సోకులు పడుతున్న కెసిఆర్



## మోడీ రాజ్యం వస్తే పేదోళ్లకు ఇళ్లు ఇస్తాం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** పాస్‌పోర్టుల బ్రోకర్‌గా పనిచేసిన కేసీఆర్‌ను రాష్ట్రానికి సీఎం ఎలా చేశారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండిసంజయ్ విమర్శించారు. ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శనివారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద బీజేపీ శక్తికేంద్రం ఇన్‌చార్జి తాళ్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌కు బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదోళ్ల గుర్తు పువ్వుగుర్తు, పెద్దోళ్ల గుర్తుకారు, చేయిగుర్తు అని తెలియచెప్పడానికే ఈ మీటింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇద్దరు నాయకులు ఉన్నారని ఒకరేమో నోట్లో వేలు పెడతాడని మరొకరమే అందరికి ప్రచారం చేస్తారని తెలిపారు. ఇక్కడ వందపడకల ఆస్పత్రిలు ఉండవని కేంద్రంలో డిగ్రీ కళాశాల, ఫైర్‌స్టేషన్, లెదర్‌పార్కు, టెక్స్‌టైల్‌పార్కులు లేవని పేర్కొన్నారు. ఇంటింటికి నీళ్లు అన్నారు, మిషన్ భగీరథ నీళ్లు లేవు, కానీ కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో మాత్రం ఫుల్లు నీళ్లు ఉన్నాయన్నారు. మిషన్‌భగీరథ పనులకొరకు కేసీఆర్ కుటుంబ సభ్యులు పైపుల కంపెనీలు పెట్టుకున్నారని ఈ పథకం ద్వారా కేసీఆర్ కుటుంబం కోట్లు సంపాదించుకుందని ఆరోపించారు. గ్రామాలలో నీళ్లు లేవు గాని బెల్టుషాపులు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. కేసీఆర్ రాత్రంతా తాగి పొద్దుందాకా నిద్రపోయి లేవడని, పరిపాలనపై సోయిలేదని ఎద్దేవా చేశారు. ఎంతోమంది యువకులు పేదోళ్లు కొట్లాడి తెలంగాణ తెస్తే కేసీఆర్ దొర రాజ్యమేలుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో 24గంటల కరెంట్ ఇస్తున్నానని కేసీఆర్ చెప్పుకుంటున్నాడు. ఒకవేళ 24గంటల కరెంట్ ఇచ్చినాడంటే తాను రాజీనామా చేస్తానని అన్నారు. జఫర్‌గఢ్ మండలం డీసీ తండాలో కరెంట్ బకాయిలు ఉన్నాయని ఆరునెలల నుంచి కరెంట్ కట్ చేశారని, కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో మాత్రం 24గంటల కరెంట్ ఉంటుందన్నారు.

కేసీఆర్ అల్లునికి పెట్రోల్ దొరుకుతుందని, కానీ అగ్గిపెట్టె దొరకదట అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబంలో నెలకు24లక్షలు జీతాలు వస్తున్నాయని ఇక్కడ లెదర్‌పార్కు పెడితే ఎంతమంది ఉపాధి పొందేవారని గుర్తుచేశారు. కేసీఆర్ ఎన్నికల సమయంలో అమలుకాని హామీలు ఇచ్చి యాసభాషతో ప్రజలను బురిడి కొట్టించి గెలిచి ఫామ్‌హౌస్‌లో పడుకుంటాడని విమర్శించారు. ప్రధాని మోడీ మన రాష్ట్రానికి 2లక్షల 40వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని, కానీ కేసీఆర్ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఒక్కటి కూడా కట్టలేదని విమర్శించారు. ఎందుకంటే మోడీ పేరు చెబితే మోడీకి ఓటువేస్తారని ఇవ్వట్లేదన్నారు. దళిత బంధుపేరు మీద డబ్బులు వసూలు చేస్తున్నారని, కేసీఆర్‌ను ఏ పథకం అడిగినా పైసలు లేవంటున్నాడని, కేసీఆర్ బిడ్డ కవితమాత్రం దొంగసారా దందా, డ్రగ్స్ దందా చేయడానికి కట్ల డబ్బులు వస్తున్నాయన్నారు. యాదగిరి గుట్ట గుడిని పైసల కొరకు కట్టినారట అని మంత్రి కేటీఆర్ అంటున్నాడన్నారు. పువ్వుగుర్తును గెలిపిస్తే ఉచిత విద్యను ఉచిత వైద్యాన్ని అందిస్తామన్నారు. మోడీ ఇచ్చే పైసలను కేసీఆర్ దారితప్పించాడని, ఆయుష్మాన్ భవ పథకం ద్వారా ఉచితంగా ట్రీట్మెంట్ ఇస్తున్నామన్నారు. మోడీపాలన వస్తే ఒక్క సంవత్సరంలోనే 70వేల ఇండ్లు కట్టిస్తామని, ఈఆరుసంవత్సరాల నుంచి నష్టపోయిన రైతుకు కేసీఆర్ ఒక్కపైసా ఇవ్వలేదని, ఫసల్‌భీమా నుంచి మోడీ ఇస్తున్నాడన్నారు. కేసీఆర్ రాష్ట్రంలోని ఒక్కొక్కరి పేరుమీద లక్షా ఇరవై వేల అప్పుచేశాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ సార్ మళ్లీ వస్తే అప్పుకు అప్పుతెస్తాడని, బీజేపీ వస్తేనే మన అప్పులు తీరుస్తాడని తెలిపారు.

హుజూరాబాద్, దుబ్బాక ఎలక్షన్‌లలో ఓటుకు పదివేలు ఇచ్చినా కూడా అక్కడిప్రజలు పైసలు తీసుకుని బీజేపీకి ఓటువేశారని చెప్పారు. పేదోళ్లరాజ్యం రావాలని, ఈ ఒక్క కుటుంబాన్ని తెలంగాణ నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇన్నిసంవత్సరాలు టీడీపీకి, కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు. ఈ ఒక్కసారి బీజేపీని గెలిపించాలని సంజయ్ కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గుండె విజయరామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, రాష్ట్రనాయకులు మాదాసు వెంకటేశ్, బొజ్జపల్లి సుభాష్, రడపాక పవన్, ప్రభారి వేముల అశోక్, నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి పాల్గొన్నారు.

## లిక్కర్ స్కాం..

## బుచ్చిబాబు రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌం టంట్ గోరంట్ల బుచ్చిబాబు జుడిషియల్ రిమాండును ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మరోమారు పొడిగిస్తూ శనివారం ఆదేశాలు జారీ చేసింది. బుచ్చిబాబు రిమాండు గడువు ముగియడంతో సిబిఐ అధికారులు శనివారం ఉదయం రౌస్‌అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు విచారణ ఇంకా పూర్తికానందున బుచ్చిబాబు రిమాండును మరో రెండువారాలు పొడిగించాలని సిబిఐ అధికారులు కోరారు. ఇదే సమయంలో ఇప్పటివరకు ఈ కేసుకు సంబంధించిన పురోగతిని కూడా వారు కోర్టుకు వివరించారు. దీనిపై విచారించిన న్యాయమూర్తి బుచ్చిబాబు రిమాండును మరో రెండు వారాల పాటు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం బుచ్చిబాబును జైలుకు తరలించారు. కాగా ఈ కేసు తదుపరి విచారణ మార్చి తొమ్మిదవ తేదీకి వాయిదా పడింది.

## వైద్యవిద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

తెలంగాణ గిరిజన సంఘం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** వైద్యవిద్యార్థిని ప్రీతి ఆత్మహత్యా యత్నానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. నిందితుడిని జీవిత ఖైదుగా శిక్ష వేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడ్ ధర్మనాయక్ డిమాండ్ చేశారు. నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఇప్పుడిప్పుడే చదువులపై ఆసక్తి చూపుతూ పైచదువులు చదువుతున్నటువంటి గిరిజన బాలికలపై కొంతమంది అనాలోచిత వైఖరిలతో ఇబ్బందులు పెడుతూ ర్యాగింగ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని వారి మీద ప్రత్యేక దృష్టిపెట్టి ర్యాగింగ్ జరగకుండా చూడాలని ధర్మనాయక్ డిమాండ్ చేశారు. ర్యాగింగ్ విషయాన్ని ముందే పసిగట్టి ఉంటే ఈ రోజు డాక్టర్ ప్రీతి ప్రాణానికి హాని కలిగి ఉండేది కాదన్నారు. విద్యార్థులు సరైన ఆలోచన అవగాహనతో ఉండాలన్నారు. ఇప్పటికీ అనేక కాలేజీల్లో జూనియర్ విద్యార్థులపై అఘాయిత్యాలు దాడులు చేస్తున్నారని అటువంటివి చాలా వరకు బయటికి రాకుండా జరుగుతున్నాయన్నారు. ర్యాగింగ్ వల్ల ప్రీతి ఆత్మహత్య యత్నానికి కారణమైతే కొంతమంది రాజకీయ నాయకులు లవ్ జిహాద్ అని తప్పుడు కోణం నుంచి ప్రచారం చేస్తున్నారని తక్షణమే ప్రీతికి ఇబ్బందిపెట్టిన వారికిపై కఠినచర్యలు తీసుకోవాలని.. అమ్మాయికి మెరుగైన వైద్య చికిత్సను అందించాలని డిమాండ్ చేశారు.

## ఎసిబి అధికారుల వలలో పంతులమ్మ

కాపుకాసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న వైనం

**మధిర, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఓ ప్రధానోపాధ్యాయురాలు ఎఫ్ఏసీ తనకున్న హోదాను అడ్డుపెట్టుకొని కాంట్రాక్టర్ వద్ద కమీషన్ కోసం కక్కుర్తి పడి ఏసీబీకి చిక్కిన వైనం ఇది. శనివారం మధిర పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కింద నూతనంగా రూ. 24 లక్షల 82 వేలతో అదనపు గదుల నిర్మాణం అభివృద్ధి పనులను చేపడుతున్నారు. ఈ పనులకు సంబంధించి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఫాతిమా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపధ్యాయురాలు మాతంగి శ్రీలత సంయుక్తంగా పట్టణానికి చెందిన మునుగోటి వెంకటేశ్వరరావుకు నామినేటెడ్ పద్ధతి కింద పనులను అప్పగించారు. పనులు ప్రారంభించిన తొలిరోజు నుండే



కాంట్రాక్టర్ నుండి కమిషన్ మొత్తం రూ. 50 వేలు డిమాండ్ చేయడం, దీనికి కాంట్రాక్టర్ పనులు పూర్తయ్యాక చెల్లిస్తానని చెప్పడం జరిగినట్లు సమాచారం. అయితే సదరు కాంట్రాక్టర్ అభివృద్ధి పనులు నిర్మాణ పనులను 95శాతం పైగా పూర్తి చేసినప్పటికి బిల్లుల చెల్లింపులో కమీషన్ ఇవ్వలేదన్న కారణంతో తాత్సారం చేస్తూ పనులు పూర్తిచేసే క్రమంలో అనేక ఇబ్బందులకు గురిచేస్తూ మానసికంగా ఆర్థికంగా క్షోభకు గురిచేసిందని కాంట్రాక్టర్ మునుగోటి తెలిపాడు. ఈ క్రమంలో తాను చేసిన పనులకు సంబంధించి బిల్లులో రావలసిన బిల్లులో భాగంగా రూ.783,000 మంజురైన చెక్కును ఫిబ్రవది మొదటి వారంలో ఇవ్వాల్సి ఉండగా 20 రోజులుగా తనను తిప్పించుకుంటూ చెక్కును మంజూరు చేయలేదని, దీనికి కారణంగా తమకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేయడం జరుగుతూ వస్తుందని మునుగోటి తెలిపారు. తాను గత్యంతరం లేని పరిస్థితుల్లో ఏసీబీని ఆశ్రయించానని ఈ క్రమంలో శనివారం తాను ముందస్తుగా ఎసిబి సూచించిన విధంగా రూ. 25 వేలను హెచ్‌ఎం ఎఫ్‌ఎసి మాతంగి శ్రీలతకు ఇవ్వగా, ఆమె తీసుకుని లెక్కించుకొని మిగిలిన మొత్తాన్ని త్వరలోనే చెల్లించాలంటున్న సమయంలో అక్కడే కాపుకాసి ఉన్న ఎసిబి ఎసిపి సూర్యనారాయణ సిబ్బంది రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని పట్టుకు న్నారన్నారు. మునుగోటి వెంకటేశ్వర్లు నెలరోజుల క్రితం ఈ సంఘటనకు సంబంధించి హెచ్‌ఎం కమిషన్ కోసం చెక్కులు జారీ చేయకపోవడం విషయమై తమకు ఫిర్యాదు చేశారని ఎసిపి సూర్యనారాయణ తెలిపారు. శనివారం హెచ్‌ఎం రూ.25 వేలు లంచంగా తీసుకుంటున్న సందర్భంగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నిందితురాలిని నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎసిపి సూర్యనారాయణ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి లోతైన దర్యాప్తు నిర్వ హిస్తున్నామని పూర్తిస్థాయి వివరాలు విచారణ తర్వాత కోర్టుకు వెల్లడిస్తామని ఎసిపి సూర్యనారాయణ తెలిపారు.

# నేటి నుంచి ఇంటింటికి తెలుగుదేశం

## ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:** తెలంగాణలో తెలుగుదేశం పూర్వవైభవం దిశగా అడుగులు పడుతున్న వేళ యువత,మహిళలు,విద్యావంతులకు పెద్దపీట వేస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. రాష్ట్రంలో ఆదివారం నుంచి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మొదలవుతుందని ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని ప్రకటించారు. శనివారం కాసాని తన నివాసంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. రాష్ట్రంలో పది రోజులపాటు మండలం యూనిట్‌గా ప్రతి బూత్ స్థాయిలో ఇంటింటికే తెలుగుదేశం కార్యక్రమం ఉంటుందని కాసాని తెలిపారు. అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ సంస్థల్లో డివిజన్ల వారీగా కొనసాగుతుందని చెప్పారు. ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకుంటూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా చేపడతామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అన్ని డివిజన్లలో ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా నాడు ఎన్టీఆర్,చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ ఫలాలు ప్రజలకు వివరిస్తామని స్పష్టం చేశారు. కిలో రూ.2 బియ్యం పథకం, పట్వారీ,పటేల్ వ్యవస్థ రద్దు,మహిళలకు ఆస్తి హక్కు,బీసీ వర్గాలకు పెద్దపీట వంటి అంశాలు వివరించడంతో పాటు టిడిపి పూర్వ వైభవం కోసం సలహాలు,సూచనలు స్వీకరిస్తామన్నారు. పది రోజుల తర్వాత మరో 20 రోజుల పాటు ప్రతి మండలంలో అన్ని గ్రామాల్లో బస్సు యాత్రలు చేపడతామని తెలిపారు.

టిడిపి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకునిఉ మార్చి 27వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో 'సింహగర్జన' పేరిట లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని.... ఆ సభకు ముఖ్య అతిధిగా చంద్రబాబు హాజరవుతారని కాసాని వెల్లడించారు.

## అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి

మావోయిస్టు ఆజాద్

**చర్ల, ప్రభాతవార్త :** ఖాయితీ లంబాడ సహా 11 బీసీ కులాలను, ఎస్టీ తెగలోకి కలిపే అసెంబ్లీ తీర్మాణాన్ని వెనక్కి తీసుకునేంతవరకు పోరాడాలని ఇదొక రాజకీయ ఓటు బ్యాంకు ఎత్తుగడలో భాగం, ఆదివాసీ అస్తిత్వానికే ప్రమాదం పొంచి ఉందని మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం అల్లూరిసీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. రాజ్యంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ స్వయం పాలన కోసం గిరిజన చట్టాలు ఉన్నాయని, 1996 పెసా చట్టం ప్రకారం సర్వాధికారాలు గ్రామసభలకే చెల్లుతాయి కాబట్టి ఆదివాసీల శ్రేయోభిలాషి దివంగత బీడీ శర్మ నా విధాన్ నా లోకసభ సబ్‌సే ఉపర్ గ్రామ్‌సభ (అసెంబ్లీ కాదు .. పార్లమెంట్ కాదు .. అన్నింటికి మించి గ్రామసభ) మా ఊర్లో మా రాజ్యంగా అభివర్ణించాడు కావున ఆదివాసీ ప్రాంతాలపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కానీ, ఆదివాసేతరులకు కానీ, ఎలాంటి అధికారులు ఉండవన్నారు. అందువలన అటవీ ప్రాంతంలో ఏ పనులు చేయాలన్న పెసా చట్ట ప్రకారం గ్రామసభ ఆమోదం తీసుకోవాలన్నారు. కానీ ఆదివాసీ చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి సాకుతో అనేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందన్నారు. గనుల పేరుతో లక్షలాది మంది ఆదివాసీలను నిర్వాసితులను చేస్తూ వారి భూములను, అడవులను అటవీ సంపదను, ఖనిజ సంపదను అప్పనంగా దేశ, విదేశీ కార్పొరేటర్‌లకు దోచి పెడుతుందని అన్నారు. ఇదిలా ఉండగా సీఎం కేసిఆర్ శాసనసభలో మరో అడుగు ముందుకేసి పెసా గ్రామసభ అనుమతి తీసుకోకుండానే రాజ్యంగంలో 5వ షెడ్యుల్డ్‌ను ఉల్లంఘిస్తూ ఖయితీ, లంబాడా, వాల్మీకి బోయ, బేదర, కిరాతక, నిషాది, పెద్దబోయలు, తలయారి, చుండువాళ్ళు, బాగ్ మధురాలు, చమర్ మదురాలు మొదలగు 11 బీసీ కులాలను ఎస్టీ తెగలో కలపాలని తీర్మానం చేయడం చట్ట విరుద్ధమన్నారు. అసెంబ్లీలో కేసిఆర్ చేసిన తీర్మాణానికి వ్యతిరేకంగా మిలిటెండ్ పోరాటాలు సాగించాలని ఆదివాసీలకు మావోయిస్టు నేత ఆజాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో ఆయన పేర్కొన్నారు.

## కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణకు భూములు ఇవ్వండి

కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు వినోద్‌కుమార్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ శనివారం లేఖ రాశారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని రోడ్డు విస్తరణ పనుల కోసం రక్షణ శాఖ స్థలాలు ఇవ్వాలని ఆయన మరోసారి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే జీహెచ్‌ఎంసీలో కంటోన్మెంట్ బోర్డు విలీనం చేయాలని పెద్ద ఎత్తున డిమాండ్స్ ఉన్నాయని, కంటోన్మెంట్ మాకు అప్పగిస్తే జీహెచ్‌ఎంసీ తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. ట్రాఫిక్‌తో పాటు జనాభా పెరుగుతున్న కారణంగా అనేక రహదారులను ఏర్పాటు చేసి కొత్త కారిడార్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట్ రోడ్డు విస్తరణ పనులకు రక్షణ శాఖ స్థల ఇవ్వాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కోరారు.

## మత్స్యకారుల ఉద్యమ నేత ఎ.ఎల్.మల్లయ్య కన్నుమూత

నేడు బన్సీలాల్‌పేటలో అంత్యక్రియలు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** పెదల పెన్నిధి, సేవామూర్తి, తెలంగాణ గంగపుత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.ఎల్. మల్లయ్య (85) శనివారం మధ్యాహ్నం హైద రాబాద్ నగరంలో మృతి చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఛైర్మన్‌గా, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిషర్మెన్ (ఎన్ఎఎఫ్) ఛైర్మన్‌గా పలు ఎన్నో పదవులు అలంకరించారు. నల్లగొండ జిల్లా నర్సింగ్‌బట్లలో 1938 మే 25న ఆయన జన్మించారు. 1955లో స్వగ్రామం నుంచి హైదరాబాద్ నగరానికి కాలినడకన వచ్చారు. 1956లో ఆర్య సమాజ్‌లో చేరిన మల్లయ్య సేవలు అందించారు. నాడు ఆర్య సమాజ్ అధినేత రాజ్‌పాల్ నాయకత్వంలో 1958లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తరువాత నుంచి ఆయన మత్స్య కారుల సంక్షేమం కోసం దశాబ్దాలపాటు రాజీలేని పోరాటాలు నిర్వహించారు. రాజకీయ పార్టీల ఆశలకు, పదవులకు తలవొగ్గకుండా మత్స్య కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారు. మల్లయ్య మృతి పట్ల గంగపుత్ర సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మిత్రులు, అభిమానులు తదితరులు అనేకమంది ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేశారు. బండమైసమ్మలోని ఆయన స్వగృహంలో పార్థివ దేహాన్ని ఉంచారు. 26వ తేదీ ఆదివారం బన్సీలాల్‌పేట స్మశానవాటికలో ఆయన అంత్య క్రియులు జరుగుతాయని బంధువులు తెలిపారు.



ఎ.ఎల్.మల్లయ్య (ఫైల్)

## ఎల్ఐసిలో పెట్టిన ప్రజల సొమ్ముతో ఆటలా?

కేంద్రానికి ఎమ్మెల్సీ కవిత ప్రశ్నల వర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:** ఆదానీ వ్యవహారంపై కేంద్రానికి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. ట్విట్టర్ వేదికగా ప్రజల పైసలతో ఆటలా? అనికవిత ప్రశ్నించారు. ఎల్ఐసి పెట్టుబడులు ఆవిరవుతుంటే కేంద్రం ఎందుకు మౌనం వహిస్తోందని మండిపడ్డారు. సిబిఐ,ఈడీ రాజకీయ ప్రయోజనాల కోసమేనా మౌనం? అని ధ్వజమెత్తారు. ప్రజల డబ్బులతో ఆటలాడటం ఎంత వరకు సమంజసం అని అన్నారు.




# విశ్వవ్యాప్త సంచలనం

**మన తెలుగు సినిమా 'ఆర్ఆర్ఆర్'కు హాలీవుడ్ క్రిటిక్స్ ప్రతిష్టాత్మక అవార్డులు.. ఉత్తమ యాక్షన్, ఉత్తమ స్టంట్స్, ఉత్తమ సాంగ్, బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌గా గౌరవం..**





మన టాలీవుడ్‌కు గర్వకారమైన చిత్రం 'ఆర్ఆర్ఆర్' ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే..ఈచిత్రం విజయవిహార యాత్ర ఇపుడు వరల్డ్‌వైడ్‌గా కొనసాగుతూనే ఉంది.. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోలుగా దర్శక శిఖరం ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించారు. ఈచిత్రం ప్రమఖ హాలీవుడ్ క్రిటిక్స్ అవార్డుల్లో కూడ మురిసి మెరిసింది.. బెస్ట్ యాక్షన్ చిత్రంగా, బెస్ట్ స్టంట్స్, అలాగే బెస్ట్ సాంగ్ విభాగాల్లో అవార్డులు అందుకుంది.. ఇపుడు మరో ప్రెస్టీజియస్ అవార్డును యూనిట్ అందుకుంది.. బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ కేటగిరీలో మొదటిస్థానంలో నిలిచి తెలుగు చిత్రసీమ ఖ్యాతిని 'ఆర్ఆర్ఆర్' ప్రపంచంలోనే అందరగొట్టింది.. దీంతో యూనిట్ అనందం వ్యక్తంచేసింది.. అవార్డుల వేడుకలో చిత్ర దర్శకుడు రాజమౌళి, రామ్‌చరణ్ మాట్లాడుతూ, తమ నుంచి మంచి మంచి చిత్రాలు వస్తాయన్నారు. ఈ విజయంతో అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.

## నా బ్రదర్ ఎన్టీఆర్... చెర్రీ పోస్ట్



తాజాగా పాన్ వరల్డ్ స్థాయిలో మన తెలుగు చిత్రం 'ఆర్ఆర్ ఆర్' పేరు మార్మోగుతోంది.. శనివారం ఉదయం నుంచి ప్రముఖ హాలీవుడ్ అవార్డుల్లో మొత్తం నాలుగు కేటగిరీల్లో ఈ చిత్రం అవార్డులు గెలుచుకున్న సంగతి విదితమే.. అంతేకాదు మరో ప్రముఖ హాలీవుడ్ అవార్డ్స్ క్రిటిక్స్ చాయిస్ అవార్డుల్లో బెస్ట్ యాక్టర్ ఇన్ యాక్షన్ మూవీ విభాగంలో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్‌ల పేర్లు కూడ ఆర్ఆర్ఆర్ నుంచి పలు హాలీవుడ్ స్టార్ట్స్‌తో కలిసి కన్పిస్తున్నాయి. ఈ నామినేషన్‌కు సంబంధించి చరణ్ తాజాగా చేసిన పోస్ట్ ఆసక్తి గా మారింది. బ్రాడ్ పిట్, నికోలస్ కేజ్, తాం క్రూయిజ్ వంటి దిగ్గజ నటులతో నా బ్రదర్ ఎన్టీఆర్ పేరు , నా పేరు కలిపి చూడటం అనేది చాలా ఆనందంగా ఉంది..అంటూ పోస్ట్ చేశారాయన.. దీంతో ఈ హ్యాపీ మూమెంట్‌తోపాటు తన నుంచి ఈ పోస్ట్ రావటంతో అభిమానులు మరింత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రామ్‌చరణ్ పోస్ట్‌చేసిన కొద్దిక్షణాల్లోనే వైరల్ అయ్యింది.

## చరణ్ ఒక గ్లోబల్ స్టార్: ఆనంద్ మహీంద్ర



దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన హిస్టారికల్ బ్లాక్‌బస్టర్ మూవీ ఆర్ఆర్ఆర్..తో ఇందులోనటించిన హీరోలు, సంగీత దర్శకుడు అంతా గ్లోబల్‌గా భారీ రీచ్‌ను సొంతం చేసుకున్నారు. తాజాగా రామ్‌చరణ్ పేరు అంతర్జాతీయ స్థాయిలో మూడు, నాలుగు రోజులుగా సెన్సేషన్ అవుతోంది.. దిగ్గజ ఇంటర్నేషనల్ మీడియాసంస్థల నుంచి పిలుపురావటం, పలు హాలీవుడ్ అవార్డుల వేడుకల్లో చరణ్‌ను ప్రెజెంటర్‌గా ఆహ్వానించటం తెలిసిందే.. దీంతో అభిమానులు గ్లోబల్ స్టార్‌గా పిలుస్తున్నారు. కాగా దేశ ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర రామ్‌చరణ్‌పై తాజాగా పెట్టిన పోస్ట్ వైలర్ అవుతోంది. ఆయన హాజరైన ఇంటర్వ్యూపై మాట్లాడుతూ, ' ఈ మనిషి ఒక గ్లోబల్ స్టార్ ఇది పీరియడ్' అంటూ సింగిల్‌లైన్‌లో భారీ హైని అయితే మెగాఫ్యాన్స్‌కు అందించారు. దీంతో ఈ పోస్ట్ మరింత క్రేజీగా మారింది.. చెర్రీ అభిమానులైతే దీన్ని బాగా ఎంజాయ్ చేస్తున్నారు.

## మిథున్ చక్రవరి తనయుడు హీరోగా 'నేనెక్కడున్నా'

బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి తెలుగు చిత్రసీమకు హీరోగా పరిచయం అవుతున్నారు. మాధవ్ కోదాడ దర్శకత్వంలో ఆయనకు తొలిచిత్రమిది.. ఇందులో ఎయిర్‌టెల్ ఫేమ్ సశాచెత్రి హీరోయిన్‌గా నటిస్తోంది..కెవిఆర్ సమర్పనసలో మారుతి






శ్యాం ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు ఈచిత్రం టైటిల్‌ను వెల్లడించటంతోపాటు పోస్టర్, టీజర్‌ను విడుదల చేశారు. నేనెక్కడున్నా ..టైటిల్, టీజర్ విడుదల అనంతరం సురేష్‌బాబు మాట్లాడారు.. టీజర్ చాలా ఆసక్తికరంగాఉందన్నారు. కథ బాగుంటే కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలకు, ఇలాంటి కొత్త ప్రయత్నాలుకు ప్రేక్షకుల ఆదరణ లభిస్తుంద న్నారు. సినిమా విజయం సాధించాలని కోరుకుం టున్నట్టు తెలిపారు. చిత్ర దర్శకుడు మాధవ్ కోదాడ మాట్లాడుతూ, జర్నలిజం, రాజకీయం నేపథ్యంలో వస్తున్న థ్రిల్లర్ మూవీ అన్నారు. ఊహించని మలుపులతో సినిమా ఉంటుందన్నారు. చిత్ర నిర్మాత మారుతి శ్యాంప్రసాద్‌రెడ్డి మాట్లా డుతూ, సినిమా చిత్రీకరణపూర్తయిందని, ప్రస్తు తం సెన్సార్ సన్నాహాల్లో ఉన్నామని త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు.

## 'మారుతినగర్ సుబ్రహ్మణ్యం'

కథలో ముందుండి, కథను ముందుకు నడిపించే నాయకుడిని కథానాయకుడు అంటారు. విలక్షణ నటుడు రావు రమేష్ తొలిసారి ఆయన నాయకుడిగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. ఆయన పోషించబోయేది రెగ్యులర్ హీరో రోల్ మాత్రం కాదు. కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమా చేయటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మధ్యకాంలో ప్రేక్షకులుకంటెంట్ బేస్డ్ సినిమాలను ఆదరిసు






న్నారు. హిందీలో ఆయుష్మాన్ ఖురానా, రాజ్‌కుమార్ రావు, నవాజుద్దీన్ సిద్దిఖీ వంటి నటులు చేసే సినిమాల తరహాలో ఈసినిమా ఉండబోతోంది.. రావు రమేష్ టైటిల్ పాత్రలో పీబిఆర్ సినిమాస్ సంస్థ ప్రొడక్షన్ నెం.2గా రూపొందుతోంది.. ఈచిత్రానికి మారుతినగర్ సుబ్రహ్మణ్యం టైటిల్ పెట్టారు. పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ మూవీస్ పుష్ప, కేజీఎఫ్ , ధమాకా తర్వాత ఆయన ఫుల్ లెంగ్త్ రోల్ చేస్తున్న చిత్రమిది.. ఇందులో నటి ఇంద్రజ కీలకపాత్రలో నటిస్తున్నారు.లక్ష్మణ్ కార్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. దర్శకుడు లక్ష్మణ్ కార్య మాట్లాడుతూ, వినోదాత్మక కుటుంబ కథాచిత్రమన్నారు. రావు రమేష్‌గారు లీడ్‌రోల్ చేయటానికి అంగీకరించటం మా ఫస్ట్ సక్సెస్ అన్నారు. కథ నచ్చి ఆయన ఓకే చేశారన్నారు. నడి వయసులో ఉన్న మధ్యతరగతి నిరుద్యోగ జీవితంలో క్షణక్షణం జరిగే ట్విస్టులతో రెండు గంటల పాటు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందన్నారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

## సినిమా పూర్తయ్యే వరకూ తలస్నానం చేయలేదు: రితిక సింగ్

జాతీయ అవార్డు గ్రహీత, 'గురు' సినిమా పేమ్ రితిక సింగ్ ప్రధానపాత్రలో రూపందిన సర్వైవల్ క్రైమ్‌థ్రిల్లర్ డ్రామా 'ఇన్ కార్'.. ఇన్‌బాక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై అంజుమ్ ఖురేషీ, సాజిద్ ఖురేషి నిర్మిస్తున్న ఈచిత్రానికి హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు. పాన్‌ఇండియా స్థాయిలో రూపొందిన ఈచిత్రంలో సందీప్ గోయత్, మనీష్ ఝుంజోలియా, జ్ఞాన్ ప్రకాష్ కీలకపాత్రల్లో నటిస్తుననఆనరు. యదార్ధ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈచిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రాన్ని మార్చి 3న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా రితికసింగ్ మీడియాతో మాట్లాడారు. చాలా సీరియస్, కంప్లీట్ రాఫిల్మ్ అన్నారు. ఈసినిమా షూటింగ్ చాలా డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ అన్నారు. చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు. ఈపాత్ర చేసే అవకాశం ఇచ్చిన దర్శకుడు




హర్షకు ధన్యవాదాలు అని తెలిపారు. చాలా భావోద్వేగానికి గురిచేసిన చిత్రమన్నారు. చివరి క్షణం వరకు పోరాడే పాత్ర చేశానని వివరించారు. కొన్ని సీన్లు చేస్తున్నపుడు టీం అంతా ఏడ్చేసిందన్నారు. అందరూ చూడా ల్సిన సినిమా అని అన్నారు. దాదాపు షూటింగ్ కార్‌లో చేశామని, ఈ కథకు కంటిన్యూటీ చాలా ముఖ్యవని, ఈసినిమా పూర్తయ్యే వరకూ తలస్నానం చేయలేదన్నారు. దర్శకుడు హర్షవర్ధన్ మాట్లాడుతూ, యదార్ధ సంఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమన్నారు. సమాజంలో కొందరు మహిళలు మానసికంగా, శారీరకంగా ఎలా హింసకు గురవుతున్నారో చూపించామన్నారు. రితిక సింగ్ అద్భుతంగా నటించారని, ఇది ఒక సవాల్‌తో కూడుకున్న పాత్ర అన్నారు. ఈసినిమా కోసం దాదాపు 32 రోజులపాటు ఆమె తలస్నానం చేయకుండా ఒకే డ్రెస్‌తో ఉన్నారని అన్నారు. చాలా అంకితభావంతో నటించారని అన్నారు. ఈసినిమాతో తప్పకుండా ఆమెకు మరో జాతీయ అవార్డు వస్తుందనే నమ్మకం ఉందన్నారు ఈచిత్రంలో రితిక సింగ్‌తోపాటు సందీప్ గోయర్, మనీష్ ఝుంజోలియా, జ్ఞాన్ ప్రకాష్ తదితరులు నటిస్తున్నారు.


## 'భీమదేవరపల్లి బ్రాంచి' టీజర్

ఎబి సినిమాస్ మరియు నిహాల్ ప్రొడక్షన్స్ పతాకంపై అంజి వల్గుమాన్, రాజవ్వ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ కీర్తి లత గౌడ్, అభిరామ్ , రూప శ్రీనివాస్, సాయిప్రసన్న నటీనటులుగా రమేష్ చెప్పాల దర్శకత్వంలో డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజానరేందర్ చెట్లపెల్లి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి.. ఇంతకుముందు ఎంతో మంది దర్శకులు, నిర్మాతలు



స్వయంగా రామ్‌గోపాల్‌వర్మ తన సినిమాలో నటించమని అడిగినా నో చెప్పిన ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్‌నాగేశ్వర్ , సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ , నేతలు అద్దంకి దయాకర్ ఈ చిత్రంలో నటిస్తుండటం విశేషం.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌నుతాజాగా తెలంగాణ మంత్రి కెటిఆర్ చేతులమీదుగా ఆవిష్కరించజేశారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడారు.. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం టీజర్‌ను చూసి చాలా ఇంప్రెస్ అయ్యానని అన్నారు. అలాగే మంచి మెసేజ్ ఉన్న సినిమా అని తెలుస్తోందన్నారు. పూర్తిసినిమాను తప్పకుండా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత డాక్టర్ బత్తిని కీర్తి లత గౌడ్ మాట్లాడుతూ, ఈచిత్రం ప్రేక్షకులకు ఎంతగానో రీచ్ అవుతుందన్నారు.

## 'దాస్ కా ధమ్కీ' షూటింగ్ కంప్లీట్



డైనమిక్ హీరోవిశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియా చిత్రం 'దాస్ కా ధమ్కీ' అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందిస్తున్నారు. విశ్వక్ ఈచిత్రానికి కథానాయకుడు, దర్శకుడు, నిర్మాత కూడా.. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్‌కు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తున్నారు. శనివారంతో ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది.. త్వరలో రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయనున్నామని మేకర్స్ తెలిపారు. ఇప్పటి వరకూ విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచిస్పందన వచ్చింది. పాటలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి.. ట్రైలర్ నేషనల్ వైడ్‌గా ట్రెండన అవుతోంది.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్నఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్ నటిస్తున్నారు.

## 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు' రిలీజ్ డేట్



ఫ్యామిలీ కథాచిత్రాలకు కేరాఫ్ గా నిలిచిన స్టార్ డైరెక్టర్ ఎస్వీ.కృష్ణారెడ్డి. తాజాగా తెరకెక్కించిన చిత్రం 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు'.. కె. అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్ , ప్రఖ్యాత బ్యానర్ కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, మీనా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బిగ్‌బాస్ ఫేం సోహెల్, మృణాళిని హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈసినిమా మార్చి 3న ప్రేక్షకుల ముందకు రాబోతోంది.. ఇతర పాత్ర ల్లో ఇండస్ట్రీలోని ప్రముఖ నటీనటులు కన్పించనున్నారు.. తన చిత్రాలకు కథ,స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం వహించే ఎస్వీకృష్ణారెడ్డి ఈచిత్రానికి మాటలు కూడ రాయటం విశేషం.. సునీల్, కృష్ణ భగవాన్, సన, ప్రవీణ్, సప్త గిరి, అజయ్‌ఘోష్, రాజా రవీంద్ర, సురేఖవాణి, పృధ్వీ,చలాకీ చంటి, సూర్య నటిస్తున్నారు.





# ఎండాకాలం వస్తోంది.. మొక్కలు జాగ్రత్త

**చలిగాలులు కాస్త తగ్గాయో లేదో.. భానుడు తన ప్రతాపం చూపించేస్తున్నాడు. రాబోయే నెలల్లో మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే ఇప్పుడే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**

- సక్యులెంట్లు, కాక్టస్, పద్దుతిరుగుడూ, ప్యాన్సీ, ఎడినియం వంటి మొక్కలు సూర్యుడిని ఎక్కువగా ప్రేమిస్తాయి. కాబట్టి ఎండ వల్ల వీటికి పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. అయినా సరే, నేరుగా తగిలే ఎండ నుంచి కాస్తయినా రక్షణ కావాలి. మిగిలినవాటిని పెద్ద చెట్ల నీడలోకి లేదా, కాంతి ఎక్కువగా వచ్చే నీడలోకి ఇప్పుడే మార్చుకోవాలి.
- కుండీలు మార్చడం, మట్టిని వదులు చేయడం వంటివన్నీ వేసవి రాకుండానే చేసుకోవాల్సిన పనులు. ఎరువులు, మందులూ వంటివి వేయడానికి కూడా ఇదే అనువైన సమయం. ఈ కాలంలో ప్రూనింగ్ చేయకపోవడమే మంచిది. ఒకవేళ ఆకులు వేడికి వాడిపోయి గోధుమ రంగులోకి మారుతుంటే.. చనిపోతున్న సూచన అనుకుని కత్తిరించేయొద్దు. చినుకులు పడే వరకూ వేచి చూడండి.
- ఒకవేళ మట్టి సారంగా లేదంటే.. పేడ, కుళ్లిన ఆకుల ఎరువూ వంటివి మట్టిలో కలిపి.. కొన్నాళ్లపాటు అంటే చినుకు పడే కాలం వరకూ అలానే వదిలేయండి. అప్పటికి కొత్త మొక్కలు నాటుకునేందుకు అనువుగా మారుతుంది. అయితే, మధ్యలో ఆ కుండీని నీళ్లతో తడపడం మాత్రం మానేయొద్దు.
- ఫెర్న్, పిటోనియా, మాన్‌స్టెరాస్, కలాథియా వంటి మొక్కలు వాతావరణంలోనూ, మట్టిలోనూ ఎక్కువగా తేమను కోరుకుంటాయి. అందుకే ప్లాంటర్ బేస్ ప్లేట్‌ని గులకరాళ్లతో నింపి నీళ్లుపోసి ఆపై కుండీని పెడితే సరి. లేదా.. మొక్క చుట్టూ పీచుని ఉంచి నీళ్ల పోస్తే సరి.. ఎక్కువ సమయం తేమగా ఉంటాయి.
- ఈ కాలంలో మొక్కలకు నీళ్లెన్ని పోసినా త్వరగా ఆవిరైపోతాయి. లేదా డ్రెయిన్ ద్వారా బయటకు వచ్చేస్తాయి. అందుకే ఒకేసారి కాకుండా తరచూ కొద్దికొద్దిగా నీళ్ల పోయండి. అప్పుడు మొక్కలు కావలసిన తడి అందిస్తాయి. ❑

# తొలి తెలుగు మహిళా శిల్పి..

**ఎన్నో అరుదైన రంగాల్లోకి మహిళలు ఇప్పుడు అడుగుపెడు తున్నారు. కానీ దశాబ్దాల క్రితమే ఆ సాహసం చేశారు దేవగుప్తపు దేవికారాణి ఉడయార్! మగవారే ఎక్కువగా ఉండే శిల్పకళా రంగంలో అడుగుపెట్టి తొలి తెలుగు మహిళా శిల్పిగా నిలిచారు. అంతర్జాతీయ గుర్తింపుతోపాటు ఎన్నో పురస్కారాలూ అందుకున్నారు. 'శిల్ప కళ నాకు జీవనాధారం కాదు.. జీవన విధాన'మంటోన్న ఆవిడని గూర్చి తెలుసుకుందాం..**

శిల్పి సమాధి స్థితిలోకి వెళితేగానీ శిల్పం తయారవదు. అంత ఏకాగ్రత కావాలి. దానిలో నా ప్రయాణం నాలుగు దశాబ్దాలుగా సాగుతోంది. నాన్నకు శిష్యురాలిగా మొదలుపెట్టి, సొంత గుర్తింపు తెచ్చుకునే స్థాయికి ఎదిగా. మాది పశ్చిమగోదావరి జిల్లాలోని నత్తారామేశ్వరం. 30 ఏళ్ల క్రితమే తాడేపల్లిగూడెంలో స్థిరపడ్డాం. నాన్న ఆచార్య శ్రీనాథరత్న శిల్పి ఉడయార్ విదేశాల్లోనూ ఖ్యాతి గడించారు. ఆయన్ని చూసే నాకూ ఆసక్తి కలిగింది. అయిదో తరగతిలో ఉన్నప్పుడు తనిఖీకి స్కూల్ ఇన్‌స్పెక్టర్ వచ్చారు. ఆయనకు బహుమతిగా ఇవ్వడానికని ప్రధానోపాధ్యాయులు నన్నో బొమ్మ గీయమన్నారు. పెన్సిల్‌తో రామానుజాచార్యుల చిత్రం గీస్తే.. అధికారి మెచ్చుకొని బహుమతిగా రూ.5 ఇచ్చారు. అప్పట్లో అది పెద్దమొత్తమే! ఆ ప్రోత్సాహం ఈ రంగంలో కొనసాగడానికి కారణమైంది. పదేళ్లలోపే వినాయకుడు, శివుడి విగ్రహాలు తయారు చేశా. నాకు 13 ఏళ్లకే వివాహమైంది. బాబు పుట్టాక నాన్న వద్ద శిష్యరికం చేస్తూనే ప్రైవేటుగా బ్యాచిలర్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ చదివా.

**ఎన్టీఆర్ మెచ్చుకున్నారు....** ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఉంచడానికి విగ్రహాల తయారీ అవకాశమొచ్చింది. అప్పుడు అన్నమాచార్య, మొల్ల విగ్రహాల తయారీలో నాన్నకు సహాయకురాలిగా ఉన్నా. వాటిని చూసి, ఎన్టీఆర్ ఎంతో మెచ్చుకున్నారు. నాన్న 60 ఏళ్లు వచ్చేవరకూ శిల్పాలు చేశారు. ఆయనకు సహాయకురాలిగా ఉంటూనే సొంతంగానూ తయారుచేశా. అమెరికా, యూకె, సింగపూర్ దేశాల్లోని దేవాలయాల్లో నేను చేసిన విగ్రహాలున్నాయి. మైఖేల్ జాక్సన్ శిల్పాన్ని తయారుచేసి నృత్యదర్శకుడు ప్రభుదేవా, కవి సి.నారాయణరెడ్డిల ద్వారా అమెరికా పంపా. ఢిల్లీ ఆంధ్రాభవన్‌లో ప్రతిష్ఠించిన 8 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహం తయారుచేయడం గొప్పగా భావిస్తా. ఫైబర్, బంగారం, వెండి, కాంస్యం, రాగి, పంచ లోహాలన్నింటితో దాదాపు 7వేల విగ్రహాలు చేశా. సముద్రాల రాఘవాచార్యులు, ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరారావు, ప్రభాకరరెడ్డి, దగుబాటి రామానాయుడు, సల్మాన్‌ఖాన్, దాసరి నారాయణరావు, బాపు, డివిఎస్ రాజు, ఎస్వీ రంగారావు, ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతోపాటు వైఎస్ రాజశేఖరరెడ్డి, కోట్లవిజయభాస్కరరెడ్డి వంటి ఎందరో సినీ, రాజకీయ ప్రముఖుల కాంస్య విగ్రహాలు రూపొందించా. సినీనటి విజయనిర్మల బంగారు పాదాలను తయారు చేసిచ్చా.

**అవే వరించాయి....** పని చేసుకుంటూ వెళ్లడమే నా విధి. పురస్కారాలే వెతుక్కుంటూ వచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ఎన్టీ రామారావు. నారా చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్య, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి నుంచి పురస్కారాలు అందుకున్నా. ఎపి శిల్ప కళారత్న తదితరాలెన్నో వచ్చాయి. నా సంపాదనలో కొంత కళాసంఘాలు, వృద్ధాశ్రమాల నిర్మాణం, నిర్వహణకు అందిస్తున్నా. శిల్ప కళ మరుగున పడకూడదని ఆసక్తి ఉన్నవారికి నేర్పిస్తున్నా. కోల్‌కతా, మహారాష్ట్ర నుంచి 30 మందికిపైగా నా దగ్గర శిక్షణ తీసుకున్నారు. మనవాళ్లకీ నేర్పిస్తుంటా. నేర్చుకుంటూ నా వద్ద పనిచేస్తుంటారు. వాళ్లకి జీతాలూ ఇస్తా. నాకు వాస్తు, జ్యోతిషాల్లోనూ ప్రావీణ్యం ఉంది దేవత, మానవ మూర్తుల విగ్రహాలను చేసేప్పుడు నిష్ఠ తప్పక పాటిస్తా. రోజూ తలస్నానం. ఇంట్లో పూజతోపాటు ఒంటిపూట భోజనం చేస్తా. ఒకసారి తయారీ మొదలుపెడితే చుట్టూ ఏం జరుగుతోందో తెలియని సమాధి స్థితిలోకి వెళ్లిపోతా. తాతలు, నాన్న అంతా పేరు మోసిన శిల్పులే కాబట్టి, ఇబ్బందులేమీ ఎదుర్కోలేదు. అయిదో తరంగా మా బాబు శ్రీనివాస శిల్పి కూడా ఈ రంగంలోకి రావడం ఆనందంగా ఉంది. ❑





## చెలీ చిట్కా



గ్లాసు నీళ్లలో చెంచా మెంతులను నానబెట్టి మర్నాడు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియ మెరుగ్గా ఉంటుంది. ❑

# చికెన్‌తో చిరుతిళ్లు !

ఆదివారం మెనూలో చికెన్ తప్పనిసరి.. ఈ సారి కూరకు బదులు.. చికెన్‌తో ఈ చిరుతిళ్లు చేసి చూడండి. మీ పిల్లల ముఖాలు వెలిగిపోకపోతే అడగండి.



## నగ్గెట్స్..

**కావలసినవి:** బోన్‌లెస్ చికెన్-పావుకిలో, వెల్లుల్లి పేస్ట్-చెంచా, మిరియాల పొడి-అరచెంచా, మైదా-కప్పు, కారం- చెంచాన్నర, బ్రెడ్‌క్రంబ్స్- కప్పున్నర, పెరుగు-అరకప్పు, అల్లంపేస్ట్- చెంచా, ఉప్పు- తగినంత, గుడ్లు- రెండు, మిక్స్‌ హెర్బ్ పౌడర్-చెంచా, నూనె- వేయించడానికి తగినంత, గార్లిక్ పౌడర్- అరచెంచా.

**తయారీ :** ఒక గిన్నెలో పెరుగు తీసుకుని అందులో ఉప్పు, మిరియాలపొడి, అల్లం, వెల్లుల్లిపేస్ట్,చెంచా కారం వేసి బాగా కలిపి, శుభ్రం చేసిన చికెన్‌ని వేసి ఫ్రిజ్‌లో గంటన్నంపాటు ఉం చాలి. ఈలోపు మూడు వేర్వేరు పాత్రలు తీసుకుని ఒకదానిలో గిల క్కొట్టిన గుడ్లసొన తీసు కోవాలి. మరొకదానిలో మైదా తీసుకుని దానిలో ఉప్పు, గార్లిక్ తీసుకుని కదానిలో గిలక్కొట్టిన గుడ్లసొన తీసుకోవాలి. మరొకదానిలో మైదా తీసుకుని దానిలో ఉప్పు, గార్లిక్ పౌడర్, అరచెంచా కారం, మిక్స్‌ హెర్బ్ పౌడర్ వేసి కొద్ది నీళ్లతో కలిపిపెట్టుకోవాలి. మరొక గిన్నెలో బ్రెడ్ క్రంబ్స్ పొడి వేసుకోవాలి. చికెన్ ముక్కలని ముందుగా గిలక్కొట్టిన గుడ్డు సొనలో ముంచి తర్వాత మైదాలో ఆ తర్వాత బ్రెడ్‌పొడిలో దొర్లించాలి. వీటిని నూనెలో వేయించుకోవాలి. కరకరలాడే చికెన్ నగ్గెట్స్‌ని పిల్లలు ఇష్టంగా తింటారు.



## స్ప్రింగ్‌రోల్స్..

**కావాల్సినవి :** చిన్న ముక్కలుగా తరిగిన చికెన్- అర కప్పు, స్ప్రింగ్‌రోల్ ర్యాపర్లు-ఆరు, నూనె- తగినంత, సన్నగా తరిగిన అల్లం-చెంచా, వెల్లుల్లి పలుకులు-చెంచా, సన్నగా తరిగిన అల్లం-చెంచా, వెల్లుల్లి పలుకులు-చెంచా, సన్నగా తరిగిన క్యాబేజీ-పావుకప్పు, క్యారెట్ తురుము-పావుకప్పు, సోయాసాస్-చెంచా, ఉప్పు-రుచికి తగినంత మిరియాలపొడి-చెంచా, ఉల్లికాడలు-రెండు, వెనిగర్ చెంచా, చిల్లీఫ్లేక్స్-చెంచా, రోల్స్‌ని అతికించడానికి-కొద్దిగా కార్న్‌ఫ్లోర్ నీళ్లు కలిపినది.

**తయారీ :** నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో కొద్దిగా నూనెపోసి.. క్యారెట్, క్యాబేజీ తరుగు వేసి వేయించుకోవాలి. తర్వాత చికెన్ ముక్కలు, సోయాసాస్, ఉప్పు, మిరియాలపొడి, చిల్లీఫ్లేక్స్ కూడా వేసి బాగా వేయించుకోవాలి. చివరిగా ఉల్లిపొరక కూడా వేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్ప్రింగ్‌రోల్ షీట్లు తీసుకుని వాటిల్లో వేయించిన మిక్చర్‌ని ఉంచి రోల్ మాదిరిగా చుట్టి కార్న్‌ఫ్లోర్ పేస్ట్‌తో అన్నివైపులా గట్టిగా అతికించుకోవాలి. ఇప్పుడు వాటిని నూనెలో వేయించుకుంటే స్ప్రింగ్‌రోల్స్ సిద్ధం.



## పకోడి ..

బోన్‌లెస్ చికెన్- అరకిలో, అల్లం తరుగు-చెంచా, పచ్చిమిర్చి- రెండు, జీలకర్ర పొడి- చెంచా, ధనియాలపొడి- చెంచా, కొత్తిమీర తరుగు - చెంచా, కారం-చెంచా, నూనె-వేయించడానికి సరిపడ, ఉప్పు తగినంత, శనగపిండి-100గ్రా. మొక్కజొన్నపిండి-చెంచా, వంట సోడా- పావుచెంచా, నీళ్లు-సరిపడ.

**తయారీ :** ఒకపాత్రలో తగిన పరిమాణంలో తరిగిన చికెన్ ముక్కలు, ఆల్లం తరుగు, పచ్చిమిర్చి, ముక్కలు, ఉప్పు, జీలకర్రపొడి, ధనియాలపొడి, కారం వేసి బాగా కలిపి అరగంట ఫ్రిజ్‌లో ఉంచాలి. ఆ తర్వాత దీనిపై తగినంత ఉప్పు, శనగపిండి, మొక్కజొన్నపిండి, వంటసోడా వేసి తగినన్ని నీళ్ల వేసి కలుపుకోవాలి. ఒక కడాయిలో తగినంత నూనె తీసుకుని పకోడీలా మాదిరిగా వేయించుకోవడమే.



## కబాబ్స్..

**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-పావుకిలో, పెరుగు- మూడు చెంచాలు, నూనె-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, నిమ్మరసం-చెంచాన్నర అల్లంవెల్లుల్లి పేస్ట్-ఒకటిన్నర చెంచా, గరంమసాలా-చెంచా, కారం-చెంచా, ఉల్లిపాయ- ఒకటి, క్యాప్సికం-ఒకటి.

**తయారీ:** ఉల్లిపాయ, క్యాప్సికమ్‌ని పెద్ద ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి. వీటితోపాటు ఒక పాత్రలో పైన చెప్పిన అన్నింటిని కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో కనీసం నాలుగు గంటలపాటైనా ఉంచాలి. తర్వాత కబాబ్స్ న్యూయర్స్‌కి చికెన్, ఉల్లిపాయముక్కలు, క్యాప్సికం ముక్కల్ని ఒకదాని తర్వాత ఒకటి గుచ్చి గ్రిల్‌పై అన్ని వైపులా కాల్చు కోవాలి. ఇష్టమున్నవారు పైన బటర్ రాసుకుంటే బాగుంటుంది. సన్నసెగమీద పావుగంట పాటు కాలిస్తే ముక్క ఉడికి రుచిగా ఉంటుంది.



## మోమో ..

**కావాల్సినవి:** మైదా-400 గ్రా, నూనె-చెంచా, ఉల్లిపాయ-ఒకటి, అల్లం - చిన్నముక్క, నీళ్లు- తగినన్ని, అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉడికించిన బోన్‌లెస్ చికెన్-300 గ్రా, పచ్చిమిర్చి-ఆరు, ఉప్పు-తగినంత, సోయాసాస్- రెండు చెంచాలు, మిరియాలపొడి- అరచెంచా, కారం - చెంచా.

**తయారీ :** బోన్‌లెస్ చికెన్‌ని కొద్దిగా ఉప్పు, మిరియాలపొడి, అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసుకుని ఉడికించి. చిన్నముక్కలుగా చేసుకోవాలి. అలాగే మైదాలో నూనె, ఉప్పు వేసుకుని చపాతీపిండిలా కలుపుకోవాలి. ఈ పిండిని మోమోల సైజ్‌ని బట్టి చిన్న చిన్న చపాతీల్లా చేసి పెట్టుకోవాలి. ఒక పాత్రలో ఉడికించిన చికెన్ తీసుకుని దీనిలో ఉల్లిపాయముక్కలు, అల్లం తరుగు, పచ్చిమర్చి తరుగు, కారం, తగినంత ఉప్పు, సోయాసాస్, మిగిలిన మిరియాలపొడి, అల్లంవెల్లుల్లిపేస్ట్ కూడా వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడీ మిశ్రమాన్ని..చపాతీల్లా ఒత్తుకున్న వాటిల్లో కొద్దిగా ఉంచి అంచులని మూసేయాలి. వీటిని ఇడ్లీ పాత్రలో పెట్టి 20 నిమిషాలు ఉడికిస్తే వేడివేడి మోమోలు సిద్ధమవుతాయి. ❑

# తరచూ పారాసిటమాల్ వాడవద్దు


చాలా మంది వెన్నునొప్పికీ, నడుమునొప్పికి లాంటి నొప్పులకు పారాసిటమాల్ (అసిటమైనోఫెన్) తీసుకుంటూ ఉంటారు. హానిలేని మందుగా చాలామంది వైద్యులూ దీన్ని ఫస్ట్‌లైన్ ఆఫ్ ట్రీట్‌మెంట్‌గా ఇస్తూ ఉంటారు. నిజానికి తరచూ పారాసిటమాల్ వాడటం కూడా అంత మంచిది



కాదంటున్నారు. ఆస్ట్రేలియా అధ్యయనవేత్తలు. దాదాపు 1500 మంది వ్యక్తులపై నిర్వహించిన అధ్యయనంలో ఆ విషయం తేటతెల్లమైంది. నడుము వెన్నునొప్పితో బాధపడుతూ ఉన్న ఆ గ్రూపు లోని కొందరికి పాఆసిటమాల్ ఇచ్చారు. ఇంకొందరికి కూడా పారాసిటమాల్ మాత్రం ఇచ్చారు కానీ నిజానికి అందులో ఏ మందూ లేదు. అంటే అసిట మైనోఫెన్ మందు లేకుండా జాగ్రత్త తీసుకున్నారన్నమాట. పదిహేడు రోజుల తర్వాత పరీక్షించి చూడగా.. నిజానికి మందు తీసుకున్న వారిలోనూ, మందుతీసుకోకుండా కేవలం 'ప్లాసెబో' ఎఫెక్ట్‌తో ఉపశమనం పొందినవారిలోనూ పెద్దగా తేడా ఏదీ లేదని అధ్యయనవేత్తలు గుర్తించారు. అందుకే నడుము, వెన్ను నొప్పి వచ్చినప్పుడు పైపూత మందులు లేదా ఫిజియో వ్యాయామాలే మంచి వంటున్నారు నిపుణులు. ఈ అధ్యయన ఫలితాలు 'ల్యాన్సెట్' అనే జర్నల్‌లో ప్రచురిత మయ్యాయి.❑

## అంతర్వాణి

# మంచి మార్గంలో పయనించు..



"Enjoy every moment death is an unexpected" 'మరణం ఊహించనిది ప్రతి క్షణాన్ని ఆస్వాదించండి' మరోవిధంగా చెప్పాలంటే చావు ఎప్పుడొస్తుందో తెలియదు కాబట్టి జీవితాన్ని ఎంజాయ్ చేయండి. నిజమే 2020 సంవత్సరం నుంచి మరణం మనకు ఎప్పుడు ఎంత త్వరగా సంభవిస్తుందో తెలియదు. కరోనా మొదటి, రెండవ వేవ్‌లలో ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది మరణించారు. సంవత్సరం నుంచి రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం జరుగుతూనే వుంది. ఈరెండు దేశాల్లో సైనికులతో సహా, అనేకు లు మరణించారు. ఇటీవల టర్కీ, సిరియా దేశాల్లో భూకంపంతో వేలాది మంది చనిపోయారు. ఇంకా ఆ దేశాల్లో భూకంపం భయం వెంటాడుతూనే వుంది. భారతదేశానికి కూడా భూకంపం ప్రమాదం పొంచివుందని వార్తలొస్తున్నాయి. రోగాలు, ప్రమాదాలు, ఆత్మహత్యలు, హత్యలు వెరసి ఎప్పుడూ ఊహించనివిధంగా ఇటీవల ప్రజలు మరణిస్తున్నారు. 'యెహోవాయందు భయభక్తులు కలిగియుం డుట జీవపు ఊట, అది మరణపాశములలో నుండి విడిపించును' (సామె 14:27), 'అపాయము రాగా భక్తిహీనుడు నశించును మరణకాలమందు నీతిమంతునికి ఆశ్రయము కలదు' (సామె 14:32). దేవుడిని నిజమైన విశ్వాసంతో వెంబడించేవారికి ఇదొక్కటే ఆదరణ, ఆశ్రయం, ధైర్యం, ఒక గొప్ప నిరీక్షణ. చావు ఎప్పుడొస్తుందో తెలియదని 'నా ప్రాణమా తినుము, తాగుము, సుఖించుము' అనేవిధంగా పాపంలో మునిగితేలిపోతున్న వారెందరో ఉన్నారు. మత్తుపదార్థాలు, దోపిడీ, మితిమీరిన లైంగిక వాంఛలతో నేడు పాపం విషసర్పంలా చిమ్ముతున్నది. హ్యాపీ, జాలీ, ఎంజాయ్ ముసుగులో ఏం చేస్తున్నారో తెలియని మత్తులో జోగుతున్నవారెందరో ఉన్నారు. అయితే దేవుడియందు భయభక్తులు గలవారు దేవుడి నీతిలో జీవించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈలోకం మాలిన్యం అంటకుండా, ఆకర్షించే చెడువ్యసనాల జోలికి వెళ్లకుండా తమనుతాము కాపాడుకుంటున్నారు. అయితే ఆధునిక టెక్నాలజీ సౌకర్యాలతో వయసుతో బేధం లేకుండా అనేకులు పాపంవైపు పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. మనకు ఒక తీర్పు ఉందనే సంగతి మర్చిపోకూడదు. మనం ఏవిధంగా జీవించినా ఈలోకంలో ప్రశ్నించేవారు లేరు. కానీ చనిపోయిన తర్వాత వాటి ఫలాన్ని అనుభవించాలి. నిజదేవుడైన యేసుక్రీస్తును సొంతరక్షకుడిగా అంగీకరించి, ఆయనను వెంబడించేవారు నిత్యరాజ్యానికి చేరుకుంటారు. ఆయనే మార్గం, సత్యం, జీవం. యేసుక్రీస్తు నామంలో తప్ప మరొక నామంలో రక్షణ లేదు. కాబట్టి మనసులో దేవుడిని సొంత రక్షకుడిగా అంగీకరించి, ఇకనుంచైనా నీతిమంతులుగా జీవించేందుకు ఒక మంచి నిర్ణయం తీసుకుంటే నిత్యరాజ్యం మనకోసం ఎదురుచూస్తోంది.

-పి.వాణిపుష్ప

# ఇంటి పనే వ్యాయామంగా..

ఇల్లాలిగా.. ఇంటిపనులు చేయడంతోనే తీరిక ఉండటం లేదు. ఇక వ్యాయామానికి సమయం ఎక్కడ కేటాయిస్తారు అంటారు చాలామంది మహిళలు. అలాంటప్పుడు ఇంటినే జిమ్‌గా మార్చేసెకోండి. అదెలాగంటారా..



- ఉదయం లేచిన వెంటనే పని మొదలు పెట్టేయొద్దు. శరీరం మొత్తం సాగేలా స్ట్రెచ్ చేయండి. కనీసం నాలుగైదు సార్లు ప్రశాంతంగా మేడమెట్లు ఎక్కిదిగండి. టెర్రస్‌పైనె, పెరట్లోనో ఉన్న మొక్కలకు నీళ్లపట్టండి. కాస్త శరీరానికి శ్రమ అందుతుంది. ఆపై చక్కగా ఓ గ్రీన్‌టీ ఆస్వాదించి మీ రొటీన్‌లోకి వెళ్లిపోండి.
- రోజులో కనీసం నలభైఐదు నిమిషాలు కసరత్తులకు కేటాయించుకుంటే చాలు. ప్రతి పది నుంచి ఇరవై సెకన్ల సమయం విరామం తీసుకుంటూ ఒక్కో తరహా వ్యాయామానికి ఒక్కో ఇంటిపనిని ఎంచుకోండి. ఒత్తిడిని వదిలపెట్టి వీటిని పూర్తి చేయండి. వేగంగా నడవడం, నడుము వంచి పనిచేయడం వంటవన్నీ మేలు చేసేవే.
- కింద నున్న వస్తు వుని పైన పెట్టాలన్నా.. పైన ఉన్న వస్తువుని కిందకు దింపాలన్నా కూడా వేగంగా ఒకటికి రెండు సార్లు ఆ పని చేయండి. స్క్వాట్ చేసిన ఫలితం అందుతుంది. మునివేళ్లపై నిలబడి పైనున్న వస్తువుల్ని అందుకోవడానికి ప్రయత్నించండి. దీనివల్ల శరీరాన్ని బ్యాలెన్స్ చేసుకోగలరు. ఇలా చేయం ల్ల కాలి కండరాలతో పాటు పొట్ట కండరాలూ చురుగ్గా స్పందిస్తాయి. అదనంగా పేరుకున కొవ్వూ కరిగిపోతుంది. ❑

## రచనలకు ఆహ్వానం

మార్చినెల 8వ తేదీన 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా మహిళల సమస్యలు, వాటి పరిష్కారాలు, మహిళలు సాధిస్తున్న విజయాలు, ప్రస్తుత మహిళల స్థితిగతులపై వ్యాసాలు రాసి పంపించగలరు. పేపర్‌కు ఒకసైడు మాత్రమే, నాలుగు పేజీలకు మించకుండా రాయగలరు. వీటిని 'చెలి'పేజీలో ప్రచురిస్తాం.

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్ : cheli@vaartha.com

# ఈ ఐదుగురు క్రికెటర్లే ఐపిఎల్ హీరోలు!

## బిసిసిఐ మాజీ బాస్ దాదా జోస్యం




**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఐపిఎల్‌లోనే కాకుండా భవిష్యత్తు ఐపిఎల్‌లో కూడా ఐదుగురు ఆటగాళ్లు స్టార్లుగా ఉంటారని బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ ప్రకటించాడు. టాటా ఐపిఎల్‌ను వీరు మరింత గొప్పగా మారుస్తారని దాదా చెప్పాడు. సూర్యకుమార్‌యాదవ్ తన లిస్టులో టాప్‌ప్లేస్‌లో ఉన్నాడన్నాడు. పృథ్వీషా చాలా ట్యాలెంట్ ఉన్న ప్లేర్ అని టి20 ఫార్మాట్‌లో అతడు అద్భుత ఆటగాడని అన్నాడు. అలాగే రిషబ్‌పంత్‌కూడా. ఇప్పుడే ప్రపంచం ఆతని కాళ్లదగ్గర ఉందని, అందుకే రిసబ్‌పంత్ నెంబర్‌టూ అని అన్నాడు.

అలాగే రుతురాజ్‌గైక్వాడ్‌పై ఒక లుక్కేసి ఉంచాలన్నాడు. ఈ ముగ్గురు బ్యాటర్లను అందరూ గమనించాలని దాదా చెప్పాడు. వీళ్లంతా కూడా తమ టాప్‌క్లాస్ ఆటతో పాపులర్ అయిన వాళ్లేనని చెప్పాడు. ఇప్పటివరకూ ఐపిఎల్‌లో 63 మ్యాచ్‌లు ఆడిన షా 12 అర్ధసెంచరీలతో 1588 పరుగులుచేసాడు. గత ఏడాది ఐపిఎల్‌లో పది మ్యాచ్‌ల్లో 283 పరుగులుచేసాడు. ఇక యాక్సిడెంట్‌కారణంగా ఐపిఎల్‌లో పంత్ ఆడటంలేదు. గత ఏడాది 14 మ్యాచ్‌ల్లో 340 పరుగులుచేసాడు.

తన కెరీర్‌లో మొత్తం 98 ఐపిఎల్‌మ్యాచ్‌ల్లో 2838 పరుగులుచేసాడు. గైక్వాడ్ అయితే గత సీజన్‌లో ఆరెంజ్‌క్యాప్‌కూడా సాధించాడు. కెరీర్‌లో 36 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడిన అతడు 1207 పరుగులుచేసాడు. వీటిలో పది అర్ధశతకాలు ఒకసెంచరీ ఉంది. ఇక బౌలర్లపరంగా చూస్తే ఆరెంజ్ ఆర్మీ పేస్‌గుర్రం ఉమ్రాన్ మాలిక్‌కూడా సూపర్‌స్టార్ అవుతాడని గంగూలీ జోస్యంచెప్పాడు. ఆతడు కనుక ఫిట్ ఉంటే దుమ్ముదులుపుతాడన్నారు. భవిష్యత్తులో ఉమ్రాన్‌కచ్చితంగా బడా ప్లేయర్ అవుతాడని స్పష్టంచేసాడు. ఐపిఎల్‌లో నిలకడగా 150 కిలోమీటర్లపైగా వేగంతో బంతులువేస్తూ అందరి దృష్టిని ఉమ్రాన్ ఆకర్షించాడు. ఇక చివరిలో శుభ్‌మన్‌గిల్‌కూడా మంచి భవిష్యత్తు ఉన్న ఆటగాడేనన్నాడు.

గత ఏడాది గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌గా వచ్చిన గిల్ 16 మ్యాచ్‌ల్లో నాలుగు అర్ధసెంచరీలతో 483 పరుగులుచేసాడు. ఇక మొత్తం సూర్యతోపాటు పృథ్వీషా, రిషబ్‌పంత్, రుతురాజ్‌గైక్వాడ్, ఉమ్రాన్ మాలిక్, శుభ్‌మన్‌గిల్ ఈ ఐదుగురికి ఐపిఎల్‌లో మంచి భవిష్యత్తు ఉందని గంగూలీ జోస్యం చెప్పాడు.



## ఆరుపరుగుల తేడాతో ఇంగ్లీష్‌జట్టుపై సఫారీ మహిళల విక్టరీ

**కేప్‌టౌన్:** మహిళల టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా చరిత్రసృష్టించింది. సెమీఫైనల్‌లో ఇంగ్లండ్‌పై ఆరుపరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది. తొలిసారి టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ముందుగా బ్యాటింగ్‌చేసి నాలుగు వికెట్లనష్టానికి 164 పరుగులుచేసిన దక్షిణాఫ్రికా ప్రత్యర్థిని ఎనిమిది వికెట్ల నష్టంతో 156 పరుగులకేపరిమితంచేసింది. చివరి ఓవర్‌లో ఇంగ్లండ్ విజయానికి 13 పరుగులు అవసరంకాగా దక్షిణాఫ్రికా బౌలర్ ఇస్మాయిల్ ఇంగ్లండ్‌కెప్టెన్ హీథర్‌నైట్‌ను బౌల్డ్‌చేయడంతో ఇంగ్లీష్‌జట్టు ఓటమి ఖాయమయింది. సరైన సమయాల్లో వికెట్లుతీసిన సఫారీ బౌలర్లు జట్టుకు విజయం తెచ్చారు. భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు ఓపెనర్లు డానియెల్లీ వ్యాట్ 30 బంతుల్లో 34, సోఫియా డంక్లీ 16 బంతుల్లో 28 పరుగులతోబోణీచేసారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 5.1 ఓవర్లలోనే 53 పరుగులు జోడించారు. ఓపెనర్లు దూకుడుగా ఆడుతున్న దశలో ఆరో ఓవర్ బౌలింగ్‌చేసిన షబ్నిమ్ ఇస్మాయిల్ ఇంగ్లండ్‌ను దెబ్బతీసింది. మూడు బంతుల వ్యవధిలో సోఫియా ఆలీస్ క్యాప్సీని పెవిలియన్‌కు చేర్చింది. ఈదశలో వ్యాట్, నాట్‌సివెర్‌బ్రంట్ 34 బంతుల్లో 40 పరుగులుచేసింది. మంచి దూకుడు చూపించారు. వ్యాట్ ఔట్ అయ్యాక బ్రంట్ సఫారీ బౌలర్లపై ఎదురుదాడిచేసింది. ఇంగ్లీష్‌జట్టుకు 30 బంతుల్లో 48 పరుగులు అవసరమైన దశలో ఇస్మాయిల్‌బౌలింగ్‌లోమూడుఫోర్లుబాదినబ్రంట్ 14 పరుగులు రాబట్టింది. ఇంగ్లండ్ గెలుపుసమీకరణం 24 బంతుల్లో 34పరుగులుగా మారింది కానీ 16.2 వోవర్‌లోబ్రంట్‌ను డిక్లెర్క్ ఔట్‌చేయడంతో మ్యాచ్‌మలుపు తిరిగింది. తర్వాత ఓవర్‌లో అయబొంగా ఖాకా మూడువికెట్లుతీసి ఇంగ్లండ్‌ను ఒత్తిడిలోకి నెట్టింది. చివరి ఓవర్‌లో హీథర్‌నైట్ బౌల్డ్‌కిఆవడంతో ఇంగ్లండ్ విజయానికి ఏడుపరుగులదూరంలో నిలిచింది. అంతకుముందు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు వోల్వార్ట్ 44 బంతుల్లో 53, తజిమ్‌బ్రిట్స్ 55 బంతుల్లో 68 అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. ఇద్దరూ తొలివికెట్‌కు 13.4 ఓవర్లలో 96 పరుగులుచేసారు. నాలుగుపరుగుల వ్యవధిలోనే మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ మరిజన్నేకప్ 13 బంతుల్లో 27 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. సఫారీజట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 164 పరుగులుచేసింది. దక్షిణాఫ్రికా జట్టు స్వదేశంలో అభిమానులమధ్య ఆదివారం ఆస్ట్రేలియాతో ఫైనల్ ఆడుతుంది.

## తండ్రికోచ్‌గా ఉన్న జట్టును వణికించిన తనయుడు ఆజమ్‌ఖాన్

**కరాచి:** పాకిస్థాన్ సూపర్2023లో ఇస్లామాబాద్‌యునైటెడ్ జట్టు బ్యాటర్ ఆజమ్‌ఖాన్ అదరగొట్టాడు. క్వెట్టా గ్లేడియేటర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో తొమ్మిదిఫోర్లు ఎనిమిది సిక్సులు బాదిన ఆజమ్‌ఖాన్ 42 బంతుల్లోనే 97 పరుగులుచేసాడు. దీనితోముందు బ్యాటింగ్‌చేసిన ఇస్లామాబాద్‌జట్టు 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 220 పరుగులుచేసింది. భారీ కాయుడైన ఆజమ్‌ఖాన్ ఊచకోత కోసిన క్వెట్టాగ్లేడియేటర్స్‌కు తండ్రి మోయిన్‌ఖాన్‌కోచ్‌గా ఉన్నాడు. ఐదోస్థానంలో బ్యాటింగ్‌కువెళ్లిన ఆజమ్‌ఖాన్ ఇన్నింగ్స్ చివరి బంతికి ఔట్ అయ్యాడు. భారీ లక్ష్యంతో



బరిలోకి దిగిన క్వెట్టా గ్లేడియేటర్స్ 26 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఈ దశలో మహ్మద్ హాఫీజ్ 26 బంతుల్లో 48 పరుగులుచేసాడు. కెప్టెన్ సర్పరాజ్ అహ్మద్ 41 పరుగులుచేసి క్వెట్టాను ఆదుకున్నారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 69 పరుగులుజోడించారు. ఇన్నింగ్స్ పదకొండో ఓవర్‌లో హాఫీజ్‌ను ఔట్‌చేసిన ఆఫ్ఘన్‌పేసర్ ఫజల్‌హక్ ఈ జోడీని విడదీశాడు. 26 బంతుల్లో 41పరుగులుచేసిన కెప్టెన్ సర్పరాజ్ షాబాద్ బౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. ఓ ఎండ్‌లో వికెట్లుపడుతున్నా ఇఫ్తికర్ అహ్మద్ 27 బంతుల్లో 39 పరుగులుచేసి మరో ఎండ్‌లో వేగంగా ఆడాడు. 19వ ఓవర్‌లో ఇఫ్తికర్‌నసీమ్‌షాను హాసన్ ఆలీ ఔట్‌చేసాడు. 19.1 ఓవర్లలో క్వెట్టాజట్టు 157 పరుగులకు ఆలౌట్ అయింది. మాజీ క్రికెటర్‌మోయిన్‌ఖాన్‌కుమారుడైన 24 ఏళ్ల ఆజమ్‌ఖాన్ ఇస్లామాబాద్‌యునైటెడ్‌తోపాటు సింధ్‌జట్టు తరపున క్రికెట్ ఆడుతున్నాడు. 2018లో ఆతడు లిస్ట్‌ఏ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. 2021 జులైలో ఇంగ్లండ్‌తోజరిగిన టి20 ద్వారా పాక్‌జట్టులోకిఎంట్రీ ఇచ్చాడు. అదేనెలలో వెస్టిండీస్‌తో టి20 మ్యాచ్ తర్వాత మళ్లీ ఆతడికి పాక్‌తరపున ఆడే అవకాశం రాలేదు.

## ఎన్నో విక్టరీలు తెచ్చినా ఫెయిల్యూర్ కెప్టెన్ అనే అన్నారు!: కోహ్లీ భావోద్వేగం

**బెంగళూరు:** టీమిండియా కెప్టెన్‌గా జట్టుకు ఎన్నో విజయాలు అందించినా ఇప్పటికీ కోహ్లీని ఫెయిల్యూర్‌కెప్టెన్ అనే పేర్కొంటుండటం ఫ్యాన్స్‌కు ఆగ్రహం రప్పిస్తోంది. ఐసిసి టైటిల్ సాధించడంలో విఫలం అయినంతమాత్రాన ఫెయిలయినట్లు కాదని ట్రోల్స్‌చేస్తున్నారు. కోహ్లీ సారథ్యంలో2017 ఛాంపియన్స్‌ట్రోఫీ ఫైనల్‌లో పాకిస్థాన్‌చేతిలో ఓటమి పాలయిన భారత్ తర్వాత 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్, ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2021 ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతిలో ఓటమి పాలయింది.టి20 ప్రపంచకప్ 2021లో లీగ్‌దశలోనే టీమిండియా వెనక్కివచ్చేసింది. తర్వాత కెప్టెన్సీ బాధ్యతలనుంచి విరాట్ తప్పుకున్నాడు. ఐసిసి టైటిల్‌ను సాధించనందుకు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు తాజా ఇంటర్వ్యూలో కూడా కోహ్లీచెప్పాడు. ఐసిసి టోర్నీల్లో భారత జట్టును నాకౌట్ దశకు చేర్చినా తనను ఓఫెయిల్యూర్‌కెప్టెన్‌గానే చూసారని కోహ్లీ ఆవేదన వ్యక్తంచేసాడు. ఆర్సీబి జట్టులో పోడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ప్రతికెప్టెన్ తన జట్టుకు ఐసిసి టైటిల్‌ను అందించేందుకు అన్నివిధాలా యత్నిస్తాడని అలాగేనేను 2017ఛాంపియన్స్‌ట్రోఫీ ఫైనల్, 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లోభారత జట్టుకు సారథ్యం వహించానని, జట్టుకు టైటిల్‌ను అందించడానికి నూరుశాతం కృషిచేసినట్లు చెప్పాడు. అయినా ఫెయిల్యూర్‌కెప్టెన్ అని వచ్చిన వ్యాఖ్యలు విమర్శలను తాను లెక్కచేయలేదన్నాడు. కొంతమంది క్రికెటర్లు ఇప్పటికీ కనీసం ప్రపంచకప్ గెలిచిన జట్టులోకూడా లేరు. వారిపరిస్థితి ఎలాఉంటుందో అర్థంచేసుకోండని విరాట్‌అన్నాడు. ఇకమార్చి ఇండోర్‌వేదికగా ఆస్ట్రేలియాతోజరగుతున్న మూడోటెస్టుకు కోహ్లీసిద్ధం అవుతున్నాడు.



## కోహ్లీ కంటే బాబర్ బెటర్!

### డేవిడ్ మిల్లర్ వ్యాఖ్యలపై నెటిజన్ల ఫైర్

**న్యూఢిల్లీ:** ప్రస్తుత ప్రపంచ క్రికెట్‌లో టీమిండియా మాజీ సారథి విరాట్‌కోహ్లీ, పాకిస్థాన్ కెప్టెన్ బాబర్‌ఆజమ్‌లు అత్యుత్తమ క్రికెటర్లు అనడంలో ఎలాంటి సందేహంలేదు. ఎవరికి వారే సాటి అని చెప్పాలి. కొంతమంది మాత్రం కోహ్లీ కంటే బాబర్ మంచి ఆటగాడని, మరికొంతమంది కోహ్లీతో బాబర్‌కు పోలికా అంటూ తమతమ అభిప్రాయాలను చెపుతున్నారు. తాజాగా దక్షిణాఫ్రికా స్టార్‌బ్యాటర్ డేవిడ్ మిల్లర్ కోహ్లీ బాబర్లపై మాట్లాడుతూ బాబర్ కోహ్లీకంటే బెటర్ అని సమాధానం ఇచ్చాడు. బాబర్ ఆజమ్ కవర్‌డ్రైవ్‌షాట్స్ అంటే తనకు చాలా ఇష్టమని మిల్లర్‌చెప్పుకొచ్చాడు. ఇక కోహ్లీ బెటర్ కాదంటూ మిల్లర్‌చేసిన వ్యాఖ్యలపై ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. సోషల్‌మీడియాలో మిల్లర్‌ను దారుణంగాట్రోల్ చేస్తున్నారు. పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో ఆడుతున్నంత మాత్రాన బాబర్‌కు సపోర్ట్ చేస్తావా అంటూ విమర్శలు కురిపించారు. కాగా మిల్లర్‌ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్‌లీగ్‌ముల్తాన్‌సుల్తాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

## కళతప్పిన బులియన్ మార్కెట్


**ముంబై, ఫిబ్రవరి 25:** బంగారం ధరలు నెల రోజుల కనిష్టానికి చేరుకున్నాయి. అయితే బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇదే సరైన సమయమని నిపుణులు సూచిస్తున్నారు. మళ్లీ బంగారం ధరలు పెరిగే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. శనివారం బంగారం ధర రూ.100 తగ్గి హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,510గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,950గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,610గా ఉంది. ఇక బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,850గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.56,560గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 56,510గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాములు 22 క్యారెట్ల ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,510గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,700గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.56,510గా ఉంది. ఇక దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు ఉండే తమిళనాడు రాష్ట్రం లో చెన్నై, మధురై, కోయం బత్తూర్‌లలో బంగారం ధరలు శనివారం 10 గ్రాములు 22 క్యారెట్ల ధర రూ.52,350గా ఉండగా, 10 గ్రాముల



24క్యారెట్ల బంగారం ధర రూ.57,150గా ఉంది. మొత్తంగా చూస్తే ప్రస్తుతం బంగారం ధరలు కిందికి చూస్తున్న పరిస్థితి పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి.

## నెల రోజుల్లో అదానీ టర్నోవర్ రూ.12లక్షల కోట్లు పతనం

**ముంబై, ఫిబ్రవరి 25:** భారతీయ స్టాక్ మార్కెట్‌కు ఎంతో ఘన చరిత్ర ఉంది. ఎన్నో కుంభకోణాలు, సంక్షోభాలను ఎదుర్కొని నిలిచింది. నెల రోజులుగా మార్కెట్లను తీవ్ర నష్టాల్లోకి తీసుకువెళ్తోంది. అంతేకాకుండా అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తోంది. అమెరికా రీసెర్చ్ సంస్థ హిండెన్‌బెర్గ్ అదానీ గ్రూపు కంపెనీల్లో స్టాక్ మ్యానిప్లేషన్ జరుగుతోందంటూ చేసిన ఆరోపణల ఫలితమే ఇదంతా. ఇది జరిగి నెలరోజులు గడుస్తున్నా ఈ వ్యవహారం ఇంకా సెగలు పుట్టిస్తూనేఉంది. జనవరి 24, 2023న అదానీ గ్రూప్ కంపెనీలపై అమెరికా సంస్థ హిండెన్‌బెర్గ్ సంచలన ఆరోపణలు చేసింది. ఇది జరిగి నెల కాగా, ఇప్పటి వరకు ఆ కంపెనీలు రూ.12 లక్షల కోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. హిండెన్‌బెర్గ్ నివేదిక వెలువడే నాటికి గ్రూపు కంపెనీల మొత్తం విలువ రూ.19 లక్షల కోట్లుగా ఉంది. రిలయన్స్, టాటా గ్రూపు సంస్థల కంటే అధిక మార్కెట్ క్యాప్‌తో అదానీ సంస్థలు అప్పటి వరకు దూసుకెళ్లాయి. హిండెన్‌బెర్గ్ విడుదల చేసిన నివేదిక ఒక్కసారిగా అదానీ గ్రూపును షేక్ చేసింది. ఊహించని ఘటనతో డీప్ ఫాల్ మొదలై ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. నెల రోజులు గడచినా నష్టాలకు బ్రేకులు పడడం లేదు. దానికి తోడు ప్రజలతో పాటు పార్లమెంటులో విపక్షాలు కూడా దుమ్మెత్తి పోస్తు న్నాయి. జార్జి సోరోస్ వంటి విదేశీ పెట్టుబడిదారులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అంతర్జాతీయ విపణిలో భారత మార్కెట్ల స్థాయి పడిపోతోంది. గడచిన నెలలో భారీ నష్టాలను అదానీ గ్రూపు చవిచూసింది. వివిధ కంపెనీలు సంవత్సర కనిష్టస్థాయికి చేరాయి. మోజారిటీ సంస్థలు బ్యాక్-టు-బ్యాక్ లోయర్ సర్క్యూట్‌లను టచ్ చేస్తున్నాయి.




## వాణిజ్యం

## ఎన్ఎస్ఇలో మున్సిపల్ బాండ్ సూచీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఎన్ఎస్ఇ అనుబంధ విభాగమైన ఎన్ఎస్ఇ ఇండిసెస్ మొదటి సారిగా మున్సిపల్ బాండ్ ఇండెక్స్‌ను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ల నిధులు సమీకరణ కోసం జారీచేసే మున్సిపల్ బాండ్లను 'నిఫ్టీ ఇండియా మున్సిపల్ బాండ్ ఇండెక్స్' ట్రాక్ చేస్తుంటుంది. అన్ని రకాల మెచ్యూరిటీలు, ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్ క్రెడిట్ రేటింగ్‌ల వివరాలు ఇందులో ఉంటాయి. బెంగళూరులో మున్సిపల్ డెట్ సెక్యూరిటీలపై సెబి నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ సూచీని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సూచీలో 28 మున్సిపల్ బాండ్లు ఉన్నాయి. 10 మున్సిపల్ కార్పొరేషన్లు వీటిని జారీ చేశాయి. ఏఏ క్రెడిట్‌రేటింగ్ విభాగంలో ఉన్నాయి, ఎంత మేర నిధులు చెల్లించాల్సి ఉందనే ఆధారంగా ఒక్కో బాండ్‌కు వెయిటేజీ ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్లు అభివృద్ధి ప్రాజెక్టులకు కావాల్సిన నిధులను ఇలా సెక్యూరిటీల జారీ ద్వారా సమీకరించుకోవచ్చు.




## పాన్, ఆధార్ లింక్‌కి మార్చి 31 తుది గడువు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** దేశంలో ముఖ్యమైన పత్రాల్లో ఒకటైన డాక్యుమెంట్ ఆధార్ కార్డు. ఇక ఆదాయపు పన్నుకు సంబంధించి, అలాగే బ్యాంకు లావాదేవీల్లో ముఖ్యమైన పత్రాల్లో పాన్‌కార్డు. ఆధార్ కార్డు, పాన్ కార్డు విషయంలో నిబంధనలు మరింత కఠినతరం అవుతున్నాఇయ. ఆధార్-పాన్ లింక్ చేయడం తప్పనిసరి అని కేంద్రం పదే పదే చెబుతున్న విషయం విదితమే. ఇప్పటికే ఈ రెండింటిని అనుసంధానం చేసేందుకు గడువు కూడా విధిస్తూ పొడిగిస్తూ వస్తున్నారు. పాన్-ఆధార్ లింక్ చేయకపోతే వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. మీ బ్యాంకు ఖాతా స్థంభించిపోతుంది. మార్చి 31లోగా మీ పాన్‌కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయకపోతే పాన్ చెల్లుబాటు కాదు. దీంతో లావాదేవీలు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీ పాన్ కార్డు యాక్టివ్‌గా ఉండాలంటే ముందుగా ఆధార్‌తో లింక్ చేసి ఉండాలి. పాన్ అనుసంధానం ఈ గడువు మార్చి 31, 2023 వరకు పొడిగించిన విషయం విదితమే. కానీ గడువు పెంచినా, ఏప్రిల్ 1, 2022 నుంచి మీరు మీ పాన్‌ని ఆధార్‌తో లింక్‌చేస్తే పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ మార్చి 29, 2022 నాటి నోటిఫికేషన్ ద్వారా ఈ విషయాన్ని తెలియచేసింది. పాన్‌ను ఆధార్ నంబర్‌తో లిక్ చేయడానికి గడువు మార్చి 31, 2022 నంఇచ మార్చి 31, 2023 వరకు పొడిగించబడింది. జులై 1, 2022 తర్వాత లింక్ చేసినట్లయితే 1000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా గడువులోగా అనుసంధానం చేయకపోయినా కార్డు యాక్టివ్‌గానే ఉంటుంది. కాకపోతే పెనాల్టీ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.





## ఫ్రెషర్స్, సిఇఒల జీతాల్లో భారీ వ్యత్యాసం..



**ముంబై, ఫిబ్రవరి 25:** దేశీయ ఐటి రంగం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఎన్నడూ లేని విధంగా భారీ లాభాలను ఆర్జిస్తోంది. గతంతో పోలిస్తే సంపాదన ఎన్నో రెట్లు పెరిగింది. విదేశాల నుంచి భారీ ఎత్తున ఒప్పందాలు సాధిస్తోంది. అందుకు తగిన విధంగా నిరుద్యోగులకు కొలువులు కల్పిస్తోంది. ఓ ప్రముఖ వెబ్‌సైట్ విశ్లేషణ ప్రకారం, దేశంలోని అతిపెద్ద ఐటి కంపెనీల సిఇఒల జీతాలు ఊహించిన స్థాయిలో పెరిగాయి. కానీ అదే సమయంలో ఫ్రెషర్ల జీతాల్లో అంతగా వృద్ధి కనిపించడం లేదు. 2012లో ఆ సిఇఒల సగటు వార్షిక వేతనం రూ.3.37 కోట్లు కాగా, అది 2022 నాటికి 835 శాతం పెరిగి రూ.31.5 కోట్లకు చేరుకుంది. కానీ ఫ్రెషర్ల వేతనాలు మాత్రం గత పదేళ్ల కాలంలో కేవలం 45శాతం వృద్ధితో రూ.2.45 లక్షల నుంచి రూ.3.5 లక్షలకు మాత్రమే పెరిగాయి. కాస్ట్ ఆఫ్ లివింగ్, ద్రవ్యోల్బణం ప్రభావం ఫ్రెషర్లపై ఏ మాత్రం ఉండదని టెస్ట్ బుక్ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఈ విషయంపై వ్యంగంగా స్పందించారు. మే 26 'ఐటి బెల్ వెదర్ ఇన్ఫోసిస్' వార్షిక నివేదిక విడుదల అయింది. 2027 వరకు పదవిలో కొనసాగనున్న సిఇఒ సలీం ఫరెక్ రూ.79.75 కోట్లు పరిహారం పొందుతున్నట్లు అందులో వెల్లడించింది. ఆయన జీతం గతంతో పోలిస్తే 88 శాతం పెరిగినట్లు పేర్కొంది. ఈ ఘటనతో అగ్రశ్రేణి కంపెనీ సిఇఒల వేతనాలపై మార్కెట్లో చర్చ మొదలైంది. ఆయా కంపెనీల సిఇఒలు, ఫ్రెషర్ల జీతాలను పోల్చి చూడగా, ఇన్ఫోసిస్ 1973, విప్రో 2111, హెచ్‌సిఎల్ 1020, ఎల్‌అండ్‌టి ఇన్ఫోటెక్ 676, టెక్ మహీంద్రా 644, టిసిఎస్ 619 నిష్పత్తి చొప్పున వేతనాల్లో వ్యత్యాసం ఉన్నట్లు టీంలీజ్ డిజిటల్ అనే సంస్థ వెల్లడించింది.

## నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు తగ్గింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ప్రముఖ ఓటిటి దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ కీలక నిర్ణయం తీసుకుంది. చేజారిపోతున్న సబ్‌స్క్రైబర్ల సంఖ్యను పెంచేలా 30కిపైగా దేశాల్లో సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను తగ్గించింది. ఈజిప్ట్, యెమెన్, జోర్డాన్, లిబియా, ఇరాన్, కెన్యా, క్రొయేషియా, స్లోవేనియా, బల్గేరియా, నికరాగ్వ, ఈక్వెడార్, వెనుజెలా, మలేషియా, ఇండోనేషియా, వియత్నాం, థాయ్‌లాండ్‌తో పాటు మరికొన్ని దేశాల్లో సబ్‌స్క్రిప్షన్ ఫీజుకు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. అయితే తగ్గించిన దేశాల్లో భారత్ లేకపోవడం విశేషం. ఓటిటి దిగ్గజం గత కొంతకాలంగా పాస్‌వర్డ్ షేరింగ్‌పై సర్ ఛార్జీలు వసూలు చేస్తుందంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. దీంతో సబ్‌స్క్రిప్షన్ చేసుకునే వారి సంఖ్య భారీగా తగ్గింది. దీంతో యూజర్లను తిరిగి రాబట్టుకునేలా ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సెంట్రల్ అండ్ సౌత్ అమెరికా, సబ్ సహారన్ ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ నార్త్ ఆఫ్రికా, సెంట్రల్ అండ్‌ఈస్ట్రన్ యూరప్, ఏసియా పసిఫిక్ లాంటి రీజియన్స్‌లో 20 నుంచి 60శాతం వరకు ఛార్జీలను తగ్గించింది. ఈ సందర్భంగా నెట్‌ఫ్లిక్స్ యాజమాన్యం మాట్లాడుతూ ప్రతి నెలా బేసిక్ ప్లాన్‌ను కొత్తగా వచ్చే యూజర్లకు, ఇప్పటికే వినియోగిస్తున్న యూజర్లు 28 మలేషియన్ రింగిట్స్‌కే అందిస్తున్నట్లు ట్వీట్ చేయగా, ఇండియన్ కరెన్సీలో 653 రూపాయలు చెల్లించాల్సి ఉంది. కాగా గతంలో నెట్‌ఫ్లిక్స్ ప్లాన్ బేసిక్ ధర 35 మలేషియన్ రింగిట్స్ ఉండేది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.